ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, ఫిబ్రవరి 19, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- II నంబరు -- 1

శక సంవత్సరము - 1929, మాఘం - 30

## TUESDAY, THE 19th FEBRUARY, 2008

**12 L.A. XIII S. VOL-- II No. - 1**

**30 - Magh, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**(పదమూడవ సమావేశము : ఏడవ రోజు)**

**మంగళవారము, ఫిబ్రవరి 19, 2008**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. ప్రభుత్వ తీర్మానము

   టి.ఆర్.ఎస్. సభ్యుల సస్పెన్షన్ గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
4. సభా సమక్షములో ఉంచిన పత్రములు
5. నియమాల కమిటీ నివేదిక సమర్పణ
6. సభా కార్యక్రమం (దేవాదుల మరియు ఫ్లడ్ రిలీఫ్ గురించి)
7. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారి జవాబు


---------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Dr.G.Vijaya Rama Rao Garu and others regarding the need to adopt a Resolution for separate Telangana State is disallowed.
2. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the need to take up road widening programme to avoid frequent road accidents in the State is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to take measures for widening roads programme to avoid frequent road accidents in the State is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah regarding the brutal attack by the police on jute mill workers during union elections with the support of the East Coast Jute Mill management on 18-2-2008 at Vizianagaram is disallowed.

అయితే, గౌరవసభ్యులకు తెలుసు . ఈ రోజు గవర్నరుగారి ప్రసంగానికి సమాధానం ముఖ్యమంత్రిగారు ఇస్తారు కాబట్టి ఆ రిప్లయలో most of these issues will be covered. ఆ తరువాత మీకు క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఉంటుంది . అందులో అడగవచ్చు . Opportunity is there today itself. Kindly avail it.

( సిపి ఐ, సిపిఎం, టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్స్ తమస్థానాల నుండి నిలబడి అడ్జర్నమెంట్ మోషన్ ఎలౌ చేయాలని కోరసాగారు )

శ్రీ ఇ . దయాకర రావు (వర్ధన్నపేట)ః మాకు హామీ ఇప్పించాలి సార్ .

డా . జి . విజయ రామారావు (ఘనాపూర్)ః గవర్నరుగారి ప్రసంగంలో తెలంగాణా ఏర్పాటు పట్ల ప్రభుత్వవైఖరి, కాంగ్రెస్‌పార్టీ వైఖరి ఎక్కడా చోటు చేసుకోలేదు . అందుకే మేము పదే పదే .........

మిస్టర్ స్పీకర్ ః ఎడ్జర్నమెంట్ మోషన్ అనేది ఇమీడియట్‌గా ఏది అవసరం ఉందో అది ఇస్తారు . మీరు దేనికి ప్రాధాన్యత అనుకుంటారో దానికి ఇచ్చారు . నిన్ననే గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాదాలు ఇచ్చే తీర్మానంపైన అన్నిపార్టీలు మాట్లాడారు . వాటన్నింటిపై ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తారు . All these aspects will be covered. You seek clarification and clarify your issue then. ఇప్పుడు క్వశ్చనవర్‌కు పోదాము . ప్రశ్న నెం . 8906 .

డా . జి . విజయ రామారావు ః ఇది తీవ్రమైన అంశం కాదా సార్ ?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): సార్, ఇది ఎంత న్యాయం అవుతోంది రోడ్లమీద ? ఇట్లా ఎక్కడా జరగదు సార్ . నేషనల్ హైవేల మీదకు పోతే యమలోకానికి పోతామో, లేక విజయవాడకు పోతామో 0అనేది అర్థం కావడంలేదు .

( టిఆర్ఎస్ పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ టి . హరీష్ రావు, నాయని నరసింహా రెడ్డి, డా . కె . నగేష్, ఇ . రాజేందర్, టి . పద్మారావు, ఎస్ . రామలింగా రెడ్డి, శ్రీమతి ఎం . పద్మా దేవేందర్ రెడ్డి తదితరులు " కాంగ్రెస్ నాయకులు ఎన్నికల వాగ్దానం నిలబెట్టుకోవాలి, తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయాలి " అనే ప్లకార్డులు ప్రదర్శించుతూ పోడియం దగ్గరకు వచ్చి, " జై తెలంగాణా,జైజై తెలంగాణా " అని నినాదాలు చేయసాగారు ) .

మిస్టర్ స్పీకర్ : విజయ రామారావు గారూ, మీరు మూడురోజుల తరువాత హౌస్‌కు వచ్చారు . కనీసం ఒక అరగంటయినా హౌస్‌లో ఉండండి .

( పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ పార్టీ గౌరవసభ్యులు " తెలంగాణాపై అసెంబ్లీలో, తీర్మానం ప్రవేశపెట్టాలి, జై తెలంగాణా, తెలంగాణా అడిగితే టెర్రరిస్టులంటారా " తెలంగాణా కాంగ్రెస్ ఎంఎల్ఏల్లారా, నోరు విప్పండి, " అని నినాదాలు చేయసాగారు ) .

డా .జి . విజయ రామారావు: ప్రభుత్వపక్షం నుండి తీర్మానం ప్రవేశపెట్టాలనేది మా నిరంతర డిమాండ్ సార్ .

మిస్టర్ స్పీకర్ : విజయ రామారావుగారూ, మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను, ఉపయోగించుకోండి .

డా . జి . విజయ రామారావు : ప్రభుత్వపక్షం నుండి తీర్మానం రావాలి సార్ . ప్రభుత్వ తీర్మానం కొరకే మా డిమాండ్ .

MR.SPEAKER: You please wait till the Chief Minister replies. ఈ రోజు మోషన్ ఆఫ్ థాంక్స్‌పైన రిప్లయి ఉంది . అందులో వారు ఏమి చెబుతారో వినండి . After that, you can seek clarifications.

డా . జి . విజయ రామారావు : సార్, ముఖ్యమంత్రిగారు మొన్న సుదీర్ఘమైన ఉపన్యాసం చేశారు . గవర్నరుగారి ప్రసంగంలో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటును గురించి మెన్షన్ చేయలేదు .

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నోత్తరాలు 9 . 30 గంటలకు ఐపోయిన వెంటనే ముఖ్యమంత్రిగారి సమాధానం ఉంటుంది . అది విన్న తరువాత హౌస్‌ను స్టాల్ చేస్తారో, వాకౌట్ చేస్తారో that is your prerogative.

డా . జి . విజయ రామారావు ః ముఖ్యమంత్రిగారి ప్రసంగం తరువాత, రాష్ట్రంలో తెలంగాణా ప్రజల స్పందన చూచిన తరువాతయినా తెలంగాణా తీర్మానం తక్షణమే ప్రవేశపెట్టాలి .

( పోడియం వద్ద ఉన్న టిఆర్ ఎస్ గౌరవసభ్యులు ' తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి '' అని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ ః ఏ సమస్యయినా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు . ముందు మీరు ముఖ్యమంత్రిగారి స్పీచ్ వినండి . తరువాత మీకు తప్పకుండా అవకాశం ఉంటుంది . దానిని ఉపయోగించుకోండి . అంతేకాని అది పద్దతి కాదు . ఈ హౌస్‌లో చాలా అవకాశాలు ఉన్నాయి . రూల్స్ ఉన్నాయి, సంప్రదాయాలు ఉన్నాయి . వాటిని అన్ని రకాలుగా ఉపయోగించుకోవాలని చెబుతున్నాను . సభదృష్టికి తీసుకుని రావడానికి ప్రయత్నం చేయాలని చెబుతున్నాను .

( పోడియం వద్ద ఉన్న టిఆర్ ఎస్ గౌరవ సభ్యులు '' తెలంగాణా అడిగితే విప్లవవాదులు అంటారా '' తెలంగాణా కాంగ్రెస్ ఎంఎల్‌ఏల లారా, నోరువిప్పండి '' అని నినాదాలు చేయసాగారు )

MR.SPEAKER: This is not good. You have to go through the agenda.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 8.38 a.m. for 15 minutes.)

( సభ తిరిగి ఉదయం 9.06 గంటలకు సమావేశమైనది )
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

-----

*( సభ తిరిగి సమావేశమవగానే పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు ' జై తెలంగాణా, జై జై తెలంగాణా ', ' అసెంబ్లీలో తెలంగాణాపై తీర్మానం చేయాలి ', ' తెలంగాణా అడిగితే టెర్రరిస్టులంటారా ', ' తెలంగాణా అడిగితే సస్పెండ్ చేస్తారా ' అని నినాదాలు చేసారు )*

MR. SPEAKER : I have to close the Question Hour at 9.30 am. Members are requested to go back to their seats. My last appeal to the Members దయచేసి మీరు మీ సీట్లలో కూర్చోండి. Let the reply come. After that you can indulge in similar action if you are not satisfied.

( పోడియం వద్ద నుంచి అంతరాయం )

సభా సమయాన్ని మీరు ఈ విధంగా కంటిన్యూగా వృధా చేయడం మంచిది కాదు. మీరు ఈ విధంగా పట్టింపుతో వుంటే చాలా కష్టం.

( తిరిగి అంతరాయం )

What else you want me to do? Except to name the Members, I have no other option.

( టిఆర్ఎస్ సభ్యులచే పోడియం వద్ద తిరిగి అంతరాయం )

మీరు మాట్లాడాలి అనుకుంటే మీకు సమయం ఇస్తానని చెప్పాను. మీరు అవసరం లేదు, ఈ విధంగానే చేస్తాము అంటే అది మంచిది కాదు.

( తిరిగి అంతరాయం )

మీరు ఇదే కావాలని అనుకుంటే నాకు వేరే మార్గం లేదు. I will be forced to name the Members. My last appeal to the Hon'ble Members who are disrupting the House, kindly go back to your seats. The House has to continue the business, which is listed. I have made it abundantly clear.

( టిఆర్ఎస్ సభ్యులచే తిరిగి అంతరాయం )

మీరు చెప్పదలచుకున్నది మీరు మీ సీట్లలో కూర్చుని చెప్పండి. I will give you an opportunity. మీరు ఏమి చెప్పాలనుకుంటున్నారో, మీ అభిప్రాయాలు ఏమిటో మీరు చెప్పండి. You spell out your stand. You spell out your demand. You put forward your views. You try to impress upon the House. Kindly avail the opportunity.

( తిరిగి అంతరాయం )

## ప్రభుత్వ తీర్మానము
## టి.ఆర్.ఎస్. సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ కె. రోశయ్య : స్పీకర్ సర్, ఇది ఒక బాధాకరమైన అంశంగా తయారైంది. కార్యక్రమాలు సాగకుండా వున్నందువల్ల, ఏ మెంబర్లయితే అడ్డు పడుతున్నారో, వారిని సస్పెండ్ చేయవలసిందిగా తమరు ఆదేశిస్తున్నారు. నాకు ఈ తీర్మానం ప్రవేశపెట్టడం తప్ప మరొక మార్గం కనబడడం లేదు. Speaker Sir, I beg to move :

" That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for 2 days i.e., today and tomorrow " :

Sri K. Eshwar
Dr. K. Nagesh
Sri Nayini Narasimha Reddy
Smt. M. Padma Devender Reddy
Sri T. Padma Rao
Sri E. Rajender
Sri S. Ramalinga Reddy
Sri E. Ravinder Reddy
Dr. G Vijaya Rama Rao
Sri T. Harish Rao

MR. SPEAKER: Motion moved. The question is:

" That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for 2 days i.e., today and tomorrow ":

Sri K. Eshwar
Dr. K. Nagesh
Sri Nayini Narasimha Reddy
Smt. M. Padma Devender Reddy
Sri T. Padma Rao
Sri E. Rajender
Sri S. Ramalinga Reddy
Sri E. Ravinder Reddy
Dr. G Vijaya Rama Rao
Sri T. Harish Rao

(PAUSE)

The motion was carried and the Members named by the Hon'ble Speaker were suspended from the service of the House for 2 days i.e., today and tomorrow.

(At that juncture, the Hon'ble Members belonging to T.R.S. Legislature Party shouted slogans)

I request the Hon'ble Members who have been named and suspended, please leave the House. I am appealing to the Members kindly leave the House.
ఉ.9.10

(జై తెలంగాణా, జై జై తెలంగాణాఅని టి.ఆర్.ఎస్. సభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చేయసాగారు )
( అనంతరం మార్షల్స్ టి.ఆర్.ఎస్. సభ్యులను సభ నుండి బయటకు తీసుకు వెళ్లారు)

MR.SPEAKER :- Today most of the questions have been postponed at the request of the Members. I will Complete the question hour by 9.30 A.M. After that immediately I will take up the reply on Governor's Address. Question No.51(8906) has been postponed at the request of the Member.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## వెదురు తోటలకు ప్రోత్సాహం

ప్రశ్న నెం. 52(8955)

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు (రాజమండ్రి)– గౌ.న అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని పేపరు మిల్లులు దిగుమతి చేసుకున్న ముడి సరుకుపై ఆధారపడుతున్నందున వెదురు మొక్కల పెంపకాన్ని చేపట్టడానికి రైతులను ప్రోత్సహించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

ఆ) అయితే, వెదురు మొక్కలను పెంచడానికి రైతులకు అనువైన భూమిని సమకూర్చడానికి తీసుకున్న చర్యలేమిటి?

**అడవులు, పర్యావరణ శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి( శ్రీ శత్రుచర్ల విజయరామరాజు )ః**

అ) అవునండి

ఆ) లేదండి. ఈ శాఖ ద్వారా, రైతులకు భూములను సమకూర్చడం లేదు. అయితే, కేంద్ర ప్రతిపాదిత ' వెదురు మిషన్' పథకం క్రింద రైతులకు శిక్షణను ఇవ్వడంతోబాటు మైక్రో ఇరిగేషన్‌ను, వెదురు మొక్కల సరఫరా, ఎరువుల పంపిణీ మొదలయిన సబ్సిడీలను సమకూర్చడం జరుగుతున్నది.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావుః వెదురు తోటల పెంపకానికి ఈ రోజు, ఇళ్ల నిర్మాణం మొదలుకొని, కళా ఖండాలు తయారుచేసేవరకు వినియోగపడుతోంది. అందరికి వెదురుచాలా ఉపయోగంగా ఉండే ఈ రోజు వెదురుతోటల పెంపకానికి ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహం అందకపోవడంవల్ల , పర్యావరణం విఘాతం కలిగే విషయంలో ఎక్కువగా ప్లాస్టిక్ ఉపయోగపడుతుంది. వాతావరణాన్ని రక్షించాలంటే, వెదురు పెంపకానికి చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉంది. రాష్ట్రానికి రావలసిన వివిధ పేపర్ మిల్లులకు సంబంధించి ప్రధానమైన ముడిసరుకు వెదురు పెంపకం లేకపోవడంవల్ల ఇతర దేశాల నుండి సగానికిపైగా ఈముడి సరుకులు దిగుమతి చేసుకోవడం దాని ద్వారా రాష్ట్రానికి రావలసిన ప్రధాన ఆదాయం కోల్పోవడం జరుగుతోంది. ఈ రోజు వెదురుకి సంబంధించి మరొక సమస్య. ఈ గిరిజనులు పోడు వ్యవసాయం పేరుతో పూర్తిగా మొక్కలను నరికివేయడం వల్ల ఇబ్బంది కలుగుతోంది. అందువల్ల పర్యావరణ పరిస్థితులు

ఉత్పన్నమవుతున్నాయి. గౌరవ మంత్రిగారు దీనికి సంబంధించి ఈ మొక్కలు పెంచడానికిగాను ఉచితంగా ఇచ్చే ఆలోచనకిగాను ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? వెదురు పెంచే వారికి ఆర్థిక సహాయం చేసే ఆలోచన కూడా ఏమయినా ఉందాలని అడుగుతున్నాను. గిరిజనులకు ఇచ్చే భూములలో వెదురు పెంపకానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారాఅని అడుగుతున్నాను. రాష్ట్రం మొత్తం మీద ఎన్ని లక్షల మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు? దానికి అయిన ఖర్చు ఎంత? వెదురు విత్తనాలు విరివిగా సరఫరా చేయడానికి మంత్రిగారు తీసుకున్న చర్యలు ఏమిటి? రాష్ట్రంలో ఏ ఏ జిల్లాల్లో ఎంతమేరకు వెదురు సంపద వృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? ప్రస్తుతం రాష్ట్రం అంతటా వెదురు లభిస్తోంది. కాగితం పరిశ్రమకి, ఇతర వాటికి వెదురు డిమాండ్ ఉందా? వన సంరక్షణ సమితులకు ఏ ఏ జిల్లాలో వెదురు మొక్కల పెంపకం కోసం భూమిని ఎంతమేరకు కేటాయించడం జరిగింది? వన సంరక్షణ సమితులు వెదురు మొక్కలు చేపట్టేందుకు ఆర్థిక సహాయం ఏ మేరకు ఇస్తున్నారు? పొలం గట్ల మీద వెదురు మొక్కలు పెంచే రైతులను ప్రోత్సహిస్తే తద్వారా పర్యావరణానికి ఉపయోగపడుతుంది. చెట్లను కొట్టి ఈ రోజు పోడు వ్యవసాయం పేరుతో అటవీ సంపదను చాలా తీవ్రంగా కొల్లగొడుతున్నారు. అందులో ప్రధానంగా వెదురు పూర్తిగా ఎదుగుదలకి రాకముందే అవగాహనలేని గిరిజన ప్రాంతాలలో ఉన్న గిరిజనులు విత్తనాలు పూర్తిగా అందుబాటులోకి రాకముందే కొట్టివేయడం వల్ల రాబోయే రోజులలో పూర్తిగా వెదురు లభ్యంకాని పరిస్థితులు కనబడుతున్నాయి. పై చర్యల వల్ల ,ఈనాడు కాగితం పరిశ్రమలలో ప్రధానమైన ఈ వెదురు పెంచడానికి తీసుకునే చర్యలు ఏమిటి? వెదురు ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికిగాను ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు(చింతపల్లి)ః నా నియోజకవర్గంలో అపారమైన వెదురు ఉంది. గతంలో పేపర్ మిల్లు వారు వాడుకునేవారు. లేబర్‌తో కట్ చేయించి తీసుకునే వారు. లోకల్‌గా ఉన్న లేబర్ పని చేసేవారు, కూలి దక్కేది. ప్రస్తుతం వెదురు ఉంది. పని లేకుండా కూలీలు ఉన్నారు. ఆ వెదురుని కట్ చేయాలంటే, పేపర్ మిల్లు రాలేదు కాబట్టి విఎస్ఎస్‌ల ద్వారా అయినా లేదంటే, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ద్వారా అయినా వెదురు కటింగ్‌కి అనుమతి ఇస్తారా? ఈ రోజు ఆదివాసుల చట్టం వచ్చిన తరువాత భూమి మీద హక్కు గిరిజనులకు వస్తుంది. గిరిజనులకు కావలసిన వెదురుతోబాటు అక్కడ కావలసిన మొక్కల వల్ల వారికి ఆదాయం వస్తుంది. అటు పర్యావరణానికి ఉపయోగపడుతుంది. కాబట్టి రైతుకు ఆదాయం వచ్చే విధంగా మొక్కలకుగాను ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఉచితంగా అందచేస్తుందాఅని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
**ఉ.9.20**

**శ్రీ ఎమ్.ఎ.గఫూర్ (కర్నూలు)ః సార్, దేశంలోకెల్లా అత్యధిక పేపర్‌ను ప్రొడ్యూస్ చేసే రాష్ట్రాలలో మన రాష్ట్రం కూడా ఒకటి. అటువంటి పేపర్ ఇండస్ట్రీస్ ఈనాడు క్రైసిస్‌లో వున్నాయి. పర్యావరణం గురించి అవేర్‌నెస్ పెరిగిపోయిన నేటి పరిస్థితుల్లో ప్రభుత్వచట్టాల్లో కూడా అనేక మార్పులు వచ్చాయి. ఫారెస్ట్ ఏరియాస్‌లో వుడ్ కాని, బ్యాంబూ కాని కటింగ్ చేయాలంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారి పర్మిషన్ అవసరం. పేపర్ ఇండస్ట్రీకేమో రా మెటీరియలే వుడ్ మరియు బ్యాంబూలు. అందువల్ల. ఫారెస్ట్ ఏరియాలో వున్న పడావు భూముల ద్వారా వెదురు పెంపకానికి చర్యలు తీసుకోవటం ద్వారా పేపర్ ఇండస్ట్రీని రక్షించటం కోసం ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ మరియు ఫారెస్ట్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంటూ ఇద్దరూ చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వం ఏమైనా పథకం రూపొందిస్తుందా?**

శ్రీ జి.కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్)ః అధ్యక్షా, వెదురు తోటల పెంపకానికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? తట్టలు, బుట్టలు తయారు చేసి జీవనోపాధి పొందుతున్న మేదర కమ్యూనిటీ వారికి వెదురు బొంగులు సబ్సిడీ రేటుకు ఇవ్వకుండా పేపర్ ఇండస్ట్రీస్ వారికి తక్కువ ధరలకు అమ్ముతున్నారు. పైగా వాళ్లకు కావలసిన కోటా కూడా ఇవ్వడం లేదు. బలహీన వర్గాలకు చెందిన, చేతివృత్తులకు చెందిన మేదర కమ్యూనిటీవాళ్లకు వెదురు బొంగులను తక్కువ ధరలకే కావలసినంత కోటా సరఫరా చేడంలో వాళ్లకు అన్యాయం జరుగుతున్న విషయం వాస్తవమేనా?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః అధ్యక్షా గౌరవ సభ్యులు సూర్యప్రకాశ రావ్ గారు వెదురు మొక్కలకు సంబంధించిన వివరాలు అడిగారు. వారడిగిన ప్రశ్నలోనేవారికి సమాధానం చెప్పటం జరిగింది. మన రాష్ట్రంలో వెదురు రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలోనే ఎక్కువగా పండటం జరుగుతుంది. 2500 వనసంరక్షణ సమితుల ద్వారా ప్రపంచబ్యాంకు నిధుల సహాయంతో పది వేల కుటుంబాలకు వెదురు పెంపకం అదనంగా జరుగుతున్నది. అంతేకాక 2500 హెక్టార్ల పోడు భూముల్లో గత ఏడు సంవత్సరాల నుంచి మొక్కల పెంపకం జరుగుతున్నది. పండిన తరువాత ఆ వెదురు కర్రలను పేపర్ మిల్లులకు టన్నుకు రు. 1650 చొప్పున సప్లై చేయటానికి నిర్ణయం జరిగింది. ఇప్పటిదాకా 40 వేల టన్నుల పైగా వెదురును పేపర్‌మిల్లులకు సప్లై చేయటం జరిగింది. అంతే కాక ఎవరైతే out side the forest area అంటే లోకల్‌గా పెంపకం చేపడతారో అటువంటి వారికి ఫారెస్ట్ నర్సరీల ద్వారా ఉచితంగా వెదురు మొక్కల్ని పంపిణీ చేయటం జరుగుతుంది. మామూలుగా హెక్టార్‌కి రు. 16 వేల ధర వుంటే అలాంటి వారికి 50 శాతం సబ్సిడీతో అంటే రు. ఎనిమిది వేలకే రెండు దఫాలుగా రెండు హెక్టార్ల వరకు ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారు తట్టలు, బుట్టలు తయారు చేసుకుని అమ్ముకునే మేదర వారి గురించి అడిగారు. మేదర అంటే మహేంద్రులంటారు.

వారికి సబ్సిడీ రేట్‌కే వెదురు బొంగులను ఇస్తున్నాము. అంటేరాష్ట్రంలొ 275 మహేంద్ర సంఘాలున్నాయి. ఆసంఘాల వారికి ఒక వెదురు బొంగును రు. 10కి మాత్రమే ఇస్తున్నాము. దాని ధర మార్కెట్‌లో more than double వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం (సూళ్లూరుపేట)ః అధ్యక్షా, వెదురు చేసే మేలు తల్లి కూడా చేయదని నానుడి వుంది. తీర ప్రాంతాలలో తుఫానులు, వరదలు, ఈదురు గాలులు మొదలైన వాటి తాకిడి ఎక్కువగా వుంటుంది. అలాంటి వాటిని ఆపటానికి గాను వెదురు పెంపకం చేపట్టడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా? తీర ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన సోదరులకు వెదురు పెంపకం ద్వారా ఉపాధి కల్పించటానికి ప్రత్యేకమైన కార్యక్రమాలేవైనా ప్రభుత్వం చేపట్టే ప్రతిపాదన వుందా అని మీ ద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను.

శ్రీ ఆర్.సూర్యప్రకాశ్ రావ్ః అధ్యక్షా, బహుశా దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు వెదురు పెంపకానికి సంబంధించి లక్షల ఎకరాలు పంపిణీ చేస్తున్నారు. అటవీ శాఖద్వారా గిరిజనులకు భూములిచ్చినా వాటి విత్తనాలు తయారవటానికి ఆరేడు సంవత్సరాలు పడుతుంది. ఎందుకంటే వెదురును ఔషధ పరిశ్రమలోనూ కాగితపు పరిశ్రమలోనూ ఎక్కువగా వినియోగిస్తున్నారు. కాగితపు పరిశ్రమ వారు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మంత్రివర్యులు ఇచ్చిన సమాధానం చాలా లైట్‌గా

వుంది. గిరిజనులకు భూములిచ్చి వారికి సబ్సిడీపై సరియైన రీతిలో వెదురు పెంపకం కోసం చర్యలు తీసుకున్నట్లయితేనే రాబోయేరోజుల్లో ఎదురయ్యే పరిణామాలనుంచి రక్షించడానికి వీలవుతుంది.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు తీర ప్రాంతాలలో సునామీ తదితర ప్రకృతి వైపరీత్యాలను ఆపటానికి సంబంధించి అడిగారు. దానిని మడ ఫారెస్ట్స్ అంటారు. తీర ప్రాంతాలలో వెదురు మొలవదు. క్యాజురానా అంటే సరుగుడు మాత్రమే తీర ప్రాంతాలలో పెరుగుతుంది కాని వెదురు నిలవదు. గౌరవ సభ్యులు సూర్య ప్రకాశ రావ్‌గారు లైట్‌గా తీసుకున్నామన్నారు. మేం లైట్‌గా తీసుకోలేదు. చాలా హెవీగా తీసుకున్నాం. గిరిజన ప్రాంతాలలో కొత్త చట్టాన్ననుసరించి గిరిజనులకు నాలుగు హెక్టార్లు ఫారెస్ట్ ల్యాండ్స్ ఇవ్వటానికి సంబంధించిన ప్రణాళిక సిద్ధమవుతున్నది. దాని ప్రకారం గిరిజనులకు వెదురు కావాలంటే వెదురు, మామిడి కావాలంటే మామిడి, పనస కావాలంటే పనస ఇస్తాం. choice is గిరిజన్స్ ఓన్లీ. వెదురును మేం బలవంతంగా అంటగట్టం. గౌరవ సభ్యులు కావాలంటేనే వెదురు ఇవ్వటానికి చర్యలు తీసుకుంటాం. వెదురు అనేది రెండు రకాలుగా వుంటుంది. ఒకటి పాలిథిన్ కవర్స్‌కి సంబంధించింది. రెండవది టంగ్స్. వారికి ఏది కావాలన్నా సప్లై చేయటానికి సిద్ధంగా వున్నాం.

శ్రీ కె.సుబ్బరాయుడు(నరసాపూర్)ః అధ్యక్షా, కొల్లేరు ప్రాంత ప్రజలకు ప్రభుత్వం వెదురు బొంగులిస్తామని రెండు సంవత్సరాల క్రితం చెప్పింది వారి అవసరానికి తగిన క్వాంటిటీ వెదురు బొంగులు లేవని ఇంతవరకు వాళ్లకు సప్లై చేయలేదు. వారు ఈ తిబాధలతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే రెండు సంవత్సరాలు దాటింది కాబట్టి వారికి అవసరమైన వెదురు బొంగులు ఎప్పటిలోగా సప్లై చేస్తారో చెప్పాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి(ఆత్మకూరు)ః అధ్యక్షా, తట్టబుట్టలు తయారు చేసుకోవడానికి మేదర సంఘాల వారికి పది రూపాయలకే వెదురు బొంగులను సప్లై చేస్తామని చెబుతున్నారు కాని అవి సక్రమంగా ఆ సొసైటీలకు చేరడం లేదు. వాటిని ఇంకా తక్కువ ధరకే సప్లై చేయాల్సిన అవసరముంది. వాళ్లు ఫారెస్ట్ నుండి వెదురు తెచ్చుకొని దానితో వారు తయారు చేసిన తట్టాబుట్టా మొదలైన వాటిని అమ్ముకోవడానికి వెళ్తున్నప్పుడు ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు వాళ్లు వాళ్ల మీద వేలాది రూపాయల పెనాల్టీ విధించి వసూలు చేస్తున్నారు. దాని వల్ల వాళ్లకు ఎక్కడా లేని నష్టం వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నారు. తమ జీవనోపాధికోసం వెదురు ఉత్పత్తులను తయారు చేస్తున్న వారిని ఎన్‌కరేజ్ చేయాల్సింది పోయి పెనాల్టీల ద్వారా వారిని ఇబ్బందులపాలు చేయడం ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు వారికి తగదు. అందువల్ల దానిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అట్లాగే ఇంకొక విషయం చెప్పదలచుకున్నాను. ఫారెస్ట్‌కు సంబంధించి కోర్ ఏరియాస్‌లో బాంబూ కటింగ్‌కు పర్మిషన్ వుంటుంది. కాని నాన్ కోర్ ఏరియాస్‌లో లేదు. అందువల్ల సెంట్రల్ గవర్నమెంట్ నుంచి పర్మిషన్ తీసుకొని నాన్‌కోర్ ఏరియాస్‌లో కూడా బ్యాంబూ కటింగ్స్‌కు అలౌ చేసేలా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ః స్పీకర్ సార్, తమరు ఒకసారి చూస్తే, ప్రధానంగా ఈ ప్రశ్న ఏమంటే వెదరు, దాని పెంపకానికి సంబంధించి . గౌరవ సభ్యులు ప్రతాపరెడ్డిగారు అడిగారు, రిజర్వ్ ఫారెస్టు నుంచి వెదురు గానీ, టింబర్ గానీ తీసుకరావాలంటే దానికి సంబంధించి పర్మిషన్స్, పర్మిట్స్ వుంటాయి. పర్మిషన్స్,

పర్మిట్స్ లేకుండా తీసుకొస్తే అరెస్ట్ చేస్తారు, అలా తీసుకొచ్చిన వాళ్లు ట్రైబల్స్ గానీ, నాన్ ట్రైబల్స్ గానీ, చివరకు సాక్షాత్తూ శాసనసభ్యులైనా సరే అరెస్ట్ చేస్తారు. నల్లమల ఫారెస్టు ఏరియాలో టైగర్ శాంక్చువరీ వుంది, అక్కడ వెదురు ఇదవుతోందని గతంలో కూడా ప్రతాపరెడ్డిగారు చెబితే, నేను ఆ విషయాన్ని పరిశీలించి , ప్రత్యేకంగా కటింగ్‌కు ఆర్డర్స్ ఇచ్చాను.

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి ః దానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం .

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ః ధన్యవాదాలు చెప్పడం కాదు, మీరు ఈ ప్రశ్నను సాగదీస్తున్నారు, నన్ను కూడా చెప్పనీయండి. ట్రైబల్స్‌కు సంబంధించి ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం . గౌరవ సభ్యులు సుబ్బారాయుడుగారు కొల్లేరు గురించి చెప్పారు. ఆ సొసైటీల వాళ్లు నాదగ్గరకు వచ్చారు, మార్కెటులో కొనడానికి అవసరమైన డిఫరెన్షియల్ ఎమౌంటును కూడా మేము వాళ్లకు ఇచ్చాం . దాదాపుగా రూ. 2.5 కోట్లను వాళ్లు కొనవలసిన వెదురు కోసం మేము ఇవ్వడం జరిగింది.

Mr Speaker : Yes, Question No.53 (9177) has been postponed at the request of the Members.

## ఔటర్, ఇన్నర్ రింగు రోడ్లను కలుపుటకు రేడియల్ రోడ్లను వేయుట

ప్రశ్న నెం.54(8796)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఔటర్, ఇన్నర్ రింగ్‌రోడ్లను అనుసంధించడానికి రూ. 175.00 కోట్ల అంచనా వ్యయంతో, రేడియల్ రోడ్లను వేయడానికి, రోడ్లు, భవనాల శాఖ అధికారులు టెండర్లను పిలిచారన్న విషయం వాస్తవమేనా?

ఆ) సదరు రేడియల్ రోడ్ల కోసం నిధులు సమకూర్చే విధివిధానాలేమిటి?

ఇ) సదరు రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం సరిపడే నిధులు లభ్యంగా లేవన్న విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి(శ్రీ టి. జీవన్ రెడ్డి):**

అ) అవునండీ

ఆ) జెయన్‌యన్‌యుఆర్‌యం–35 శాతం, ఎంఎ అండ్ యుడి–10 శాతం, హుడా–30 శాతం, ఆర్ అండ్ బి–25 శాతం, జెయన్‌యన్‌యుఆర్‌యం, ఎంఎ అండ్ యుడి, హుడా వాటాగా అంటే 75 శాతం అంచనాలో 75 శాతాన్ని డిపాజిట్ చేయడానికి హుడా అంగీకరించింది.

ఇ) లేదండీ

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ 'అవునండీ' అని చెప్పారు. అయితే రేడియల్ రోడ్లను ఏ ప్రాతిపదికన గుర్తించారు, టెండర్స్ పిలిచినటువంటి రోడ్లకు సంబంధించి మీరు

ఇప్పటి వరకు ఎన్ని రోడ్లను గుర్తించారు, వాటి వివరాలు కూడా తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరు తున్నాను. ఒకవేళ మీరు రోడ్లను గుర్తించి టెండర్స్ పిలిచినట్లయితే ఇప్పటి వరకు ఆ రోడ్లను ఎంతవరకు పూర్తి చేశారు, చేయలేకపోతే దానిక గల కారణాలేమిటి? చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాను. మంత్రి గారు చెప్పినట్లుగా గుర్తించినటువంటి రోడ్లను ఎప్పటి వరకు పూర్తి చేయడానికి నిర్ణయం తీసుకున్నారు? దయచేసి తెలియజేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : Yes, good. సప్లిమెంటరీ క్వశ్చన్స్‌ను ఏవిధంగా అడగాలో మీరు తెలియజెప్పారు, మంచి సాంప్రదాయానికి మీరు శ్రీకారం చుట్టారు, I appreciate you, it's good.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, వివిధ జిల్లాల నుంచి హైదరాబాదు నగరాన్ని కలిపే ప్రధాన రహదారులు ఏవైతే వున్నాయో, వాటిల్లో 33 రోడ్లను రేడియల్ రోడ్లుగా గుర్తించడం జరిగింది. వీటిలో ప్రాధాన్యతా క్రమంలో మొదటి విడతగా మూడు రోడ్లను ఎంపిక చేయడం జరిగింది. ప్రస్తుత్తం మనం ఆరంభించబోతున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానం చేసే మూడు రోడ్లు – 1. ఆచార్య యన్.జి. రంగా వ్యవ సాయ విశ్వవిద్యాలయం నుంచి హిమాయత్‌సాగర్ వరకు రూ. 51.5కోట్లతో పటిష్టపరచబోయే రోడ్డు, 2. రేతిబౌలి జంక్షన్ నుంచి ఎ.పి. పోలీసు అకాడమీ వరకు రూ. 74కోట్లతో రోడ్డు పటిష్టపరచడం, 3 . కంటో న్మెంట్ పై జంక్షన్ లంగర్ హౌస్ నుంచి కొండాపూర్ టి జంక్షన్ వరకు రూ. 49.12 కోట్లతో రోడ్డు పటిష్టపరచడా నికి టెండర్లు పిలవడం జరిగింది.

ఈ మూడింటిలో మొదటిదైన ఆచార్య యన్.జి. రంగా విశ్వవిద్యాలయం నుంంచి హిమాయత్‌సా గర్ వరకు రూ. 51.5 కోట్లతో పటిష్టపరిచే రోడ్డు ఏదైతే ఉందో దానికి సంబంధించి టెండర్ అగ్రిమెంటు పూర్తి చేసుకుని పనులు కూడా ఈ మధ్యనే ఆరంభించడం జరిగింది. పనులు పురోగతిలో వున్నాయి. రాబోయే ఆరు మాసాలలో ఈ రోడ్డు పూర్తి చేయాలని మేము సంకల్పిస్తున్నాం . మిగతా రోడ్లకు సంబంధించి కూడా టెండర్ల ప్రక్రియ చేపట్టడం జరిగింది. అగ్రిమెంటు కన్‌క్లూడ్ చేయవలసి వుంది. సాధ్యమైనంత తొందరలో ఈ టెండర్స్ అగ్రిమెంట్లను కన్‌క్లూడ్ చేసి ఈ రెండు రోడ్లను కూడా మేము టేకప్ చేస్తాం .

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు మూడు రోడ్ల గురించి మూడు టెండర్స్ పిలిచాం, చేశామన్నారు. అసలు మీరు టోటల్‌గా ఎన్ని రోడ్లు గుర్తించారు, గుర్తించినా చేయకపోవడానికి నిధుల లేమి ఏమైనా వుందా? లేకపోతే కొన్ని మాత్రమే చేసి కొన్ని చేయకూడదనే నిర్ణయం ఏదైనా తీసుకున్నారా? ఒకవేళ అలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి ప్రాధాన్యత వుందా? అసలు ప్రాధాన్యత వుంది, ప్రాధాన్యత లేదు అని గుర్తించడానికి మీరేమైనా మెజర్స్ తీసుకున్నారా? అని అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, నగరాన్ని కలిపే ప్రధాన రహదారులలో 33 రోడ్లను రేడియల్ రోడ్లుగా గుర్తించడం జరిగింది. వీటన్నింటినీ రాబోయే రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేయాలనే ఆలోచనతో, అందులో మొదటి విడతగా త్వరలో ఆరంభించబోతున్న అంతర్జాతీయ విమానశ్రయాన్ని కలిపే రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలనే సంకల్పంతో ఈ మూడు రోడ్లను గుర్తించాం . ఈ మూడింటిలో మొదటి రోడ్డు గురించి ఇంతకు ముందే మనవి చేశాను. దానికి సంబంధించి అగ్రిమెంటు కన్‌క్లూడ్ చేసి ఈ మధ్యనే పనులు కూడా

ఆరంభించాం . మిగతా రెండు రోడ్లకు టెండర్ల ప్రక్రియ చేపట్టడం జరిగింది. దీనికి సంబంధించి అగ్రిమెంటును తొందరగా కన్‌క్లూడ్ చేసి పనులు ఆరంభించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Mr Speaker: Q. Nos. (55) 9394, (56) 9132 and (57) 9373 have been postponed at the request of the members.

## మత్స్య జెట్టీల నిర్మాణం

ప్రశ్న నెం.**58** (9139 )

శ్రీమతి పి. రాజేశ్వరీదేవి(నగరం), శ్రీ కె. చిట్టబ్బాయి(అమలాపురం) – గౌరవనీయులైన పశు సంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపడుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అట్టి మత్స్యకారుల ప్రయోజనం కోసం ఫిషింగ్ జట్టీలను నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**పశు సంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి(శ్రీ మండలి బుద్ధప్రసాద్):**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) సునామి పునరావాస కార్యక్రమం(టిఆర్‌పి) క్రింద రూ. 14.96 కోట్లతో ఈ క్రింద పేర్కొన్న నాలుగు ఫిష్ ల్యాండింగ్ జట్టీలను చేపట్టాలని ప్రతిపాదించడం జరిగింది.

1. తూర్పుగోదావరి జిల్లాలోని అంతర్వేది పల్లిపాలెం ..... రు. 721.00 లక్షలు
2. కృష్ణా జిల్లాలోని లక్ష్మీపురం పల్లిపాలెం ....... రూ. 366.80 లక్షలు
3. తూర్పుగోదావరి జిల్లాలోని ఓడల రేవు ........ రూ. 223.40 లక్షలు
4. ప్రకాశం జిల్లాలోని గుండాయపాలెం ...... రూ. 184.80 లక్షలు

శ్రీ కె. చిట్టబ్బాయి : అధ్యక్షా, ముఖ్యమంత్రివర్యులు 2007-08 సంవత్సరానికి ఒక స్పెషల్ ప్యాకేజీ పథకంలో మత్స్యకారులకు రూ. 75 కోట్లను కేటాయించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సార్, ఈ పథకంలో 50 శాతం సబ్సిడీపై వలలు ఇచ్చే కార్యక్రమాన్ని అమలుచేయడానికి ప్రణాళిక త యారుచేసినట్లు చెబుతున్నారు. అయితే రూ. 5వేలకు వల కూడా రాని పరిస్థితి వుంది. మా కోనసీమలో 16 మండలాలున్నాయి, ఈ పదహారు మండలాలలో 26వేల మత్స్యకార్ల కుటుంబాలున్నాయి. నదిలో వేటకు వెళ్లే కుటుంబాలు ఇవన్నీ . ఆ కుటుంబాలను ఆదుకోవాలంటే , వారికి ఒక నాటు పడవ, వల కొనాలంటే రూ. 36 వేలు అవుతుంది. ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఈ పథకంలో మీరు ఇచ్చే రూ. 5వేలు సరిపోవు గనుక రూ. 30 వేలు శాంక్షన్ చేయమని కోరుతున్నాను. తూర్పు గోదావరి జిల్లాలో అంతర్వేది, ఓడలరేవులలో ఫిష్ ల్యాండింగ్ జట్టీలను చేపట్టినట్లుగా మంత్రిగారు చెప్పారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో మత్స్యకార్ల

కుటుంబాలు అత్యధికంగా వున్నాయి కాబట్టి ఈ నియోజకవర్గంలో గల ముల్లేటి మొగ్గ, కొత్తపాలెం, బలుసు దిబ్బ లో కూడా ఫిష్ ల్యాండింగ్ జట్టీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను . అలాగే మహిళా మత్స్యకార్ల సొసైటీలున్నాయి.

ఉ.9.40

మత్స్యకారుల సొసైటీలోని మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇచ్చే కార్యక్రమం అమలు జరగడం లేదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. కోనసీమ రెవిన్యూ డివిజన్ హెడ్క్వార్టర్ అమలాపురం . అక్కడ మార్కెటింగ్ ఫెసిలిటీస్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ మార్కెటింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. వారికి కోల్ట్ స్టోరేజి షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ః ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కొరకు 2007-08 సంవత్సరానికి సంబంధించి సాధారణ రాష్ట్ర ప్రణాళిక మరియు ముఖ్యమంత్రి ప్యాకేజి క్రింద అమలు చేస్తున్నాము. వాటిలో మున్సిపల్ కార్పోరేషన్లో చేపల రిటైల్ విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం , యాభై శాతం సబ్సిడీపై చేప పిల్లలను మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు సరఫరా చేయడం, జలాశయాలలో వంద శాతం సబ్సిడీపై మేలు జాతి చేపలను వదలడం, యాభై శాతం సబ్సిడీపై జలాశయాలలో మత్స్యకారులకు నావలు మరియు వలలు అందించడం, మహిళా మత్స్యకారుల సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అందచేయడం, ఇన్బోర్డు మోటారు కొనుగోలుపై ఒక దానికి రు.20 వేలు సబ్సిడీ ఇవ్వడం, ప్రాణ రక్షక పరికరాలను సబ్సిడీపై సరఫరా చేయడం జరుగుతుంది. రాష్ట్రంలోని నాలుగు లక్షల మత్స్యకారులను సామూహిక భీమా పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఈ పథకంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రు.50 వేలు, శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి రు.25 వేలు చెల్లించబడుతుంది. దానిని పెంపుదల చేయాలనే ఆలోచన ప్రభుత్వం ముందు ఉంది. దీనికి సంబంధించినంత వరకు ప్రీమియం డబ్బు ఒక్కొక్కరికి రు.14 చొప్పున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరిస్తాయి. మత్స్యకారులు డబ్బు చెల్లించనక్కరలేదు. సముద్ర తీర ప్రాంత మత్స్యకారులకు 50 కమ్యూనిటీ హాల్స్ను, దేశీయ వనరులపై ఆధారపడ్డ వారికి 80 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేయాలనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. పట్టణ ప్రాంతంలోని చేపల మార్కెట్లు ఆధునీకరణ చేయాలని చేస్తున్నాము. వరంగల్, బాదం పూడి, కర్నూలు, కాకినాడ, మచిలీపట్నం మొదలైన చోట్ల శిక్షణా కేంద్రాలున్నాయి. వాటికి వసతి గృహాలు ఏర్పాటు చేయడం, తీర ప్రాంతాలలో మత్స్యకారులకు సమాచారం అందించే 12 సమాచార కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము. ప్రతి లీటరు డీజిల్ ఆయిల్కు రు.6 ల చొప్పున మర పడవలకు నెలకు ఒక దానికి మూడు వేల లీటర్లు, మోటారు పడవలకు 200 లీటర్లు చొప్పున వాణిజ్య పన్ను రాయితీ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి లీటరుకు ఒకటిన్నర పైసల చొప్పున సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ రాయితీ అందచేయబడుతుంది. రిలీఫ్ పొదుపు పథకం క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన దామాషాలో రు.600లు మంజూరు చేసి చేపల వేట లేని సమయంలో సభ్యునికి రు.300 చొప్పున నాలుగు నెలలు సహాయం అందచేయడం జరుగుతుంది. అలాగే 50 శాతం సబ్సిడీతో చేపలు నిల్వ చేయు శీతలీకరణ పెట్టెలను అందచేస్తున్నాము. అంతేకాక నాలుగు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను రు.14.96 కోట్లతో నిర్మాణం చేయడానికి కేంద్రప్రభుత్వ పర్యావరణ అనుమతి పొందడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే పనులు చేపట్టడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు అందిస్తున్న మత్స్య క్రాంతి పథకంలో నాటు పడవకు, వలకు రు.30 వేలు పెంచాలని గౌరవ శాసనసభ్యులు కోరారు. వారు కోరిన విధంగా పెంచే ఏర్పాటు చేస్తామని తెలియచేస్తున్నాను. అమలాపురంలో అత్యుత్తమమైన ఫిష్ మార్కెట్ నిర్మాణం

చేయించినందుకు గౌరవ శాసన సభ్యుడిని అభినందిస్తూ, వారు కోరిన విధంగా స్టోరేజి సదుపాయాలకు నిధులు మంజూరు చేస్తామని తెలియచేస్తున్నాను.

MR. SPEAKER:Question No.(59)9419 has been postponed at the request of the Member.

## పింఛను దారులకు, డ్వాక్రా మహిళలకు గ్రామాలలో మిని బ్యాంకుల ఏర్పాటు

ప్రశ్న నెం . 60(9350)

శ్రీ ఎస్. ఉదయభాను(జగ్గయ్యపేట) – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి , ఆంధ్రప్రదేశ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం , స్వయం సహాయక గ్రూపుల శాఖా మంత్రిగారు దయచేసిన ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. గ్రామాలలో నివసిస్తున్న ఫించనుదారులు, డ్వాక్రా మహిళలు అదే గ్రామంలో తమ ఆర్థిక లావాదేవీలను చేపట్టడానికి వీలు కల్పించేందుకు గ్రామాలలో మినీ బ్యాంకులను నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?
ఆ. అయితే ఆ మినీ బ్యాంకులను ఎప్పటిలోగా నెలకొల్పడం జరుగుతుంది?
ఇ. ఆ విధి విధానాలు ఏమిటి?

**స్వయం సహాయక గ్రూపుల శాఖా మంత్రి (శ్రీ మండలి బుద్ధ ప్రసాద్)ః**

అ. సామాజిక భద్రతా ఫించన్ల పంపిణీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు వేతనాల చెల్లింపును స్మార్ట్ కార్డ్ ద్వారా చేపట్టాలని ప్రతిపాదించడమైంది. ఈ రెండు పథకాల చెల్లింపులను స్థిరీకరించిన తరువాత స్మార్ట్ కార్డుల ద్వారా ఇతర ఆర్థిక సేవలను సమకూర్చడం జరుగుతుంది.
ఆ. ఈ పథకాన్ని దశల వారీగా చేపట్టాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. ఒకటవ దశలో ఈ పథకాన్ని ఆరు జిల్లాల్లో చేపట్టి , సుమారు ఒక సంవత్సరంలో ఈ జిల్లాలలో పథకాన్ని కార్యరూపంలోకి తీసుకురావాలని ప్రతిపాదించడమైంది.
ఇ. ప్రభుత్వం, బ్యాంకులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటుంది. బ్యాంకు టెక్నాలజీ ప్రొవైడర్‌ను, బిజినెస్ కరస్పాండెంట్‌ను నియమిస్తుంది. ప్రతి గ్రామ పంచాయతీలోని బ్యాంకు ఏజంటుగా విధులు నిర్వహిస్తు న్నట్టి కస్టమర్ సర్వీస్ ప్రొవె డర్ ఈ ఆర్థిక లావాదేవీలను నిర్వహించడం జరుగుతుంది.

శ్రీ ఎస్. ఉదయభానుః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పెన్షన్సు ఒఎపి, ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ పెన్షన్సు అన్నీ గ్రామీణ ప్రాంతాలలో ఒక మినీ బ్యాంకు ద్వారా ఏర్పాటు చేసి వాటి ద్వారా పంపిణీ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఉపాధి హామీ పథకంలో వారికి ఇచ్చే వేతనాలు ఈ మినీ బ్యాంకు ద్వారా ఇస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రయోగాత్మకంగా కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ప్రవేశపెట్టారు. అవి గత సంవత్సరం నుండి ఏవిధంగా విజయం సాధించారు? రేపు రాబోయే కాలంలో రాష్ట్రం అంతా అటువంటి మినీ బ్యాంక్సు ప్రారంభిస్తారా? ప్రారంభిస్తే వాటిని ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? వాటిలో పెన్షన్సు కాకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇచ్చే వేతనాలే కాకుండా డ్వాక్రా గ్రూప్సు అకౌంట్సు లావాదేవీలు కూడా ప్రారంభిస్తారా?

వాటి ప్రాతిపదికలు ఏమిటి? మామూలు బ్యాంకులు చేసే కార్యక్రమాలన్నీ ఎలా జరుగుతున్నాయో మినీ బ్యాంక్సు ద్వారా అటువంటి సదుపాయాలన్నీ కలుగచేస్తారా?

డా.జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, మినీబ్యాంకులు పైలెట్ ప్రాజెక్టు క్రింద రెండు జిల్లాల్లో ప్రారంభించడం జరిగింది. వరంగల్‌లో ధర్మసాగర్, రఘునాధపల్లి, హన్మకొండ, స్టేషన్ ఘనాపూర్, గీస్‌కొండ, రాయపర్తి మండలాల్లో, కరీంనగర్‌లోని తిమ్మాపూర్, సిర్‌సిల్ల మండలాల్లో ఈ కార్యక్రమం అమలవుతుంది. వరంగల్‌లోని 150 గ్రామాలలో, కరీంనగర్‌లోని 52 గ్రామాల్లో మొత్తం 202 గ్రామాల్లో స్మార్ట్ కార్డ్ పద్ధతిన పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఈ రెండు జిల్లాల్లోనే కాకుండా ఇంకా మెదక్, చిత్తూరు, ఈస్ట్ గోదావరి, మహబూబ్‌నగర్‌లలో ఏప్రిల్ 1 వ తేది నుండి స్మార్ట్ కార్డ్ పద్ధతిన చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆరు జిల్లాల్లో దాదాపు 7822 గ్రామాలలో ఈ కార్యక్రమం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెండు జిల్లాల్లో చేసిన అనుభవం ప్రకారంగా పెన్షన్ పేమెంట్, జాతీయ ఉపాధి హామీలో పని చేసిన కూలీలకు వేతనాలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. జాతీయ ఉపాధి హామీలో ఒక్క వరంగల్ జిల్లాలోనే ఆరు మండలాల్లో ఈ కార్యక్రమం చేపట్టిన సందర్భంలో ఫిజికల్‌గా పంపిణీ చేస్తుంటే 112 మంది పెన్షన్సు తీసుకోవడానికి రాలేదు. స్మార్ట్ కార్డ్ ద్వారా పంపిణీ చేసినప్పుడు 1284 మంది పెన్షన్ క్లెయిమ్ చేయడానికి ముందుకు రాలేదు. గతంలో 112 మంది వల్ల రు.22,400, స్మార్ట్ కార్డ్ ద్వారా 1284 మందికి రు.256800లు ప్రభుత్వానికి మిగులుతుంది. ఆ ప్రకారంగా సంవత్సరానికి రు.1130000 మిగిలే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 22 జిల్లాల్లో ఈ కార్యక్రమం విస్తరిస్తే దాదాపు రు.19 కోట్లు ప్రభుత్వానికి సేవింగ్స్ వచ్చే అవకాశం ఉంది. ఈ టెక్నాలజీ ద్వారా గ్రామీణ స్థాయిలోని బ్యాంకుల సహకారంతో గ్రామాలలో ఉన్న మహిళా సంఘాలలో చదువుకున్న మహిళా సభ్యురాళ్లకు ట్రెయినింగ్ ఇచ్చి ఈ మిని బ్యాంకులను వారి ద్వారా నిర్వహించాలని మన ముఖ్యమంత్రిగారి ఆలోచన అని తెలియచేస్తున్నాను.

ఉ 9.50

దాని వల్ల ఈ రోజు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంపూర్ణ ఆర్థిక చేకూర్పు తీసుకువచ్చింది. ఈ సంపూర్ణ ఆర్థిక చేకూర్పు కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి బ్యాంకు అకౌంట్ వుండాలనేది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్ష్యము. అదే ప్రకారంగా బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసిన ప్రతి కుటుంబం కూడా బ్యాంకు ఫైనాన్స్‌కు వాళ్లు యాక్సెప్ట్ చేసుకోవాలనేది రెండవ లక్ష్యంగా వుంది. ఈ రెండు లక్ష్యాలూ సాధించాలంటే, సంపూర్ణ ఆర్థిక చేకూర్పు సాధించాలంటే మన గ్రామాలలో, ప్రతి గ్రామంలో కూడా ఒక మినీ బ్యాంకును స్మార్ట్ కార్డ్ ద్వారా ఏర్పాటు చేయాలనేటటువంటి అవసరం వుందనే మాట కూడా మీతో మనవి చేస్తున్నాను. ఈ పెన్షన్‌లు, దాని తరువాత జాతీయ ఉపాధి కూలీలకు ఇవ్వడం జరుగుతుంది. రేపు రాబోయే రోజులలో సేవింగ్స్ అకౌంట్ గానీ, క్రెడిట్ తీసుకోవడం గానీ, ఇన్సూరెన్స్ గానీ, మనీ ట్రాన్‌శాంక్షన్ గానీ, ఒక బ్యాంకులో ఎన్ని సహాయాలు దొరుకుతున్నాయో అవన్నీ గ్రామీణ స్థాయిలోనే ఈ మినీ బ్యాంకు ద్వారా అందించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతుందనేది తమ ద్వారా గౌరవసభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House. The Report of the Committee on Rules is deemed to have been presented.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. 1. A copy of the Annual Report of the Central Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2006-07, in compliance with Section 619-A of the Companies Act, 1956 and

2. A copy of the 33rd Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2005-06, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

## నియమాల కమిటీ నివేదిక సమర్పణ

SRI K.ROSAIAH, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS: Sir, I beg to present:

"The Report of the Committee on Rules, as required under Rule 271(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

MR.SPEAKER: Report presented.

## సభా కార్యక్రమం
## (దేవాదుల మరియు ఫ్లడ్ రిలీఫ్ గురించి)

మిస్టర్ స్పీకర్ ః నిన్న గౌరవసభ్యులు కొన్ని స్టేట్‌మెంట్‌లు అడిగారు. దేవాదుల పైనగానీ, ఫ్లడ్ రిలీఫ్ పైన గానీ, I will fix up the time. ఆ స్టేట్‌మెంట్స్ అన్నీ కూడా ఇప్పుడు రిప్లయ్ తరువాత, after the reply we will take up the statements.

( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః ఇప్పుడు ఇస్తామని అన్నారు కదా.

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు రిప్లయ్ తరువాత, after the reply, ఈ రోజు ఉదయం 9.30కి ముఖ్యమంత్రి గారి రిప్లయ్ వుంటుందని చెప్పాను. రిప్లయ్ తరువాత we will take up. ఇప్పుడు there are two issues pending. ఒకటేమో ఈ ఫ్లడ్ రిలీఫ్ పైన, రెండవది దేవాదుల పైప్‌లైన్ పైన. You wanted statements on both the matters. The Ministers will make the statements after the reply by Hon'ble Chief Minister. After his reply, we will take them up.

( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః ఈ రోజు ఇస్తామని అన్నారు. రిప్లయ్ తరువాత ఎప్పుడు ఇస్తారు?

మిస్టర్ స్పీకర్ ః గవర్నర్ గారి ప్రసంగంపై మీరందరూ మాట్లాడారు. ప్రభుత్వం నుండి రిప్లయ్ రావాలి. After the reply, we will take up.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

రెండు స్టేట్‌మెంట్‌లు వున్నాయి. రెండు స్టేట్‌మెంట్స్‌కు after the reply, I will fix up the time and take them up. Definitely they are ready with the statements. After the reply by the Hon'ble Chief Minister, we will take them up. They are ready with the Statement.

శ్రీ ఇ.దయాకరరావు : నిన్ననే ఇప్పిస్తామని మీరన్నారు.

మిస్టర్ స్పీకర్ : వరద సహాయక చర్యల పైన, దేవాదుల పైప్‌లైన్ పైన both the Ministers are ready with the statements. అది సి.యం గారి రిప్లయ్ తరువాత అవుతుంది. Then we will take up. You see, there is a responsibility on all of us. అందరు సభ్యులూ మాట్లాడారు. గవర్నరు గారి ప్రసంగం పైన everybody has spoken. Now, గవర్నమెంట్ రిప్లయ్ రావాలి. After the reply, the statement will be made. ఎక్కడైనా, ఎప్పుడైనా జరిగే సాంప్రదాయం ఇది. 9.30కి సియం గారి రిప్లయ్ అన్నాము. ఒక 20 నిమిషాలు పోయింది. At least, by 10.00, 10.10కి స్టార్ట్ అవుతారు. After the reply you will have the statements. అరగంట, పది నిమిషాలు అనేది తరువాత విషయం దయాకరరావు గారూ, నేను చెప్పేది ఏమంటే దయాకర్ రావు గారూ, definitely సియం గారి రిప్లయ్ తరువాత we will have the statements. ఇప్పుడు ఇంత పట్టింపు ఎందుకు? మీరు స్టేట్‌మెంట్ కావాలని అన్నారు. ఈ రోజు సియం గారి రిప్లయ్ అయిన తరువాత స్టేట్‌మెంట్ ఇస్తారని చెబుతున్నాను. ఇప్పుడు రెండు ఇష్యూలు వున్నాయి. దేవాదుల పైన, వరద సహాయ చర్యల పైన both the Ministers are ready with the statements.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఇప్పించి, ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ ఇప్పించితే అరగంటలో కంప్లీట్ అవుతుంది. ముఖ్యమంత్రిగారిని మాట్లాడవద్దని మేము అనడం లేదు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీరు మాట్లాడే సమయంలో అందరు గౌరవ సభ్యులు గవర్నరు గారి ప్రసంగం పైన మాట్లాడారు. It is the responsibility of the Government to reply. I am appealing from the Chair. You kindly understand. All of you have spoken. రిప్లయ్ తరువాత స్టేట్‌మెంట్‌లు వున్నాయి, 304లు వున్నాయి. అవన్నీ రెగ్యులర్ ఎజెండాలో వస్తాయి. Stalling the House is not good.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఇ. దయాకరరావు : ముఖ్యమంత్రి గారు ధన్యవాదాలు చెప్పేది రాత్రి పది గంటల వరకూ చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరికి మా రిక్వెస్ట్ ఏమంటే దేవాదులకు సంబంధించిన దాని మీద స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు మంత్రిగారు.

మిస్టర్ స్పీకర్ ః ఇష్యూ ఏమంటే ఈ రోజున మినిష్టర్స్‌కి ఇప్పుడు అసెంబ్లీ నడుస్తుంది, కౌన్సిల్ నడుస్తుంది. Now, both are in the Council. రెండవదేమిటంటే ఇక్కడేమో సియం గారి రిప్లయ్ తరువాత definitely, I will give the option. బిఏసిలో నిర్ణయం తీసుకున్నాము. ఇప్పుడు స్టేట్‌మెంట్ జరగడం లేదంటే ఆవేదన. Both the Ministers are ready. They are in the Council. ముఖ్యమంత్రి గారి రిప్లయ్ తరువాత then, we will take up the Statements.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, నా సబ్‌మిషన్ ఏమంటే తమరికి ఎట్లాగూ ముఖ్యమంత్రి గారు గవర్నరు గారికి సంబంధించినటువంటి అడ్రస్ మీద మాట్లాడతారు. మేము అందరమూ మాట్లాడాము అనేక అంశాలకు సంబంధించి. జలయజ్ఞం కూడా వుంది కాబట్టి మాట్లాడతారు. మంత్రిగారి స్టేట్‌మెంట్ వచ్చి వుంటే మీకు బాగా తెలుసు. ప్రత్యేకంగా రైతు బిడ్డ, తెలంగాణా పౌరుడిగా అసలు మనకున్నదే ఎత్తిపోతలు. అందులో దేవాదుల. దానిలో క్లారిటీ వస్తే ముఖ్యమంత్రి గారు కూడా ఆయన చెప్పే దానిలో ఇంకా కొంత స్పష్టత వస్తుంది తప్ప ఇంకొక వేరే ఆలోచన లేదు.

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు నేను చెప్పింది ఏమిటి? What did I say Narsimhaiah Garu? ఇప్పుడు దీనిలో బేధాభిప్రాయం వుంటే ఒక పెద్ద డిబేట్‌లా మాట్లాడవచ్చు. స్టేట్‌మెంట్ కావాలని అన్నారు, వాళ్లు ఒప్పుకున్నారు. స్టేట్‌మెంట్ ఎప్పుడు కావాలి? ఈ రోజు కావాలి. O.K. ఈ రోజు Ministers are in the other House. ముఖ్యమంత్రి గారి రిప్లయ్ తరువాత then they will make statements. దానిలో పెద్ద ఇష్యూ ఏమి వున్నది? నా రిక్వెస్ట్ to all the Hon'ble Members is that the reply is of paramount importance.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః తెలంగాణాలో వున్న ఏకైక ప్రాజెక్టు సార్. టైం బౌండ్ పెట్టండి. అరగంటలో కంప్లీట్ చెయ్యండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్)ః నిన్న మీరు చేశారు. నిన్న మేము కూడా ఈ విషయాన్ని లేవనెత్తినప్పుడు మీరు దయతో అంగీకరించారు. దేవాదుల ప్రాజెక్టు పైన నిన్ననే ఇప్పిస్తారని మేము కూడా ఆశించాము. నిన్న జరగలేదు. కనీసం ఒక ఇంపార్టెంట్ స్టేట్‌మెంట్ అధ్యక్షా అది. దేవాదుల ప్రాజెక్టు దీనితో ఎండ్ కావడం లేదు. ఈ విధమైన లిఫ్ట్ ప్రాజెక్టులన్నీ కూడా సర్వనాశనం అవుతున్నాయి. దానితో వేల కోట్ల రూపాయలు పాడౌతున్నాయి కనుక దాని పైన వాళ్లు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లయితే, మా దగ్గర వున్న సమాచారం కూడా ఇక్కడకు తీసుకువస్తాము.

మిస్టర్ స్పీకర్ ః దేవేందర్ గౌడ్ గారూ, నేను చెప్పిన అభిప్రాయం పైన మీ సూచనలు ఏమిటో చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, ఈ రోజు ముఖ్యంగా దేవాదులకు సంబంధించినటువంటి అంత పెద్ద ఇన్సిడెంట్ జరిగిన తరువాత హౌస్‌లో మనం ఇప్పుడు సమావేశం అవుతున్నాము. నిన్ననే స్టేట్‌మెంట్ కోసం మేము పట్టుబడితే, లేదు కనీసం మనకు రేపైనా వస్తుందని చెప్పిన తరువాత ఈనాడు ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత హౌస్ క్లోజ్ అవుతుంది. స్టేట్‌మెంట్ వస్తుందనే నమ్మకం లేదు. దయచేసి ఒక అరగంట,

20 నిమిషాలు ఆయనతో స్టేట్‌మెంట్ ఇప్పించండి. మాకు వున్న డౌట్స్‌ను మేము కూడా చెబుతాము. ఆ తరువాత ముఖ్యమంత్రి గారు కూడా వారి గవర్నర్ గారి ప్రసంగంలో క్లియర్‌గా వారు జవాబు చెప్పడానికి అవకాశం వుంటుంది. మా యొక్క అభిప్రాయాలను ముఖ్యమంత్రి గారు కూడా తెలుసుకొనే అవకాశం కలుగుతుంది. దాని ప్రకారంగా వాళ్లు జవాబు చెప్పడానికి వుంటుంది. మేమయితే ఎంత సేపు అయినా కూర్చోడానికి సిద్ధముగా వున్నాము.

( అంతరాయం )

( '' దేవాదుల పేలింది, వైయస్ ప్రభుత్వం పరువు పోయింది, జలయజ్ఞం, కాదు కాదు, వై.యస్. ప్రభుత్వం ధనయజ్ఞం, తెలంగాణాను ఊరించిన దేవాదులపై వట్టి చెత్తపనులు '' పై విధంగా రాసిన ప్ల-కార్డులను పట్టుకొని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టారు)

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఈ ఇస్యూకి ఒక పరిష్కారం చూపించాలి. ముఖ్యమంత్రి గారి రిప్లయ్ వుంది. రిప్లయ్‌లో he will cover all the aspects. ముఖ్యమంత్రి గారి రిప్లయ్ తరువాత మళ్లీ మీరు మాకు ఈ స్టేట్‌మెంట్ కావాలని భావిస్తే the statement is also ready. We will finish the reply by Hon'ble Chief Minister. ఆ తరువాత we will take up the statement.

( అంతరాయం )

ఉ.10.00

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, .

శ్రీ ఇ. దయాకర్ రావు: రోశయ్య గారు! కూర్చోండి.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు మీ రెస్క్యూకి వస్తుంటే, మీరేమో వారిని కూర్చోమంటున్నారు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను చెప్పేది ఏమి లేదు. వారి లాగ సందర్భం లేకుండా రన్నింగ్ కామెంట్రీ లాగ "వే", "వే" అని అనను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

స్పీకర్ గారు అనుమతిస్తే వారి అనుమతితోనే మాట్లాడతాను. కాని, మీకు మాత్రం ఎవరి అనుమతి అక్కరలేదు. అంతా మీ ఇష్టమే.

అధ్యక్షా, ఇవ్వాళ ముఖ్యమంత్రి గారి నుండి జవాబు రావాలి. ఇప్పటికే చాలా డిలే అయ్యింది. నేను సభకు విజ్ఞప్తి చేసాను. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాధాన్యతను విస్మరించడం లేదు. సంబంధిత మంత్రి అవతల హౌస్‌లో ఎంగేజ్ అయి ఉన్నారు. ముఖ్యమంత్రి గారి ప్రసంగంలో, వారు ఆ ప్రస్తావన తెస్తారో లేదో

నాకు తెలియదు. ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఆ ప్రకటన చేయిస్తాము. అది ముందు రావాలా, ఇది ముందు రావాలా అని సభాపతి నిర్ణయించాలి. ఇప్పటికే ఆలస్యం అయ్యింది. ఇంకా ఆలస్యం చేద్దామా? ఏదో ఒక సమస్య వచ్చింది. ఆ సమస్య ప్రాధాన్యతను ఎవరూ కాదనడం లేదు. ఆ సమస్య పై ప్రభుత్వ వాదన వినాలి. ప్రభుత్వం తప్పు చేసిందని అనుకుంటే, వారికున్న అవకాశాలను వినియోగించుకొని ఏ రకమైన శిక్షవేస్తారో వారి ఇష్టం. ప్రభుత్వ వివరణ వినాలి. కోర్టు తీర్పు చెప్పేముందు, ముద్దాయిని మీ ఆఖరి కోరిక ఏమిటి అని అడుగుతారు. అలాగే, ఒక సంఘటన జరిగింది. వారు ఒక ఆరోపణ చేస్తున్నారు. దానికి సంబంధిత మంత్రి జవాబు చెబుతారు. అదీ ఇప్పుడే చెప్పాలి అనడం సబబు కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్: రామకృష్ణుడు గారు! మీరు బడ్జెట్ పైన మాట్లాడాలి. గవర్నర్ ప్రసంగం పై చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారి రిప్లై ఉంటుంది. మీరు బడ్జెట్ పై మాట్లాడడానికి ఇనీషియేట్ చేయబోతున్నారు. ఈ మధ్యన దేవాదుల ప్రాజెక్ట్, వరద సహాయక చర్యల పైన సమస్య వచ్చింది. ఆ రెండింటి పై Government is ready with statements. The issue before the House is when do we take up the statements. నా సలహా, సూచన ఏమిటంటే, the most important aspect before the House is that you all have spoken. Hon'ble Chief Minister has to reply. మీరందరూ గవర్నర్ ప్రసంగం పైన మాట్లాడారు కాబట్టి, ఇప్పుడు సి.యం రిప్లై ఉంటుంది. After the reply, the next important aspect is Budget initiation, which you will be doing. Before the Budget initiation, సి.యం గారి రిప్లై పూర్తి అయిన తరువాత we will fix up some time and get both the statements. The issue is--ముఖ్యమంత్రి గారి ప్రసంగంలో దేవాదుల ప్రాజెక్ట్ గురించి, వరద సహాయక చర్యల గురించి ఈ విధంగా most of the issues probably would be covered. Even if you still insist, లేదు, లేదు మాకు స్పెసిఫిక్‌గా స్టేట్‌మెంటే కావాలని భావిస్తే, డెఫినెట్‌గా ఆ స్టేట్‌మెంట్ ఇవ్వడానికి కూడా Government is ready. Now the decision is that we will be taking up only Chief Minister's reply to the Motion of Thanks on Governor's Address. Would you allow the House to take it up or not? That is the issue before the House.

(INTERRUPTIONS)

ఇంకేమి చెప్పాలి? I have placed all the options before you.

శ్రీ వై. రామకృష్ణుడు(తుని): అధ్యక్షా, దయాకర్ రావు గారు జూనియర్ మెంబర్. వారు మైక్ లేకుండా ఏదో కామెంట్ చేసారు. రోశయ్య గారు సీనియర్ మెంబర్, పెద్దలు. వారికి మీరు మైక్ ఇచ్చారు. వారు మైక్‌లో మాట్లాడారు. నేను దానిని మళ్లీ రిపీట్ చెయ్యదలచుకోలేదు. రోశయ్య గారు ఏదో అన్నారు. అది పార్లమెంటరీనా, అన్ పార్లమెంటరీనా అనే విషయం మీరే తేల్చాలి. ఒక సీనియర్ మెంబర్ అయిన రోశయ్య గారు యాక్షన్ చెయ్యడం, కేకలు వెయ్యడం అనేది పార్లమెంటరీనా, అన్‌పార్లమెంటరీనా? వారు మైక్‌లో మాట్లాడారు. ఇది మంచి పద్ధతి కాదు. సరే, మాట్లాడితే మాట్లాడారు. కాని, కేకలు వేసే పద్ధతి మంచి పద్ధతి కాదు. అది పార్లమెంటరీనా లేక అన్‌పార్లమెంటరీనా అనేది మీరు రూలింగ్ ఇవ్వాలి. రెండవది, ఒక agitation వచ్చింది. అక్కడ పైపులన్నీ పగిలిపోతున్నాయి. కౌన్సిల్ ఉదయం 10.30 గంటలకి మొదలవుతుంది. ఇంకా టైం ఉంది కాబట్టి మినిస్టర్ గారు అయిదు నిమిషాలలో చెప్పి వెళ్లిపోతే మా agitation కూడా పోతుంది. మినిస్టర్ గారిని పిలిపించండి. అయిదు నిమిషాలలో చెప్పమనండి, అయిదు నిమిషాలలో క్లారిఫికేషన్స్ అడుగుతారు, కౌన్సిల్ బిగిన్ అయ్యే సమయానికి మినిస్టర్ గారు వెళ్లిపోవచ్చు.

మిస్టర్ స్పీకర్: కౌన్సిల్ ఎన్నింటికి మొదలవుతుంది?

శ్రీ కె. రోశయ్య: పదిగంటలకు స్టార్ట్ అవుతుందండి. పదిన్నరకు కాదు.

అధ్యక్షా, దయాకర్ రావు గారు నాకు మంచి ఫ్రెండ్. మొన్న నేను బడ్జెట్ ప్రసంగం చేస్తుంటే చాలా సార్లు వెకిలిగా ప్రదర్శించారు. నేను చూసి కూడా, ఇది సమయం కాదు, సమయం వచ్చినప్పుడు గుర్తుచేద్దామని అనుకున్నాను. అది అన్‌పార్లమెంటరీ కాదు. ఒకవేళ ఆయనను హర్ట్ చేసి ఉంటే, నేను విత్‌డ్రా చేసుకుంటాను. స్పీకర్ గారి అనుమతితో ఎవరైనా మాట్లాడుతుంటే పదే పదే అడ్డు రావడం పద్ధతేనా? నేను మాట్లాడుతున్నప్పుడు అడ్డురావడం పరిపాటేనా? రెండవది, నేను ఏమి చెబుతున్నానో ఊహించి "ఆయన ఏమి చెబుతాడు" అంటే ఎట్లా?

రామకృష్ణుడు గారు! మీరు వారికి సరైన ట్రైనింగ్ ఇవ్వడం లేదు. వారు అడ్డుగోలుగా మాట్లాడుతుంటే మీరు ముసి ముసి నవ్వులు నవ్వుతున్నారు. పొరపాటున మేము తిరిగి సమాధానం చెబుతుంటే మాత్రం అప్పుడు చాలా నైపుణ్యంగా ఇది తప్పు అండి, ఇది సబబు కాదని అంటున్నారు. వారికి కూడా చెప్పండి. మంచి పద్ధతిని నాకు కూడా నేర్పించండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: We will leave it. There has been a magnanimity. Of course you wanted to know as far as expressions are concerned. Whether vocal or facial, definitely they express one's attitude. One has to be definitely restrained while expressing oneself, whether it is vocal or facial. There is no second opinion on that. But the question is when the Minister for Legislative Affairs has made an expression, which probably was not in good taste, he was only probably trying to speak about the facial expression what you are talking about. Your objection was on the facial expression. He was only trying to imitate his good friend, Dayakar Rao Garu. One has to be definitely more restrained about any expression. If it brings lighter moments in the House, then we have to take it in that spirit. But if it brings pandemonium or any disrespect, that has to be definitely restrained and contained. దయాకర్ రావు గారు మీకు దేవాదుల ప్రాజెక్ట్ మీద స్టేట్‌మెంట్ కావాలి కదా! Immediately after the reply, it will come up. That is my decision. Nothing more on that. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు ఇప్పుడే చెప్పారు. ఇద్దరు మంత్రులూ కౌన్సిల్‌లో ఉన్నారు. ముఖ్యమంత్రి గారి రిప్లై తరువాత దేవాదుల ప్రాజెక్ట్, వరద సహాయక చర్యల పై స్టేట్‌మెంట్స్ ఉంటాయి. Now we have to take up the Chief Minister's reply. Kindly cooperate.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

I have given my decision. దీంట్లో రెండవ ఒపీనియన్ లేదు. After the reply it would be taken up. Would you like to do it or not? మీరు ఏదైనా ఒక నిర్ణయం తీసుకోండి. రామకృష్ణుడు గారు మళ్లీ బడ్జెట్ పైన మాట్లాడాలి. ఇవన్నీ రాజ్యాంగపరమైన అంశాలు. దీనిని మాత్రం పక్కన పెట్టడానికి వీలు లేదు. నేను స్టేట్‌మెంట్ ఇప్పిస్తాను. మీరు ఓపికగా రెండు గంటల సేపు కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

నా నిర్ణయం నేను చెప్పాను. ఆ తరువాత మీ ఇష్టం. సభ జరగాలంటే మీరు కూర్చోవాలి. సభ జరగడానికి వీలు లేదంటే వేరే యాక్షన్ తీసుకోవలసి ఉంటుంది. ఈరోజు ముఖ్యమంత్రి గారి రిప్లై ఉంటుంది. అసలు, నిన్నే బడ్జెట్‌పై డిస్కషన్ మొదలవ్వాలి. రామకృష్ణుడు గారు మొదలుపెట్టాలి. నిన్న చెయ్యలేకపోయారు. మళ్లీ ఈరోజు కూడా చెయ్యకపోతే రాజ్యాంగ పరమైన ఇబ్బందులు మాకు వస్తాయి.
ఉ.10.10

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

MR.SPEAKER: Yes, we will take it up. రిప్లై తరువాత టేకప్ చేద్దాము.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, మీద్వారా గౌరవ మిత్రులను కోరుతున్నాను. మనం అంగీకరించిన ప్రోగ్రాంలో 15వ తేదీన ముఖ్యమంత్రిగారు జనరల్ డిస్కషన్‌మీద జవాబు చెప్పాలి. కానీ, 15న పూర్తి కాలేదు సరికదా 16న కూడా కాలేదు. 17వ తేదీ సెలవు. 18వ తేదీ మొదటి రోజు కింద రావాలి. ఈ రోజు రెండో రోజు కానీ ఇంతవరకు చర్చ ప్రారంభం కాలేదు. నేను మరొకసారి చెప్పేదేమంటే ప్రభుత్వం మీకు జవాబు చెప్పకుండా తప్పించుకొని వెళ్లాలనే దుస్థితి లేదు. అది ప్రధానమైన విషయమే. ప్రస్తుతం మంత్రిగారు శాసనపరిషత్తులో ఉన్నారు. రెండు సభల మధ్య బిజినెస్ మీకు తెలుసు. మంత్రులలో ఒక భాగం అక్కడ అనగా శాసనపరిషత్తులో, ఒక భాగం శాసనసభలో ఉంటారు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి, గవర్నర్ ప్రసంగంలో మాట్లాడినది దృష్టిలో పెట్టుకొని వారికి కూడా సమాధానం చెప్పే ఆస్కారం కల్పించాలి. వారి సమాధానం విన్నప్పుడు దానిలో ఒకవేళ తృప్తికరమైన సమాధానమే ప్రాజెక్టుల విషయంలో కూడా వస్తే మీ ఇష్టం . ఆ సమాధానం రాకపోతే మంత్రిగారు ప్రకటన చేస్తారని స్పీకరుగారు తమకు చెప్పారు. ప్రభుత్వం తరపున మరొకసారి రిపీట్ చేస్తున్నాను. మీరు కోరినట్లు ప్రకటన విడిగా చేయమని అంటే కూడా ముఖ్యమంత్రిగారి సమాధానం అయిన తరువాత చేపిస్తాం. మనం ఏదో ఒక అంగీకారానికి రాకుండా ఇలాగే ప్రోగ్రాం అంతా అప్‌సెట్ చేసుకుంటూ ఉంటే గవర్నర్‌గారి ప్రసంగంపై చర్చ పూర్తి అయి, బడ్జెట్‌మీద రెండో రోజు చర్చ జరగాల్సి ఉన్నా, బడ్జెట్‌పై ప్రసంగమే మొదలుకాకపోతే ఐదు రోజుల జనరల్ డిస్కషన్ ఎప్పుడు అవుతుంది? డిమాండ్స్ మీద పద్దెనిమిది రోజులు చర్చ ఎప్పుడు మొదలవుతుంది. చివరకు pandemonium లాగా తయారై, నియమ నిబంధనలను పక్కనపెట్టి వ్యవహారం చేస్తే ఎట్లా?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః స్పీకర్ సర్, మీ మీద గౌరవంతో, నమ్మకంతో మీరు ఈరోజు స్టేట్‌మెంట్ ఇప్పిస్తారనుకున్నాం. ప్రజల్లో ఇప్పుడు చాలా ఆందోళన ఉంది. ముఖ్యంగా ప్రధానమైన నీటి ప్రాజెక్టులన్నీ అనగా ఎల్లంపల్లి గానీ, దేవాదుల విషయంలోగానీ మొత్తంమీద మోసం జరుగుతున్నదనేది స్పష్టమైన విషయం. మీరు మంత్రిగారిచేత స్టేట్‌మెంట్ ఇప్పిస్తారని ఆశించాం. ముఖ్యమంత్రిగారి సమాధానం వినాలని మాకూ ఉంది కావున వింటాం. ఖచ్చితంగా మేం కొన్ని విషయాలు అడుగుతాం. మేం కోరేదేమంటే, ఎంత ఆలస్యమైనా ఫర్వాలేదు, ముఖ్యమంత్రిగారి జవాబు పూర్తికాగానే వెంటనే మంత్రిగారినుంచి జవాబు ఇప్పిస్తారని కోరుతున్నాను. ఈ రోజు స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పిన తరువాత మంత్రిగారు కౌన్సిల్‌కు ఎలా వెళతారు? ఇది చాలా అన్యాయం. ఇక్కడ ఉన్నవి వాయిదా వేసుకుంటారు. అది ఒక సాకుగా చెబుతున్నారు. కావున మీరు దయచేసి వెంటనే అవకాశం ఇప్పించడానికి అస్యూరెన్స్ ఇప్పించండి. ఆ విధంగా పూర్తి చేద్దాం. ఖచ్చితంగా ఇది చాలా ముఖ్యమైన అంశం. ఇరిగేషన్ ప్రాజెక్టులలో జరుగుతున్న భారీ అవినీతికి సంబంధించిన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

MR.SPEAKER: Devender Goud garu, why every issue should turn up now? We will take it up.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి(వాయల్పాడు)ః అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుంచి కౌన్సిల్ లేదు. ఆయనకు ప్రొసీజర్ తెలియదనుకుంటాను. మంత్రులను రెండు గ్రూపులుగా విభజించారు. 'ఎ' గ్రూపు శాసనసభలో ఉంటే 'బి' గ్రూపు శాసనపరిషత్తులో ఉంటుంది. బిజినెస్ అక్కడ ఉంది కాబట్టి మంత్రిగారు శాసనసభలో లేరు. మంత్రిగారు వచ్చిన తరువాత వారు సూచించినట్లు మంత్రిగారి చేత ఖచ్చితంగా స్టేట్‌మెంట్ చేయిద్దాం.

MR.SPEAKER: We will take it up after the reply.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

నేను చెప్పాను కదా. ముఖ్యమంత్రిగారి సమాధానం తరువాత మంత్రిగారి చేత ప్రకటన చేపిస్తాను అని చెప్పాను. You wait for the reply. అవునండీ, ముఖ్యమంత్రిగారి రిప్లై తరువాత అని చెప్పాను కదా. మంత్రిగారు కౌన్సిల్ ఉన్నారు కాబట్టి వారిని పిలిపించి నేను మాట్లాడతాను. Then I will fix up the time. Now, tea break for ten minutes.

(Then the House adjourned at 10.15 a.m., for ten minutes tea break)

(తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉ.10.33 గంటలకు ప్రారంభమైంది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఇ.దయాకర్‌రావు : దేవాదులపై మంత్రిగారి చేత సమాధానం చెప్పించాలి.

MR.SPEAKER: The Statement will be done, ముఖ్యమంత్రి గారి రిప్లై కానివ్వండి. ఇప్పుడు గవర్నర్ గారి ప్రసంగం పైన ముఖ్యమంత్రి గారి రిప్లై.

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారి జవాబు

డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, గడచిన కొన్ని రోజులుగా ఈ రాష్ట్ర శాసనసభలో రాష్ట్ర గవర్నర్ శ్రీ నారాయ దత్ తివారీ గారు చేసిన ప్రసంగ పాఠం పైన చర్చ జరిగింది. నిజానికి నారాయణ దత్ తివారీ గారు ఈ నెల పదకొండవ తేదీన ఈ రాష్ట్ర శాసన సభకు చేసిన ప్రసంగాన్ని అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. తివారీ గారు బాగా పరిణితి చెందిన రాజకీయవేత్త. మూడు సార్లు ఉత్తర్‌ప్రదేశ్ కు ఒకసారి ఉత్తరాంచల్‌కు ముఖ్యమంత్రిగా పని చేసిన రాజనీతికోవిదుడు. ఆయన లాంటి అనుభవశాలి మన రాష్ట్రానికి గవర్నర్‌గా రావడం నిజంగా we should all be very happy about it. ఆయన అనుభవం ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోతున్నది అనే విషయంలో నాకు ఏ మాత్రం అనుమానం లేదు. నిజంగా ఆయన మన రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో మన రాష్ట్రం ఇంతకు ముందు ఉన్న గడచిన రెండు, మూడు సంవత్సరాలుగా ఉన్న మంచి అభివృద్ధి రేటు మరింత ముందుకు వచ్చి ఈ సంవత్సరం ఆయన కాలు పెట్టిన శుభ సందర్భంలో Gross State Domestic Product దాదాపు పదకొండు శాతం అయ్యే పరిస్థితి కనబడుతోంది.

అధ్యక్షా, నిజానికి ఏ రాష్ట్రమైనా, ఏ దేశమైనా డబుల్ డిజిట్ ఎకనామిక్ గ్రోత్ సాధిస్తున్నది అంటే దాన్ని చూసి ఆ రాష్ట్రానికి, దేశానికి సంబంధించి ప్రతి ఒక్కరూ చాలా సంతోష పడవలసిన అవసరం ఉంటుంది. జపాన్, చైనా లాంటి దేశాలు, కొరియా లాంటి దేశాలు ఆవిధంగా డబుల్ డిజిట్ గ్రోత్ చేరుకోగలిగాయి కాబట్టి ఈ రోజు అక్కడ సామాన్య ప్రజల యొక్క జీవన స్థితిగతులు చాలా బాగు పడ్డాయని మన అందరం కళ్లతో చూసిన సత్యం. ఈ విధంగా గడచిన మూడు సంవత్సరాలుగా బాగానే పెరుగుతూ ఈ సంవత్సరం మరింత బాగా పెరగడానికి కారణం నాకు తెలిసి మూడు ప్రధానమైన అంశాలు. మొదటిది భగవంతుడి దయ, రెండవది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పాలసీలు, మూడవది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన పాలసీలు. ఏ ఒక్క దేశమైనా, రాష్ట్రమైనా ప్రగతి పథంలో ముందుకు పోవాలంటే వారు తీసుకునే చాలా స్థూలమైన చర్యల పైన చాలా విషయాలు ఆధారపడి ఉంటాయి. పేద వర్గాలను పట్టించుకునే మంచి ప్రభుత్వం వచ్చింది. భారతదేశంలోను, ఆంధ్రప్రదేశ్ లోనూ "ఇందిరా గాంధీ" ఆలోచనా విధానాల మేరకు సోనియాగాంధీ గారి నాయకత్వంలో "యూపీఏ" ప్రభుత్వం అక్కడ, సోనియాగాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చిత్తశుద్ధితో అక్కడ కేంద్రప్రభుత్వం, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం బాగా పనిచేస్తున్నాయి కాబట్టి భగవంతుడి దయ ఏ మాత్రం తగ్గకుండా వస్తున్నది.

ప్రతి సంవత్సరం అంతకు ముందు సంవత్సరం కంటే మెరుగైన వర్షాలు గానీ వాతావరణాలు గానీ ఉంటున్నాయి. చిన్న, పెద్ద సమస్యలు అక్కడక్కడ వచ్చినా మొత్తం మీద స్థూలంగా చాలా బాగా పరిస్థితులు ఉన్నాయి. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన "యూపీఏ" ప్రభుత్వం మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో అక్కడ ప్రభుత్వం ఏర్పాటైంది. ఒక coalition ప్రభుత్వం మిగిలిన చాలా ఇతర పార్టీలతో కలసి, కమ్యూనిస్టులు బయటి నుంచి మద్దతు ఇస్తూ ఉంటే గడచిన నాలుగు సంవత్సరాలుగా అధికారంలో చాలా రకాలుగా పేద వర్గాల వారిని ఉద్దేశించి మంచి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోగలుగుతోంది. పెరుగుతున్న జాతీయ సంపద సామాన్యులకు ఏ విధంగా చేర్చాలి, చేరాలి అనేది ఒక ప్రధానమైన అంశంగా అక్కడ ప్రభుత్వం పనిచేస్తోంది. అన్నిటి కంటే ప్రధానంగా మన ప్రధాని మన్మోహన్ సింగ్ గారు He is a very renowned reputed mandatory economist.
ఉ. 10.40

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఆయన ఎప్పుడు, ప్రధానమంత్రిగా వున్నా, లేకుంటే అంతకుముందు శ్రీ పి.వి. నర్సింహారావు గారు ప్రధానమంత్రిగా వున్నపుడు, ఆయన ఆర్థిక శాఖా మంత్రిగా వున్నా, ఆయన చేసిన ఆర్థిక సంస్కరణలు అయితేనేమి, ఆయన తీసుకున్న మానిటరీ ప్రాక్టీసెస్ అయితేనేమి ఈ దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోయాయి. ఆయన 1991 నుంచి 1996 వ సంవత్సరం వరకు శ్రీ పి.వి. నర్సింహారావు గారు ప్రధానమంత్రిగా వుండి, శ్రీ కె. మన్మోహన్ సింగ్ గారు ఆర్థిక మంత్రిగా వున్నపుడు కూడా చివరి మూడు సంవత్సరాలలో దేశ స్థూల జాతీయోత్పత్తి రేటు 7.29, 7.97 లాగా, అంతకంటే ముందు కూడా 7 కంటే పైన వుండేదని అనుకుంటాను. 1994,1995,1996 ఈ మూడు సంవత్సరాల డీటేల్సు నా దగ్గర లేవు కానీ, ఆ మూడు సంవత్సరాలలో 7 శాతానికి పైగా స్థూల జాతీయోత్పత్తి పెరిగింది. అధ్యక్షా, 1997 వ సంవత్సరం తరువాత అధికారంలోకి వచ్చిన మిగిలిన ప్రభుత్వాలు, ఇతర పార్టీలకు సంబంధించిన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మళ్లీ స్థూల జాతీయోత్పత్తి రేటు 4.3, 6.68, 6.44, 4.35, 5.81, 3.84, 8.52 శాతం ఈ విధంగా తగ్గుతూ వచ్చాయి. ఇక్కడ నేను చెప్పదలుచుకున్నదేమంటే 1991 నుంచి 1996 వ సంవత్సరం వరకు కేంద్రంలో అధికారంలో వున్న శ్రీ పి.వి. నర్సింహారావు గారి ప్రభుత్వంలో, అప్పట్లో ఆయన దగ్గర ఆర్థిక శాఖా మంత్రిగా పనిచేసిన శ్రీ కె. మన్మోహన్ సింగ్ గారి నాయకత్వం వల్ల దేశంలో కొంత ఆర్థికపరమైన పరిస్థితులు బాగుపడ్డాయి అనే విషయాన్ని చెప్పదలుచుకున్నాను. ఆ విధంగా బాగుపడడానికి వారు చేసిన పద్ధతులు ఏమిటనే విషయాలు నేను మనవి చేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం రాకపూర్వం పర్ క్యాపిటా గ్రోత్ భారతదేశంలో సగటు భారతీయుడికి 0.9 శాతం వుంటే, 1950 నుంచి 1980 వ దశకం వరకు కూడా పర్ క్యాపిటా గ్రోత్ 3.5 శాతం వచ్చింది. 1981 వ దశకం నుంచి 2004 వ సంవత్సరం వరకూ కూడా దాదాపు 6 శాతం వచ్చింది. అది 2004 వ సంవత్సరం తరువాత సగటున 9 శాతం పెరగడానికి అవకాశం వచ్చింది. ఎప్పుడైనా, ఆర్థికప్రగతి ఎంత బాగావుంటే, అంత త్వరగా దారిద్ర్యాన్ని తగ్గించడానికి అవకాశం వుంటుంది. నిజంగా అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో పరిస్థితికి, తరువాత పరిస్థితికి, మరీ ముఖ్యంగా గడిచిన మూడు, నాలుగు సంవత్సరాలలో పరిస్థితికి బేరీజు వేసుకుంటే ఎప్పుడైనా కూడా the higher economic growth will not only lead to higher incomes in the hands of the Government for the development in creation of productive assets and improving human indices but also do so many other productive measures in the overall development of the economy and the state. మరీ ముఖ్యంగా మన రాష్ట్రం లాంటి రాష్ట్రంలో, భారతదేశంలో మామూలుగా పెరుగుతున్న జనాభా కంటే కూడా మన రాష్ట్రంలో తక్కువగా వుంది. భారతదేశం మొత్తం మీద దాదాపు 1.7, 1.8 శాతం రేటులో

జనాభా పెరుగుతూ వుంటే, మన రాష్ట్రంలో 1.1, 1.5 ఆ ప్రాంతంలో వుంటుంది. కాబట్టి, పెరుగుతున్న సంపద ఎక్కువగా అంటే పర్ క్యాపిటా గ్రోత్ మరింత పెరగడానికి అవకాశం వస్తుంది. ఎప్పుడైతే ప్రజలకు సంబంధించిన ఆదాయం అంటే స్థూల జాతీయోత్పత్తి గాని, స్థూల రాష్ట్ర ఉత్పత్తి గాని బాగా పెరుగుతాయో - that means higher revenues also to the state. ఎప్పుడూ కూడా రాష్ట్రానికి సంబంధించిన ఆదాయం, రాష్ట్ర ప్రజలకు సంబంధించిన మొత్తం ఆదాయానికి డైరెక్ట్‌గా లింక్ వుంటుంది. ఒక్క పర్సంట్‌గా వుంటుంది. ఆ విధంగా ఆదాయం పెరిగినప్పుడు ప్రభుత్వానికి సంబంధించిన పెట్టుబడులు బాగా పెట్టడానికి అవకాశం వుంటుంది. రోడ్లు కానివ్వండి, ఇరిగేషన్ ప్రాజెక్టులు, స్కూళ్లు, ఆసుపత్రులు మొదలైనవి కానివ్వండి ఏదైనా కానివ్వండి. కావాల్సినంత సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి అవకాశం వుంటుంది. అన్ని రకాలగాను, అనుకున్న అన్ని పనులు చేయడానికి అవకాశం వస్తుంది. నిజంగా ఒక్కోసారి ఆలోచన చేస్తే అధ్యక్షా, గడచిన మూడు, నాలుగు సంవత్సరాలలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, నేను ఏ ఒక్క రోజైనా కూడా పలానా విధంగా, పలానా వర్గానికి, పలానా బీదవారికో ఉపయోగపడేట్టు పలానా పని చేయాలనిచెప్పి అనుకుంటే, చెయ్యలేకపోయినటువంటి పరిస్థితి మచుకు లేనే లేదు అని ఖచ్చితంగా చెప్పగలుగుతున్నాను.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు )

కారణమేమంటే ఆర్థికంగా బాగా పెరిగింది. ప్రజల యొక్క సంపద బాగా పెరుగుతూ వుంది....

(" సార్, అవినీతి కూడా బాగా పెరిగింది " అంటూ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ ఇ. దయాకర్‌రావు నుంచి అభ్యంతరాలు )

(అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం )

వూరుకోమ్మా, వూరుకో, వూరుకో దయాకర్. Please keep quiet Dayakar. పూర్తిగా విన్న తరువాత నీ ఇష్టం వచ్చిన కామెంట్ చెయ్యి, నాకేం అభ్యంతరం లేదు. అధ్యక్షా, కానీ ప్రభుత్వం తప్పనిసరిగా చూసుకోవలసిందేమంటే ఆ పెరుగుతున్న సంపద ఏదో కొంతమంది చేతుల్లోనే వుండిపోకూడదు. అ పెరుగుతున్న సంపద అందరికీ డిస్ట్రిబ్యూట్ అయ్యేట్లు చూడాలి. సమాజంలో అట్టడుగున వున్న వారికి, దళితులకు, బలహీన వర్గాలకు సంబంధించిన వారికి, మైనారిటీ వర్గాలకు సంబంధించిన వారికి, బీదవారికి ప్రతి ఒక్కరికీ కూడా ఏదోఒకవిధంగా పెరిగిన సంపద అంటే పెరిగిన జాతీయ సంపద గాని, పెరిగిన రాష్ట్ర సంపదగాని, కొంతమంది చేతుల్లో నిలబడిపోకుండా, అది సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేలా చూడవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది. ప్రభుత్వాలు తప్పనిసరిగా వీటిని గురించి ఆలోచన చేయలేకపోతే చాలా తప్పు అవుతుంది. ఆ విధంగా పెరుగుతున్నాయి కాబట్టే, ఈ రాష్ట్రానికి సంబంధించి సొంత వనరులు 2003-2004 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న చివరి సంవత్సరంలో 28 వేల కోట్ల రూపాయలు వుంటే, ఈ సంవత్సరం అంటే జరుగుతున్న సంవత్సరం 2007-2008 వ సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన సొంత వనరులు 56 వేల కోట్ల రూపాయలు అయ్యింది. సరిగ్గా రెట్టింపు అయ్యింది. అధ్యక్షా, ఈ 4 సంవత్సరాలలోనే ప్రతిసంవత్సరం రాష్ట్రానికి సంబంధించిన సొంత వనరులు 22 శాతం పెరిగాయి. అంతకుముందు పెరుగుదల కంటే కూడా చాలా బాగా పెరిగింది. అసలు, ఈ సంవత్సరమైతే ముందు 54 వేల కోట్ల రూపాయలు వస్తాయని అనుకున్నాము కాని, బడ్జెట్ ఎస్టిమేట్‌లో 54 వేల కోట్ల రూపాయలే అనుకున్నాము గాని, తీరా సంవత్సరం ఆఖరుకి వచ్చేసరికి రు. 56,126 కోట్లు వచ్చే పరిస్థితి కనబడుతుంది. అంటే అనుకున్న దానికంటే కూడా రాష్ట్రానికి అధికంగా ఆదాయాలు వస్తున్నాయి.

ఉ.10.50

అధ్యక్షా, ఇక్కడ ఒకటి గమనించాలి. అనుకున్న దానికంటే రాష్ట్రానికి ఆదాయాలు ఎక్కువగా వస్తున్నాయి కాబట్టి అనుకున్న దానికంటే రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి ఎక్కువ ఖర్చు పెట్టగలుగుతున్నాం. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలలో రెవెన్యూ 12.21 శాతం ఉంది . గడచిన మూడు, నాలుగు సంవత్సరాల కాలంలో రెవెన్యూ 22 శాతానికి పెరిగింది .

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి (అద్దంకి): అన్నీ మా పరిపాలనా సమయంలోనే మొదలయ్యాయి. చర్చకు రండి మాట్లాడదాం .

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి: మాట్లాడదాం, నో ప్రాబ్లెమ్. బలరాం, ప్రజాస్వామ్యంలో చర్చలు చాలా చాలా అవసరం. మాకు మంచిదనుకున్నది మేము స్పీకరు ద్వారా, సభ ద్వారా ప్రజల ముందు మాట్లాడతాం . మీరు మంచిదనుకున్నది మీరు కూడా సభ ద్వారా మాట్లాడండి. ఎవరు మాట్లాడింది కరెక్ట్ అనేది అల్టిమేట్‌గా ప్రజలు నిర్ణయిస్తారు. ఎవరి పరిపాలనా సమయంలోవారి జీవన స్థితిగతులు బాగుపడ్డాయి? ఎవరి పరిపాలనలో అభివృద్ధి జరిగింది అనే విషయాలు ప్రజలు తప్పకుండా చూస్తారు బలరాం . ఎవరి సమయంలో గుండ్లకమ్మ కట్టారు ఎవరు అధికారంలో ఉన్నప్పుడు రామ తీర్థ సాగర్ ప్రాజెక్టు కట్టారు అనే విషయాలు కూడా ప్రజలు తప్పకుండా చూస్తారు.

శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి : మేము చర్చకు సిద్ధం. అంతా గమనిస్తూనే ఉన్నారు. ఎవరి హయాంలో ఏమి జరిగిందో.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి : తొందర పడకు బలరాం. తెలుగు దేశం పార్టీఅధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలు కూడా మీ జిల్లాలో, మీ అసెంబ్లీ నియోజక వర్గంలో గుండ్లకమ్మ అనే ప్రాజెక్ట్ కట్టాలనే ఆలోచన చేశారా?

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి : ఛాలెంజ్ చేస్తున్నాను. ఎవరి హయాంలో ఈ ప్రాజెక్టు తెచ్చారో మాట్లాడదాం రండి.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి : ఏమిటీ ఛాలెంజ్‌లు? ఎందుకీ ఛాలెంజ్‌లు ? చాడా వెంకటరెడ్డిగారో, నోముల నర్సింహయ్యగారో మాట్లాడితే అర్థం ఉంది ఎందుకంటే వారెప్పుడూ అధికారంలో లేరు కాబట్టి. మీరు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క ఎర్ర నీగాని ప్రాజెక్టులపైన ఖర్చు పెట్టలేదు. ఎందుకు మాట్లాడతారు మీరు.

(టి.డి.పి. సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి : గుండ్లకమ్మ మా హయాంలో చేశాము. నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డిః నేను మాట్లాడిన తరువాత పూర్తిగా మీకు అవకాశం ఉంటుంది. ఇవాళ మాట్లాడవచ్చు, మళ్లా బడ్జెట్ లో అవకాశం ఉంటుంది . అన్ని రకాలుగా మాట్లాడవచ్చు.

MR.SPEAKER: Yes, Balaram garu, please sit down.

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి ః గుండ్లకమ్మ ప్రాజెక్టు గురించి నేను చెప్పింది అబద్ధమైతే నేను నా పదవికి రాజీనామా ఇచ్చి పోతాను. ఛాలెంజ్ చేస్తున్నాను. చర్చకు రండి, మాట్లాడదాం . ఎవరి హయాంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు వచ్చింది? Sir, he is telling lies.

(టి.డి.పి. సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

MR.SPEAKER : All of you please sit down.

(INTERRUPTIONS)

బలరాంగారు, దయాకర్‌గారు దయచేసి కూర్చోండి. Please go back to your seats. Krishna Reddy Garu, all of you, please be seated. You first be seated. All of you sit down. I request all the Members to sit.

SRI P.KESHAV: Give us mike.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఒక్క నిముషం కూర్చుంటే కదా నేను ఏమైనా చెప్పేది. How can you dictate like that? Please sit down. All of you please sit down. Balram Garu, please be seated. ఈ మోషన్ ఆఫ్ థాంక్స్ పైన ఇప్పుడే ముఖ్యమంత్రిగారు రిప్లై మొదలు పెట్టారు. I will set the records straight. My advice to all the Members is to please avoid interruptions. సబ్జెక్ట్ అంతా డీవియేట్ అవుతుంది. He needs some time. Whoever wants any clarification, they will be given an opportunity. But this way, if you try to interrrupt, it is not good. Let us not get into that. Now the focus is on the Motion of Thanks to Governor's Address. Reply by the Chief Minister. Now we have to go in that direction only. This is not proper. వారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాము. you will be given an opportunity. Now, it will not be given. On clarifications only. Nothing more than that. Please sit down. Leader of the House is replying to the Motion of Thanks. Let him complete first. After that, whoever wants clarifications, I will give you an opportunity. You please sit down. Let the Chief Minister complete his reply. You will be given an opportunity. Yes, please sit down. I am requesting all the Members to kindly be seated. This is not the way.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి ః అధ్యక్షా, ఈ నాలుగు సంవత్సరాలలోనే రాష్ట్రానికి సంబంధించిన స్వంత ఆదాయం రు. 28 వేల కోట్ల నుంచి రు. 56 వేల కోట్లు కావడానికి కారణం .....

శ్రీ కె. అచ్చన్నాయుడుః టాక్స్‌లు పెంచారు.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి ః లేదు, ఒక్క టాక్స్ కూడా పెంచలేదు. ఒక్క టాక్స్ కూడా పెంచకుండా

ఉ.11.00

(అంతరాయం)

MR.SPEAKER: Enough is enough. Please leave it here.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా సభా నాయకుడు, ముఖ్యమంత్రిగారు డిబేట్‌కు రిప్లయి చెప్పేటప్పుడు మీకు అభ్యంతరకరమైన మాటలుంటే నోట్ చేసుకోండి. ఆయన స్పీచ్ అయిపోయిన తరువాత మీరు క్లారిఫికేషన్ అడగండి. లేకపోతే కాంట్రాడిక్టు చేయండి. అంతేకాని ఎవరు మాట్లాడినా, ఒక సామాన్య సభ్యుడు మాట్లాడినా రనింగ్ కామెంటరీ చేయడం మర్యాద కాదు. 13వ తారీఖున ప్రారంభమై ఇవ్వాల్టికి సాగుతూవుంటే, ఇవాళ ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేదానికి ప్రయత్నం చేస్తావుంటే ఇలా రన్నింగ్ కామెంటరీ చేయడం మన స్థాయిని, మన గౌరవాన్ని పెంచుతుందా అనేది ఒకసారి ఆలోచించుకోండి. సభ అందరికి ముఖ్యంగా మా వాళ్లకి, కాని ఎక్కడ నుంచి వస్తుందో సౌండు దయచేసి వినండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, గడచిన 4 సంవత్సరాలలో పన్నులు పెంచకుండానే ఆదాయం పెరిగింది. దీనికి కారణం పన్నులు పెంచకపోవడమే కాదు కరెంటు చార్జీలు, ఇండష్ట్రియల్ పవర్ టారిఫ్ తగ్గించిన ఘనత మా ప్రభుత్వానికి వుంది. రిజిస్ట్రేషన్ ఫీజులు తగ్గించిన ఘనత మా ప్రభుత్వానికి వుంది. భూములు ధరలు పెంచారు అన్నారు. భూములు ధరలు ఇప్పటికైనా కూడా ఏ ఒక్కరైనా చెప్పగల్గుతారా? నిజంగా మార్కెట్ రేటు కంటే ఏ ఒక్కచోట అయినా 70,75 శాతం కంటే లేదు. నిజంగా భూములు మార్కెట్ వ్యాల్యూ అక్కడ 100 రూపాయలు వుంటే రిజిస్ట్రేషన్ ఆఫీసులో వ్యాల్యు 70,75 శాతం మటుకే వుంది. ఇది కాదని ఏ ఒక్క చోట అయినా ఏ ఒక్కరైనా ఒక స్పెసిఫిక్‌గా ఎగ్జాంపులు నాకు చెప్పండి. I will again re-look into it. ఆ విధంగా పెరిగిన భూముల ధరకు అనుగుణంగా పిరియాడికల్ రివిజన్సు వుంటాయి. కాని మీరు చూడాల్సింది రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గిందా లేదా అనే విషయాన్ని చూడండి, వందల కోట్లరూపాయలు సేల్సు ట్యాక్సి తగ్గించాము. పెరగడానికి కారణం ఏమంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న ఆ 9 సంవత్సరాలలో సగటు వార్షిక అభివృద్ధి రేటు 5.79 శాతం వుంటే మేము అధికారంలోకి వచ్చి ఈ సంవత్సరంతో కలిపి 4 సంవత్సరాలలో వార్షిక అభివృద్ధి రేటు 8.8 శాతం వుంది. అంటే 3 శాతం ఎక్కువ. ఎవరైనా అనవచ్చు 3 శాతమే కదా అని, ఈ 3 శాతం అన్నది ఎంత ఇంపార్టెంటు విషయాన్ని కొంత చెప్పాల్సివుంది నేను. ఈ సంవత్సరం అయితే వార్షిక వృద్ధి రేటు 10.37 శాతం అనుకుంటున్నాము. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి స్టాటిస్టిక్ ఆర్గనైజేషన్ ఇస్తున్న ప్రాథమిక సూచనల మేరకు 10.37 శాతం ఈసంవత్సరం వార్షిక పెరుగుదల రేటుఅన్నారు. దేశానికి సంబంధించి పెరుగుదల 8.7 శాతం వస్తావుంటే అంత కం టే మన రాష్ట్రానికి సంబంధించి వార్షిక పెరుగుదల రేటు 1.6 ఎక్కువగా ఉండేటట్లు కనపడుతుంది. ఇంకా ఫైనల్ ఫిగర్ కాదు, మార్చి ఎండింగ్ కావాలి మళ్లీ ఫైనల్ ఫిగర్ రావాలంటే 5,6 నెలలు పడుతుంది. నేను చెప్పదల్చుకుంటే ఏమంటే 10.37 శాతం అన్నది ప్రిలిమనరీ ఎస్టిమేట్సు కాని ఫైనల్‌ఫిగర్ వచ్చేసరికి 11.5 శాతమో 12 శాతానికి పోయినా నేను ఆశ్చర్యపడను. ఈ సంవత్సరం నిజంగా పోయిన సంవత్సరం కంటే అంత మంచి అభివృద్ధి వుంది. ఇంతకుముందు గడచిన కొన్ని సంవత్సరాలు వరుసుగా చూసినా కూడా ప్రతి సంవత్సరం అడ్వాన్సుడు ఎస్టిమేట్సు ప్రిలిమనరీ ఎస్టిమేట్సు కంటే ఫైనల్ ఫిగర్సు ఆఫ్ గ్రోత్ రేటు ఎక్కువగానే వుంటుంది. నా దగ్గర గడిచిన 8 సంవత్సరలుగా ఫిగర్సు ఉన్నాయి. 2000-01 సంవత్సరంలో అడ్వాన్సుడు ఎస్టిమేట్సు 5.15 శాతం అన్నారు. ఫైనల్ ఫిగర్ వచ్చేసరికి 7.94 శాతం అన్నారు. ఆ తరువాత సంవత్సరం అడ్వాన్సుడు ఎస్టిమేట్సు 3.79 శాతం అన్నారు. ఫైనల్ ఫిగర్ వచ్చేసరికి 4.30 శాతం . ఆ తరువాత సంవత్సరం అడ్వా న్సుడు ఎస్టిమేట్సు 2.43 శాతం అన్నారు ఫైనల్ ఫిగర్ వచ్చేసరికి 3.26 శాతం వచ్చింది. (తెలుగుదేశం పార్టి సభ్యులను ఉద్దేశించి)

మీ పరిపాలన అంతా అదే. 2003-04లో 7.08 శాతం అడ్వాన్సుడు ఎస్టిమేట్సు ఫైనల్ ఫిగర్ వచ్చేసరికి 9.27 శాతం వచ్చింది. 2004-05లో 4.96 శాతం అన్నారు, ఫైనల్ ఫిగర్ వచ్చేసరికి 6.96 శాతం వచ్చింది. 2005-06లో 7.55 శాతం అడ్వాన్సుడు ఎస్టిమేట్సు , ఫైనల్ ఫిగర్ వచ్చేసరికి 8.72 శాతం వ చ్చింది. 2006-07లో7.15 శాతం అడ్వాన్సుడు ఎస్టిమేట్సు వుంటే ఫైనల్ ఫిగర్ వచ్చేసరికి8.87 శాతం వచ్చింది. అట్లాగే ఈసంవత్సరం అడ్వాన్సుడు ఎస్టిమేట్సు 10.37 శాతం అంటున్నారు ఫైనల్ ఫిగర్ వచ్చేసరికి 11.5 శాతం, 12 శాతం వచ్చినా ఆశ్చర్యపడనక్కరలేదు. ఆల్ ఇండియా ఫిగర్సు కూడా కంపేర్ చేయడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. ఒక్క గ్రోత్ రేటు అన్నది ఒక్క ఇండివిడ్యువల్ సంవత్సరానికి తీసుకోరు. ఫలానా ప్లాన్ పిరియడ్‌కి అంటే 8 వ ప్లాన్, 9వ ప్లాన్, 10వ ప్లాన్ పిరియడ్‌కి తీసుకుంటారు. లేదు ఫలానా వాళ్ల పరిపాలన 9 సంవత్సరాల టిడిపి పరిపాలన, 4 సంవత్సరాల కాంగ్రేస్ పరిపాలన అనే పద్దతిలో తీసుకుంటారు. ఎక్స్‌క్లూజివ్‌గా ఏదన్నా ఒక్క సంవత్సరం అని చెప్పి అంటే ఆ సంవత్సరం ఫిగర్సు dubious గా ఉండవచ్చు, నాకు బాగా గుర్తు ఇంతకుముందు రామకృష్ణుడుగారు ఇక్కడ సీట్లో కూర్చొని సమాధానం చెప్పారు. 2003-04కు 9.27 శాతం గ్రోట్ రేటు వచ్చిందని చాల గొప్పగా ఇదే హౌస్‌లో చెప్పారు. కాని విషయం ఏమంటే అంతకు ముందు సంవత్సరం 3.26 శాతం వచ్చింది అంతకుముందు సంవత్సరం 4.26 శాతం వచ్చింది. ఆ మూడు సంవత్సరాలలోసగటు తీసుకుంటే 5.58 శాతం యావరేజిన గ్రోత్ రేటు వచ్చింది. 1998-99లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు 12.17 శాతం గ్రోత్ రేటు వచ్చింది. కాని అంతకుముందు సంవత్సరం మైనస్ 1.73 శాతం వచ్చింది. అంటే 2 సంవత్సరాలు కలిపితే 12.17 నుంచి 1.73 తీసివేస్తే 10.44 డివైడ్ బై 2 అయితే 5.22 శాతం ఆ రెండు సంవత్సరాలకు సంబంధించి సగటు గ్రోత్ రేటు. అట్లాగే అధికారంలోవున్న 1994-95 నుంచి 2003-04 వరకు 10 సంవత్సరాలు, చంద్రబాబునాయుడుగారి పిరియడ్ అంతకుముందు రామారావుగారి పిరియడ్ కలిపి తీసుకుంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 1994 ఏప్రియల్ నుంచి 2004 మార్చి వరకు ఆ 10 సంవత్సరాలు సగటు వృద్ధి రేటు రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి 5.85 శాతం వుంది అదే సమయంలో దేశానికి సంబంధించి అభివృద్ధి రేటు 6.13 శాతం వుంది దయచేసి గమనించవలిసిందిగా కోరుతున్నాను.

ఉ.11.10

అధ్యక్షా, ఇది ఏదో మా గొప్ప పని వల్ల, మా పరిపాలన వల్ల, మేము ఆరంభించిన కార్యక్రమాల వల్ల, అంటున్నారు. ఆంధ్ర ప్రదేశ్ అప్పుడు ఎంత పెరిగింది? అప్పుడు పెరగడమే కాదు అధ్యక్షా, మేము ఆ రోజు ఆరంభించిన విషయాల వల్లనే, కార్యక్రమాల వల్లనే, ఈ రోజైనా ఇప్పుడు పెరుగుతుందని కొందరు అంటారు అధ్యక్షా. మరి ఆ రోజు వాళ్లు ఆరంభించినవి అంత గొప్పవి అయితే మిగిలిన దేశం అంతా పెరుగుదల రేటు కంటే కూడా మనం ఎందుకు తక్కువగా వున్నాము ఆ రోజున? సరే, అధ్యక్షా, ఎవరైనా కూడా గవర్నమెంట్‌లోకి వచ్చినప్పుడు మొదటి సంవత్సరానికి సంబంధించిన పెరుగుదల జనరల్‌గా వాళ్ల అకౌంటులో వేయకూడదు. కాని, రెండవ సంవత్సరము నుంచి వాళ్ల అకౌంటులోకి వేయాల్సి వస్తోంది. ఆ విధంగా మేము అధికారములోకి వచ్చి ఇప్పటికి నాలుగు సంవత్సరాలు అయింది. మొదటి సంవత్సరానికి సంబంధించిన పెరుగుదల రేటు మా అకౌంట్‌లో ఎంత వేయాలి వారి అకౌంట్‌లో ఎంత వేయాలి అనేది మీ విజ్ఞతకు వదలి పెడుతున్నాను. పోనీ అది కూడా మా అకౌంట్‌లోకి వేసుకున్నా కూడా 2003, 2004, 2005వ సంవత్సరం, మేము అధికారములోకి వచ్చిన మొదటి సంవత్సరములో ఈ రాష్ట్రానికి సంబంధించిన పెరుగుదల రేటు 6.96 శాతం. రెండవ సంవత్సరానికి సంబంధించిన పెరుగుదల రేటు 8.72 శాతం. మూడవ సంవత్సరానికి సంబంధించిన పెరుగుదల రేటు 8.87 శాతం. ఈ సంవత్సరానికి సంబంధించిన పెరుగుదల రేటు 10.37

శాతం. ఈ నాలుగు సంవత్సరాలకు సంబంధించిన పెరుగుదల రేటు యావరేజ్ తీసుకుంటే 8.73 శాతం. లేదు మొదటి సంవత్సరానికి సంబంధించిన లెక్క ఏది వుందో వారికే వదలి వేసి, ఈ మూడు సంవత్సరాలకు సంబంధించిన పెరుగుదల రేటు తీసుకుంటే 9.32 శాతం. ఇది భారత దేశానికి సంబంధించిన పెరుగుదల రేటుతో పోల్చుకుంటే, ఈ నాలుగు సంవత్సరాలకు సంబంధించిన పెరుగుదల రేటు యావరేజ్‌గా తీసుకుంటే 8.80 శాతం. భారత దేశానికి సంబంధించిన సగటు పెరుగుదల రేటు, ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిన పెరుగుదల రేటు 8.73 శాతం. భారత దేశానికి సంబంధించిన సగటు పెరుగుదల రేటుకు, దాదాపు సమానముగా వచ్చాము. భారత దేశానికి సంబంధించిన సగటు పెరుగుదల రేటు 8.8 శాతం. మన ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి పెరుగుదల రేటు 8.73 శాతం. అంటే సగటు పెరుగుదల రేటు 0.07 శాతం వరకు తక్కువ అన్న మాట. అంతకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారములో వున్న తొమ్మిది సంవత్సరాలకు ఎంత తక్కువ అంటే 6.13 నుంచి 5.85. అంటే అప్పుడు దాదాపు 0.28 తక్కువ అధ్యక్షా. ఈ నాలుగు సంవత్సరాలలో దాని 0.07కి వచ్చాము. మరి ఈ ఒక సంవత్సరానికి తీసుకుంటే దేశ సగటు కంటే చాలా బాగున్నాము. ఇంకా కూడా సగటు పెరుగుదల రేటు పెరగడానికి అవకాశము వుంది. ఆ విధంగా పెరిగే పరిస్థితులు వాస్తవంగా రాష్ట్రంలో కనిపిస్తుంటే, తేట తెల్లంగా కళ్లకు కనపడునట్లు ప్రధానమైన దిన పత్రికలు అధ్యక్షా, అది ఏమీ ఖర్మో గాని, నేను అయితే బాగా రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి వుండీ, రైతాంగాన్ని సంతోష పెట్టే ప్రయత్నాలు చేసున్నాము. రైతాంగం బాగానే సంతోషంగా వున్నారు. రైతు కూలీలకు యన్.ఆర్.ఈ.జి.యస్., వంటి మంచి కార్యక్రమాలు అమలు అయి హౌజింగులో, పెన్షన్‌లో, ఆరోగ్య శ్రీ లో, పావలా వడ్డీలు ఇవన్నియు కూడా అమలు అయి వారందరూ కూడా సంతోషంగానే వున్నారు. కాని, ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన ప్రతిపక్ష పార్టీని గాని, వారికి మద్దతు పలుకే వార్తా పత్రికలను గాని సంతోష పెట్టడం నా చేత కావడం లేదు. వారికి మద్దతు పలికే వార్తా పత్రికలలో ఎంత తప్పుడు వార్తలు వ్రాస్తారంటే, ఈ రోజు కూడా మొదటి పేజీలో , నిన్న, మొన్న కూడా మొదటి పేజీలో ఇదే పత్రికలో చూశా, సంక్షేమంలో యు.పి., ప్రభుత్వం కంటే మనం తక్కువ అంటూ, అధ్యక్షా, ఈ రోజు అంకెల రంకెలని జాతీయ స్థాయితో పోలిస్తే, వృద్ధి రేటు, తలసరి ఆదాయం కంటే రెండు తక్కువే. అయిన అంతా బాగుందన్న ఆర్థిక సర్వే అధ్యక్షా, ఇది వృద్ది రేటు అని ఒక గ్రాఫ్ వేస్తాడు. నేను చెప్పినట్లు అంతకు ముందు తొమ్మిది సంవత్సరాల పాటు తెలుగు దేశం పార్టీకి సంబంధించిన పరిపాలనకు గ్రాఫ్ వేసి వుంటే చాలా మంచిది. కాని వేయరు. తెలుగు దేశం పార్టీకి సంబంధించిన 2003వ, 2004వ చివరి సంవత్సరమునకు సంబంధించిన గ్రాఫ్ వేస్తాడు. ఆ సంవత్సరం రాష్ట్రానికి సంబంధించిన వృద్ధి రేటు 9.27 అని వేస్తాడు. అంతకంటే ముందు సంవత్సరానికి సంబంధించి 3.27 అని వేయడు. ఆ వృద్ధి రేటు 9.27 అని వేసి తెలుగు దేశం పార్టీకి సంబంధించిన అధికారములో చివరి సంవత్సరములో వున్న 9.27 అని గ్రాఫ్ వేస్తాడు. కాంగ్రెసు పార్టీ అధికారములోకి వచ్చిన తర్వాత 6.96 అని 8.72 ఒక ఈ సంవత్సరానికి 10.37 వచ్చిందని రాసుకుంటు వస్తారు. తలసరి ఆదాయాల గురించి కూడా ఏదో ఒక విధంగా మసి పూసి మారేడు కాయ చేయాలి. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, అభివృద్ధికి సంబంధించిన credibility కాంగ్రెస్ పార్టీకి రాకూడదనే భావన మీది. ఇటువంటి పత్రికలు హై కోర్టులో, సుప్రీం కోర్టులో అఫిడవిట్ వేసిన నేను అర్థము చేసుకోగలుగుతా. ఏమిటీ, కాంగ్రెస్ పార్టీని ఓడించడము, తెలుగు దేశం పార్టీని అధికారములోకి తీసుకుని రావడం. ఇందులో మేము చాలా ప్రధానమైన పాత్ర వహించామని వ్రాసినా, హై కోర్టులో అఫిడవిట్ వేసినా, నాకు అభ్యంతరం లేదు. ప్రజలకు ఇంత తప్పుడు సమాచారాలు మాత్రము ఇవ్వవద్దని నేను కోరుతున్నాను.

(INTERRUPTIONS)

MR. SPEAKER :Atchannaidu garu, please sit down

డా. వైఎస్. రాజ శేఖర రెడ్డిః అధ్యక్షా, I will go through the Reserve Bank documents. State Finances, Study of budget 2007-2008: జనరల్‌గా plan expenditure is supposed to be the important parameter for the over all development of the State. Plan expenditure అంటే అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక. ప్రణాళికకు సంబంధించిన ఖర్చు అంటే అది అభివృద్ధికి అద్దం పడుతుంది. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కానివ్వండి లేక మానవ వనరుల అభివృద్ధి సూచికలకు సంబంధించిన పెరుగుదలకు పెడుతున్న ఖర్చు, ఏదో నేరుగా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కాని, రోడ్లు గాని, బిల్డింగ్‌లు ఇటువంటివి అన్ని కూడా ప్లాన్‌లో జనరల్‌గా రెఫ్లెక్ట్ అవుతాయి. ఆంధ్ర ప్రదేశ్ విషయానికి వస్తే, 2007-2008వ సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.32,973 కోట్లు. మన రాష్ట్రానికి సంబంధించిన ప్లాన్.

**ఉ.11.20**

2007–2008 బడ్జెట్ ప్రకారం చూస్తే మన రాష్ట్రానికి సంబంధించిన ప్లాన్ బడ్జెట్ 32,973 కోట్లు. మనకు దగ్గర దగ్గరలో ఉన్న రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ 30,777 కోట్లు. మన రాష్ట్ర జనాభా 8.2 కోట్లు, ఉత్తర ప్రదేశ్ జనాభా 16.44 కోట్లు. మన కంటే రెట్టింపు జనాభా ఉన్న ఉత్తర ప్రదేశ్ ప్లాన్ మన కంటే తక్కువ ఉంది. మహారాష్ట్ర లో దేశానికి సంబంధించిన సంపద అంతా అక్కడే ఉంది. పెద్ద, పెద్ద పారిశ్రామిక వేత్తలు అక్కడే ఉన్నారు. ఆదాయపు పన్ను ఒక్క ముంబై నగరం నుండే 40 శాతం నుండి 45 శాతం వరకు ఆదాయము వస్తుంది. అటువంటి మహారాష్ట్ర బడ్జెట్ ప్లాన్ 20,777 కోట్లు. మహారాష్ట్ర జనాభా 10.50 కోట్లు. ముఖ్యమైన రాష్ట్రాల్లో గుజరాత్ 14,409 కోట్లు, కర్నాటక 17,256 కోట్లు, తమిళ నాడు 16,522 కోట్లు, వెస్ట్ బెంగాల్ 10,953 కోట్లు.

ఒక్కొక్క మనిషి పైన ఎంత ఖర్చు అవుతుందనే విషయానికి వస్తే మన రాష్ట్రానికి సంబంధించిన ఒక్కొక మనిషి పైన రూ. 4,327. తరువాత స్థానములో ఉన్నది కర్నాటక రూ.3,228, గుజరాత్ రూ.2,848, తమిళనాడు రూ.2,648, మహారాష్ట్ర రూ. 2,146, ఉత్తర ప్రదేశ్ రు.1,853, వెస్ట్ బెంగాల్ రు. 1,367. అదే విధంగా ప్రభుత్వాలు ప్లాన్‌కి సంబంధించి ఎంత ఎక్కువగా ఖర్చు పెట్టగలిగితే అందులో మూడు నుంచి నాలుగు వంతులు ప్రైవేట్ ఇన్‌వెస్ట్‌మెంట్లు కూడా వస్తాయి. పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ చాలా అవసరం . ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి సంవత్సరం నుంచి పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ పైన దృష్టి పెట్టగలిగింది. గడచిన రెండు సంవత్సరాలుగా కూడా ఎక్కువ ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టగలిగాం. ఆదాయాలు కూడా పెంచుకోగలిగాం. గవర్నమెంట్ ఎక్స్‌పెండిచర్ ఎక్కువగా వచ్చే సరికి, ప్రైవేట్ ఎక్స్‌పెండిచర్ కూడా బాగా వస్తోంది. ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందడానికి అవకాశం వస్తోంది. ప్లాన్ మాత్రమే కాకుండా డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ చూస్తే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానములో ఉంది. ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ రూ.53,923కోట్లు, మహారాష్ట్ర డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ రూ.48,813 కోట్లు. డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ మొదటి స్థానములో రూ. 7,078, రెండవ స్థానములో కర్నాటక రూ.6,382 . డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ లో కొంత కాపిటల్ ఎక్స్‌పెండిచర్, కొంత సోషల్ ఎక్స్‌పెండిచర్ ఉంటుంది. కాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో కూడా మన రాష్ట్రం మొదటి స్థానములో ఉంది. ఆంధ్రప్రదేశ్ కాపిటల్ ఎక్స్‌పెండిచర్ 23,214 కోట్లు, ఉత్తర ప్రదేశ్ 21,540 కోట్లు. పర్ కాపిటా తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ రూ.3,046, తరువాత స్థానము గుజరాత్ 2,059. సోషల్ సెక్టర్ ఎక్స్‌పెండిచర్ ఆంధ్రప్రదేశ్ రూ.28,247 కోట్లు, మహారాష్ట్ర 31,307 కోట్లు, ఉత్తరప్రదేశ్ 31,643 కోట్లు. సోషల్ సెక్టార్‌లో మనరాష్ట్రం కంటే మహారాష్ట్ర , ఉత్తరప్రదేశ్ కొంచెం ఎక్కువగా

ఉన్నాయి. వారి కంటే మూడు వేల కోట్ల రూపాయలు మనము తక్కువ. కాని పర్ కాపిటా విషయానికి వస్తే మన రాష్ట్రము మొదటి స్థానములో రూ.3,777, కర్నాటక రూ.3,641, తమిళనాడు రూ.3,401, మహారాష్ట్ర రూ. 3,234, వెస్ట్ బెంగాల్ రూ.2,048, ఉత్తరప్రదేశ్ రూ. 1,905. అటువంటి ఉత్తరప్రదేశ్ బాగా చేస్తోందని ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రముఖ దిన పత్రిక మూడు రోజుల క్రితం బ్యానర్ హెడ్‌లైన్‌లో వేసింది. బడ్జెట్ వ చ్చేసరికి విపరీతంగా అప్పులు పెరిగిపోతున్నాయని వార్తాపత్రికలలో ప్రకటిస్తున్నారు. అప్పుల విషయంలో మన రాష్ట్రానికి సంబంధించిన అప్పులు 1,19,925 కోట్లు ఉన్నాయి. మన రాష్ట్రం కంటే అప్పులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం రూ. 1,75,090కోట్లు, పశ్చిమ బెంగాల్ రూ. 1,34,786 కోట్లు.

ఇక పర్‌క్యాపిటా లయబిలిటీస్ పరీక్షిస్తే గుజరాత్ ప్రభుత్వము రూ. 18,499 కోట్లు, మహారాష్ట్ర రూ.18,088, కేరళ రూ.19,485 కోట్లు, వెస్ట్ బెంగాల్ రూ. 16,827 కోట్లు. మన రాష్ట్రము గుజరాత్, మహారాష్ట్ర, కేరళ, వెస్ట్‌బెంగాల్ కంటే తక్కువ. మన కన్నా తక్కువగా ఉన్న రాష్ట్రాలు కర్నాటక, తమిళనాడు. అప్పులు తీసుకున్నా వీలున్నంత వరకు తక్కువ వడ్డీ రేటుతో తీసుకున్న ఘనత మనదే.

అధ్యక్షా, వడ్డీ చెల్లింపుల విషయంలో ప్రతి సంవత్సరం చెల్లించవలసిన వడ్డీ రూ. 8,629 కోట్లు.

**ఉ.11.30**

అట్లాగే ప్రతి సంవత్సరం మహరాష్ట్ర వడ్డీ చెల్లించవలసింది రూ. 12,114 కోట్లు. వెస్ట్ బెంగాల్ ప్రతి సంవత్సరం చెల్లించవలసిన వడ్డీ రూ. 11,485 కోట్లు. ఇక per capita income విషయానికి వస్తే, మనమేమో ఒక్కొక్కరిపైన సంవత్సరానికి, వాళ్లకు వచ్చే ఆదాయాన్ని per capita income అంటున్నాము, ఈ సంవత్సరం మన per capita income దాదాపు 30, 34 వేల రూపాయలు. అందులో వడ్డీగా మన రాష్ట్రం చెల్లిస్తున్నది రూ. 657 లు అయితే, గుజరాత్ రాష్ట్రం పర్ క్యాపిటా వడ్డీ చెల్లిస్తున్నది రూ. 1494 లు, మహారాష్ట్రం రూ. 1145 లు, వెస్ట్ బెంగాల్ రూ. 1377 లు. అంటే దీంట్లో కూడా మనం ఎంత బాగా ఉన్నామనే విషయం గమనించాలి.

అదే విధంగా own tax revenues మన రాష్ట్రానికి సంబంధించి రూ. 31,399 కోట్లు అయితే, మన దగ్గరగా ఉన్న రాష్ట్రాలను చూస్తే, గుజరాత్‌లో రూ. 20,868 కోట్లు, కర్ణాటకలో రూ. 26,691 కోట్లు, మధ్య ప్రదేశ్‌లో రూ. 11,717 కోట్లు, బీహార్‌లో రూ. 4970 కోట్లు, తమిళనాడులో రూ. 30,988 కోట్లు, ఉత్తర ప్రదేశ్‌లో రూ. 27,802 కోట్లు, పశ్చిమ బెంగాల్‌లో రూ. 14,255 కోట్లు. ఈ విధంగా ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే, మన కంటే అదనంగా రాష్ట్రానికి సంబంధించి స్వంత ఆదాయం వస్తున్న రాష్ట్రం 45 వేల కోట్ల రూ.లతో మహరాష్ట్ర ప్రథమ స్థానంలో ఉంటే, దాని తర్వాతి స్థానం మన రాష్ట్రానిది, ఆ తర్వాత స్థానం తమిళనాడు రాష్ట్రానిది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఆదాయ వనరుల్లో గాని.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

గడిచిన నాలుగు సంవత్సరాల్లో ఆర్థిక పరిస్థితుల యొక్క నిర్వహణలో మనం ఏ ఒక్క ఇతర రాష్ట్రానికి తీసిపోవడం లేదు. On the other hand, we are better than every individual States. I specially congratulate my Finance Minister, రోశయ్యగారు తనకు ఉన్న అపార అనుభవాన్ని బాగా జోడించి, క్రోడీకరించి అంతకు ముందు ఉన్న stagnation level నుండి మళ్లీ ప్రగతి పథం వైపు పెట్టడానికి

ప్రయత్నిస్తున్నారన్న విషయం తేటతెల్లంగా అర్థమవుతున్నది. ఎవరికైనా అర్థం కాకపోతే నేను చేయగల్గింది ఏమీ లేదు.....

శ్రీ ఇ. దయాకర్ రావు : అవినీతి కూడా పెరిగింది. అది కూడా చెప్పండి.

శ్రీ పి. కేశవ్ : అయిదు రాష్ట్రాలు అందుకే పోయాయి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మా గవర్నమెంట్ గురించి కాగ్ 31 మార్చి, 2007 తేదీ నాటి తన రిపోర్టులోని 30వ నంబరు పేజీలో చేసిన కామెంట్స్‌ను ఒకసారి చదివి వినిపిస్తాను. According to the CAG finding, Page No.30 CAG conclusion Para 1.12, Capital expenditure of 9.904 crores record a growth rate of 35% over previous year. The lion share of capital expenditure was observed by and birth section sector during the current year asserts due by 11,837 crores and liabilities due by 7.140 crores.

(శ్రీ ఇ. దయాకర్‌రావు నుండి అంతరాయం)

ఆస్తులేమో రూ. 11,837 కోట్లు పెరిగాయి, అప్పులేమో రూ. 7140 కోట్లు పెరిగాయి. అప్పులు కంటే ఆస్థులు రూ. 4600 కోట్లు అదనంగా పెరిగాయి. ఏ ఒక్కరికైనా చెవులుండి మేము వినము, కళ్లుండి మేము చూడం అంటే మేము చేయగల్గింది ఏమీ లేదు.......

(శ్రీ ఇ. దయాకర్‌రావు, శ్రీ పి. కేశవ్‌ల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయాకర్‌రావుగారు దయచేసి కూర్చోండి. తర్వాత అడగండి.

Dr. Y.S. Rajasekhara Reddy: Despite better asserts formation during the year 27% of the liabilities have no assert backup due to better management of cash balance the Government did not resort ways and means for successive third years. ఇటువంటి రిపోర్టులు ఉంటే అధ్యక్షా, How can I not congratulate my Finance Minister ?. అధ్యక్షా, ఇందులో ఒక పాయింట్‌ను దయచేసి మళ్లీ గమనించాలి. Despite better asserts formation during the year 27% of the liabilities have no asserts backup. ఈ సంవత్సరానికి బాగా చేసినా, చేయగల్గినా, ఇంకా 27 శాతం అప్పులకు సంబంధించిన assets కు బ్యాకప్ లేదంటున్నారు. దీనికి ఎవరయ్యా కారణం?

(మీరే అని శ్రీ ఇ. దయాకర్‌రావు, శ్రీ పి. కేశవ్‌లు అన్నారు)

ఈ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాల పాటు పరిపాలన చేసిన తెలుగుదేశం పార్టీ తప్ప మరి ఏ ఒక్కరు కారణం కానే కాదని తెలుస్తోంది.

అధ్యక్షా, 31-3-1994 అంటే దాదాపుగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం అనుకుంటా కొంచెం ఇంచుమించుగా. 31-3-1994వ తేదీ నాటికి ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆస్తుల, అప్పుల నిష్పత్తి చూస్తే, 101 ఆస్తులుంటే, 100 అప్పులున్నాయి. అదే విధంగా 31-3-2004వ తేదీన అప్పటికి అధికారంలో ఎవరు ఉన్నారు అధ్యక్షా ఈ పది సంవత్సరాలు? అప్పుడు

ఆస్తుల, అప్పుల నిష్పత్తి 101 : 100 నుండి 63 : 100 కు తగ్గింది. అంటే అప్పులు ఆస్తుల కంటే 33 శాతం ఎక్కువగా ఉన్నాయి. ఆ 33 శాతం అప్పుల్లో గడిచిన మూడు సంవత్సరాల్లో ఒక్క ఆరు శాతం వరకు తగ్గించగలిగాము. నానా కష్టాలు పడి ఆరు శాతం తగ్గించాము. ఇంకా 27 శాతం తగ్గించవలసిన అవసరం ఉంది. మీ పాపాల్ని పూర్తిగా కడిగి వేయలేకుండా ఉన్నాము. మీరు చేసిన 33 శాతం పాపాల్లో ఒక్క ఆరు శాతం కడిగేశాము. ఇంకా మిగిలిన 27 శాతం పాపాల్ని వచ్చే నాలుగేళ్లు, ఆరేళ్లు, పదేళ్లలో కడిగేస్తాం. Don't worry........

(అధికార పక్ష సభ్యులు బల్లల్ని చరిచారు)

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి : నీది నువ్వు కడుక్కో.

శ్రీ పి. కేశవ్ : ప్రజలు కడిగేస్తారు.

శ్రీ ఎన్. దివాకర్ రావు : మిమ్మల్ని (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి ) నామరూపాలు లేకుండా కడిగేస్తారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారికి నా రిక్వెస్టు ఒక్కటే. కాగ్ గురించి కాని, మరొక దాని గురించి కాని, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తర్వాత, వారు తప్పకుండా రేయిజ్ చేయవచ్చు. మన దయాకర్‌రావు కాగ్‌లో చెప్పిన 350 కోట్ల రూ.లు గురించే చెపుతున్నారు. రూ. 350 కోట్లే కాదు, రూ. 2250 కోట్లు ఉన్న దాన్ని కూడా చదివి వినిపిస్తాము. నేనమంటున్నాను అంటే ఒక పద్ధతిలో ........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

దయచేసి, నేను ఒక మాట మనవి చేస్తాను. మీరు మాట్లాడేటప్పుడు మేము సావధానంగా వినాలి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు కొంచెం ఓరిమితో వినండి. నోట్ చేసుకోండి. స్పీకర్‌గారి అనుమతి తీసుకోండి. కాగ్ రిపోర్టు మీద చర్చ చేద్దామంటే, మీ పరిపాలన మీద కాగ్ రిపోర్టులు ఏమి వచ్చాయో, అలాగే మా పరిపాలన మీద ఏమి వచ్చాయో చర్చ పెట్టుకుందాం. మధ్యలో ఎందుకు? ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే రన్నింగ్ కామెంట్రియా? కేశవ్ లాంటి బాగా చదువుకున్న వాడు కూడా రన్నింగ్ కామెంట్రీ చేయడం సబబేనా? ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే, ప్రతి మాటకి. ఎట్లాగండీ ఇది? పద్ధతేనా? సెపరేట్‌గా కాగ్ రిపోర్టుల మీద చర్చ పెట్టుకుందాము. కాగ్ కామెంట్స్ మీద చర్చ పెట్టడానికి మేము రెడీగా ఉన్నాము. టైమ్ ఫిక్స్ చేయండి అధ్యక్షా. అప్పటి వరకు దయచేసి కూర్చోమనండి....

(శ్రీ ఇ. దయాకర్‌రావు నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఎస్ ...దయాకర్‌రావు, కేశవ్ దయచేసి కూర్చోండి. Will you please first sit down? You have to sit down please. It is not a proper way. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, assets and liabilities మీద కాగ్ ఇచ్చిన కామెంట్స్ చదివి వినిపించారు. దానిపైన మీరు ఏదైనా అడగాలంటే, during clarification, AyæþVæü… అడగండి. లేదా ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పినట్లు సెపరేట్ డిస్కషన్ పెట్టుకుందాం. కాని ఈ విధంగా వారు ఒక అంశంపై మాట్లాడేటప్పుడు, మీరు ఇంకొక అంశం మీద చెప్పండి చెప్పండి అనడం it is not good. You will only be disturbing the House.

ఉ.11.40

You too చాలా టైం నుండి అబ్జర్వ్ చేస్తున్నాను . కంటిన్యూ ఈ విధంగా చేస్తే, this is not good ముఖ్యమంత్రిగారి స్పీచ్ తరువాత వాటెవర్ clarification మీకు ఉన్న ఆప్షన్స్ ఏ విధంగా ఉన్నాయనేది నేను చెబుతున్నాను .

శ్రీ పి . కేశవ్ : కండ్లుంటే చూడాలి, చెవులుంటే వినాలి అంటే, మేము హౌస్‌లోనే ఉన్నాము . ఫలానా పేజ్ చూడమని చెప్పాము .

మిస్టర్ స్పీకర్ : కొంచెం ఓపిక పట్టండి . తరువాత మాట్లాడడానికి అవకాశం ఉంటుంది .

శ్రీ డి . నరేంద్రకుమార్ : వాళ్లకు మైక్ ఇస్తారు . రోశయ్యగారికి మైక్ ఇస్తారు . మేము చెవులు మూసుకొని కూర్చోవాలా ?

శ్రీ కె . బలరామకృష్ణమూర్తి : రోశయ్యగారిని గిల్లవద్దని చెప్పండి .

MR.SPEAKER:- Mr.Dayakar Rao Garu will you please first sit down. You have to sit down please. It is not proper. దయచేసి ఒక్క నిముషం వినండి . During clarification our Finance Minister will discuss and we will take up. It is not good. Youwill only be disturbing the house from the last one hour. You continuously discussed. My appeal to you the Hon'ble Chief Minister you want to clarify. This has to be viewed seriously I am advising you, you will be given an opportunity. I am telling to you you can seek clarification. You speak what ever you feel.. Then what can the house do. I am only advising the Hon'ble Members. Now, this is an appeal to all the Members from all the sides. If there is anything you want to clarify ముఖ్యమంత్రిగారు మాట్లాడే సమయంలో if there is anythingelse the లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టరుగారు చెప్పారు . మీకు కూడా తెలుసు . Whatever is there you kindly note down in the clarification. మీకు అవకాశం ఉంటుంది . కానీ మాట్లాడే సమయంలో కంటిన్యూగా ఒక్క నిముషం రెండు నిముషాలు కాదు . It is taken in the spirit. కానీ కంటిన్యూగా ఈ విధంగా డిస్టర్బ్ చేయడం it is not good వారు చెప్పేది వారు చెప్పారు . చెప్పిన తరువాత if anything you see క్లారిఫికేషన్ అడగవచ్చు . After this I am advising the Members I have to conclude the debate today. మళ్లీ మీకు స్టేట్‌మెంట్ కావాలని అన్నారు . రామకృష్ణుడుగారు I have to conclude the debate today. Now, nothing more on that. What is this?

( ప్రధానప్రతిపక్షం నుండి అంతరాయం )

The Leader of the House is well known వారి దగ్గర వున్న సమాచారాన్ని he is bringing to the house. Now, nothing more on that. What is this. దయచేసి సహకరించండి .

( పాలకపక్ష సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER:- What is this? In spite of my appeal if you continue to this then I will try to deliberate this. Mr.Divakar Reddy Garu, yes, it applies to you also ఇంతవరకు చెప్పింది ఏమిటి ? Every Member Mr.Vivekananda Reddy Garu please sit down.

శ్రీ ఎన్ .దివాకర రావు : మీరు నీతిపురుషులా ? మాట్లాడుతున్నారు .

మిస్టర్ స్పీకర్ : దివాకర రావుగారూ, ప్లీజ్ , దయచేసి కూర్చోండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఏది ఏమైనా అన్‌పార్లమెంటరీ, మరొకటి మాట్లాడితే, on two different occasions ఈ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధిని గురించి మాట్లాడితే ఇక్కడ కూర్చుని వినడం కొంచెం కష్టంగా ఉంటే బయటకు వెళ్లి వినండి . బయట టివిలు చక్కగా వున్నాయి . అక్కడ వినడానికి అవకాశం ఉంటుంది . అంతకుముందు రెండు మూడు సార్లు గవర్నరు ప్రసంగానికి జవాబు చెప్పేటప్పుడు వాళ్లు ఉన్నట్లు లేరు . కావాలని బయట ఏదో సమస్యను సృష్టించుకుని వెళ్లారు . అంత బాధ ఎందుకు ? దయకర రావు మనసు మారింది అనుకున్నాను . మీ పద్ధతి ఏమీ బాగాలేదు . మరొకసారి మనవిచేస్తున్నాను . ప్రధాప్రతిపక్షం వారికి ఇష్టం లేకపోతే బయట నుండి వినమనండి కానీ క్లారిఫికేషన్స్‌కు మళ్లీ రావచ్చు .

( ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అభ్యంతరం )

MR.SPEAKER:- Let us complete with the debate and please sit down. We will continue with the debate.

శ్రీ వై . రామకృష్ణుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏమిచెప్పినా వినడానికి సిద్ధంగా వున్నాము . మమ్ములను బయటకు పొమ్మడానికి ఆయన ఎవరు ? మీరు మా రెస్క్యూకు రావాలి సార్ ?

మిస్టర్ స్పీకర్ : నేను మీ రెస్క్యూకు రావాలంటే ultimately, the house should run. The hole house should be rescued with continuos obligations. We have to evolve it. It is not the way.

శ్రీ వై . రామకృష్ణుడు : ముఖ్యమంత్రిగారు బయటకు వెళ్లండి అనడం సబబు కాదు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 4 సంవత్సరాలు కావస్తుంది . రానున్నది ఎలక్షన్స్ సంవత్సరం కాబట్టి ఎన్నికల సంవత్సరంలో గర్జనలు ఉంటాయి, ఏరువాకలు ఉంటాయి . మామూలే . ఉంటాయి, తప్పదు .

( అంతరాయం )

కానీ వెనుకబడిన కులాలకు సంబంధించి నూటికి 50 శాతం జనాభా ఉంటే వారికి బడ్జెట్ కేటాయింపులు 2, 3 శాతం అని 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడుగారు అంటుంటే ఇది భావ్యమా అంటున్నాను . ఇప్పటికి దాదాపు 48 లక్షల మందికి

పెన్షన్లు ఇస్తున్నాము . వచ్చే ఏప్రిల్, మే నెలల నుండి మరొక 15 లక్షల మందికి ఇచ్చి, సుమారు 60, 65 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము . ఈ 5 సంవత్సరాలలో దాదాపు 80 లక్షల మందికి ఇండ్లు కట్టే ప్రక్రియ కోసం వచ్చే మార్చి నాటికి ఈ 5 సంవత్సరాలలో కట్టిన ఇండ్లు 50 లక్షల పైన ఉన్నాయి . కడుతున్నవి మరొక 30 లక్షలు ఉంటాయి . ఇంతకుముందు ఉన్న ఒకటిన్నర లక్షల రేషన్ కార్డులకు మరొక 32 వేలు చేర్చడం జరుగుతుంది . రేషన్‌కార్డులు అవసరమయిన వారికి ఎక్కడయినా మిస్ అయింది, లేకపోతే కొడుకు, తల్లిదండ్రులు ఉంటే, కొడుకు పెండ్లయి పక్కకుపోతే ప్రత్యేకమైన రేషన్‌కార్డు ఇవ్వడం వంటి ప్రక్రియ నిరంతరం కొనసాగేవిధంగా ప్రతి రెవిన్యూ డివిజన్‌లోను ఇది నిరంతర ప్రక్రియ్రగా కొనసాగే ఏర్పాటుచేశాము . ఇందిరా క్రాంతి పథకానికి సంబంధించి మేము అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో 50, 55 లక్షల మంది డ్వాక్రా మహిళలు గ్రూప్‌గా ఆర్గనైజ్ కాబడి వారికి కావలసిన వడ్డీకి బ్యాంకులు అప్పు ఇవ్వని పరిస్థితిలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత 90 లక్షల మందికి ఇందిరా క్రాంతి పథకం ద్వారా డ్వాక్రా మహిళలను సంఘాలుగా ఏర్పాటుచేయడం జరిగింది . వీరికి సంబంధించి బ్యాంకుల ఇచ్చే రుణాలు, మేము పావలా వడ్డీకి దానిని మార్చి ఈ డ్వాక్రా మహిళల క్రమశిక్షణ మరింత పెంపొందేవిధంగా ఏర్పాటుచేసి , వారు బాగా రీపేమెంట్ చేయగలుగుతున్నారు కాబట్టి ఖచ్చితంగా ఎప్పటికప్పుడు కడుతున్నారు కాబట్టి, 99 శాతం పైగా సక్రమంగా అప్పులు బ్యాంకుల నుండి వెనుకకు చెల్లిస్తున్నారు కాబట్టి టిడిపి అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో బ్యాంకులు డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణాలు కేవలం రు . 700 కోట్లయితే, మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రు . 1100 కోట్లు, రెండవ సంవత్సరంలో రు . 2300 కోట్లు, మూడవ సంవత్సరంలో రు . 3100 కోట్లు, ఈ సంవత్సరం రు . 6500 కోట్లు రుణాలుగా ఇచ్చే ఏర్పాటుచేస్తున్నాము .

ఉ. 11.50

వచ్చే సంవత్సరం రు.10000 కోట్ల మేరకు డ్వాక్రా మహిళలకు అప్పులు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము. ఇదేదో ఆషామాషీ వ్యవహారమని అనుకోవద్దని నేను కోరుతున్నాను. దీనికి స్ఫూర్తి శ్రీమతి ఇందిరాగాంధీ గారు. బీదవారు ఆర్థికంగా ముందుకు రావాలంటే, వారికి కావలసినంత పెట్టుబడి తక్కువ వడ్డీతో ఇప్పించవలసిన బాధ్యత వుందని గుర్తించి డిఫరెన్షియల్ ఇంటరెస్ట్ రేట్ అన్నది, నాకు తెలిసీ మొట్టమొద టిసారిగా బ్యాంకులను జాతీయాకరణ చేసినపుడు దీనిని ప్రవేశపెట్టింది శ్రీమతి ఇందిరాగాంధీ గారు. దాని తరువాత పి.వి. నరసింహారావు గారు ప్రధానమంత్రిగా వుండగా 1992వ సంవత్సరరలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ అని, డ్వాక్రా మహిళలని ఒక కాన్సెప్ట్ తీసుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో ఒక చిన్న గ్రామంలో మొదలైన పొదుపు లక్ష్మి అనే కార్యక్రమం ఒక ఉద్యమ రూపం దాల్చి ఎవరైతే పొదుపు చేసుకుంటారో దానికి సమానంగా కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుందని పి.వి. నరసింహారావు గారు ప్రధాన మంత్రిగా వుండగా ముందుకు వచ్చి చేస్తే, అది అలా పెరిగి పెరిగి పెద్దదైంది.

2004వ సంవత్సరంలో మేము అధికారంలోకి వస్తే డ్వాక్రా గ్రూప్‌లకు పావలా వడ్డీకే రుణాలను ఇస్తామని మేము మా ఎన్నికల మానిఫెస్టోలో వాగ్దానం చేసిన విషయాన్ని మనవి చేస్తున్నాను. మహిళా సాధికారత అనేది కేవలం మాటల ద్వారా రాదు, వారికి కావలసినంత అప్పు తక్కువ వడ్డీకి ఇప్పించే ఏర్పాటు చేయాలనే ఆలోచన చేసిన పరిస్థితి వుంది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

కావలసినంత అప్పు తక్కువ వడ్డీకి ఇప్పించాలంటే, బ్యాంకులు మరింత ఎక్కువగా అప్పులు ఇవ్వాలంటే, ఏ ఒక్క చోటైనా గ్రామాలలో వడ్డీ వ్యాపారస్తుల దగ్గర నుంచి బ్యాంకుల వరకు ఎవరైతే బాగా తీసుకున్న అప్పు మొత్తాలను తిరిగి వెనక్కి కడతారో, వారికి మళ్లీ మళ్లీ అప్పులు ఇవ్వడానికి సిద్ధపడతారు. ఇటువంటి మనస్తత్వం గ్రామాలలో వడ్డీ వ్యాపారస్తుల నుంచి బ్యాంకుల వరకూ వుంది. ఇది తప్పు కానే కాదు. ఎందుకంటే బ్యాంకులు సాధారణ ప్రజలకు సంబంధించిన డబ్బులకు దే ఆర్ ట్రస్టీస్. ప్రజల డబ్బులకు వారు ట్రస్టీలు అయినపుడు, ఆ డబ్బులను వారు తిరిగి అప్పులుగా ఇస్తున్నపుడు చాలా జాగ్రత్తగా డీల్ చేయవలసిన అవసరం వుంటుంది.

ఆ అప్పులు ఇచ్చే విషయానికి సంబందించి మంచి వారికి ఇస్తే, వారు తిరిగి చెల్లిస్తూ వుంటే, ఇంకా ఇంకా ఎక్కువగా ఇవ్వడానికి ముందుకు వస్తారు. ఈ ఆలోచనతోనే మేము ఎన్నికల కంటే ముందే ఆలోచన చేసాము, ఆ మేరకు వాగ్దానం చేసాము. ఇటువంటి ఆలోచనను ఎన్నికల కంటే ముందే చేసాము కాబట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకే రుణాలను ఇవ్వడం జరిగింది. బ్యాంకుల నుంచి 9 శాతానికో, 10 శాతానికో అప్పులు తీసుకుని, మేము 3 శాతానికో, 4 శాతానికో పరిమితమై మిగిలిన 6 శాతం, 7 శాతం ఇంటరెస్ట్ మొత్తాన్ని ప్రభుత్వం సబ్సిడీగా ఇచ్చే విధానాన్ని ఏర్పాటు చేసాము. అది మేము ఎప్పుడు చేస్తాము, వీరు సక్రమంగా బ్యాంకుకు డబ్బులు కట్టిన రోజున. అంటే డ్వాక్రా మహిళలలో డిసిప్లిన్ పెరగాలని. అందుకే ఈ కార్యక్రమాన్ని ఇంత పవిత్రంగా మొదలు పెట్టాము కాబట్టి, ఇందిరాగాంధీ గారి స్ఫూర్తితో చేస్తున్న కార్యక్రమం కాబట్టి దీనికి ఇందిరాక్రాంతి పథకం అని పేరు పెట్టాము.

ఈ 4 సంవత్సరాలలో రు.700 కోట్లు బ్యాంకులు ఇచ్చే అప్పులు రు.7000 కోట్లకు చేరాయంటే, ఇది ఒక వ్యూహం. ఊరికే ఆషామాషీగా చేసిన వ్యవహారం కానే కాదు. దీని వెనుక కావలసినంత ఆలోచన వుంది. దీని వెనుక కావలసినంత ఆర్థిక ఫిలాసఫీ వుంది. అధ్యక్షా, మేము చేసిన ఇటువంటి మంచి కార్యక్రమాల వల్ల ఈవాళ ఆర్థిక వృద్ధి ఇంత పెరుగుతోంది. ఆలోచించండి. రు.700 కోట్ల మటుకే వారి దగ్గర డబ్బు వుంటే, ఆ రు.700 కోట్లతో ఇన్ని లక్షల మంది ఎంత వ్యాపారం చేయగలరు ? ఈ రోజు రు.700 కోట్లు కాదు, రు.7000 కోట్లకు వచ్చేసాము. అది తిరిగి రు.10000 కోట్లో, రు.12000 కోట్లో అవుతుంది. బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించడం కూడా తెలివే. అది కూడా మంచి ఆలోచనే.

( తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

మీకు అంత బాధ ఎందుకండీ ? ఈ సంవత్సరం బడ్జెట్‌లో డ్వాక్ర్వా మహిళలకు పావలా వడ్డీకే రుణాలను ఇవ్వడం గురించి మేము ఏర్పాటు చేసుకున్నది, వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో రు.300 కోట్లు. రు.300 కోట్లు మేము సబ్సిడీ ఇప్పించి, బ్యాంకుల ద్వారా రు.10000 కోట్లో, రు.12000 కోట్లో అప్పు ఇప్పించి వారు వ్యాపారం చేసుకునేందుకు బర్రె కాని, గొర్రె కాని పెట్టుకుని ఆర్థికంగా ముందుకు వచ్చే ఏర్పాటు చేస్తే మీకు ఏమి బాధ అని అడుగుతున్నాను.

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మీరు ఎందుకు బాధ పడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. గర్జనలు అంటారు. మేము పావలా వడ్డీకే రుణాలను ఇప్పించే ఏర్పాటును ఏ విధంగా చేసామో, అదే విధమైన ఆలోచనతో మేము అధికారంలోకి వచ్చిన మొదటి రోజుల నుంచి – ఇక్కడేమో ప్రమాణ స్వీకారం చేసిన చోట రైతాంగానికి ఉచితంగా కరెంట్ ఇచ్చే ఏర్పాటు చేసి, ఆ మరుసటి రోజు ఉదయమే, అప్పటికి రోశయ్య గారు ఇంకా ఫైనాన్స్ మినిస్టర్‌గా ప్రమాణ స్వీకారం చేయలేదు, రోశయ్య గారిని పిలిపించుకుని, లేక్‌వ్యూ గెస్ట్ హౌజ్‌లో ఇరిగేషన్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీలను పిలిపించుకుని, ఈ రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ఇరిగేషన్ ప్రాజక్ట్‌లను అన్నిటినీ కూడా కాల పరిమితి విధించి పూర్తి చేయాలి, దీనికి ఒక కార్యాచరణ ప్రణాళికను తీసుకురమ్మని ఆ ముగ్గురికీ చెప్పడం జరిగింది. 2002 సంవత్సరంలోనో, 2003 సంవత్సరం లోనో నాకు సరిగా గుర్తు లేదు కాని, ఇదే హౌజ్‌లో గవర్నరుగారి ఎడ్రస్ మీద జరిగిన చర్చలో, నేను అక్కడున్నపుడు, చంద్రబాబు నాయుడు ఇక్కడ వున్నప్పుడు

శ్రీ ఇ. దయాకరరావు : మళ్లీ చంద్రబాబు నాయుడు అక్కడకు వస్తారు

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఇంకా మీకు అటువంటి ఆశలు వున్నాయా దయాకర్ ? నేను ఆ రోజు చైనా మోడల్ గురించి చెప్పడం జరిగింది. చైనాలో 80వ దశకంలో ఇరిగేషన్ ప్రాజక్ట్‌లు అన్నీ కూడా పెద్ద ఎత్తున పూర్తి చేయాలని, 10 సంవత్సరాలలో అది ఒక్కటే కార్యక్రమంగా పెట్టుకున్నారు. లక్షల ఎకరాల భూమిని సేద్యం లోకి తీసుకురావాలని చూసారు. రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించి ఇరిగేషన్ ప్రాజక్టులు కాని, కాల్వలు కాని, చెరువులు కాని, రోడ్లు కాని, కరెంటు కాని, వీటికి సంబంధించి ఇన్‌వెస్ట్‌మెంట్స్ కూడా రూపొందించుకుని – ఒక దేశానికి సంబంధించిన అడ్వాంటేజెస్ ఎక్కువగా వుంటాయి, రాష్ట్రాలకు అంత అడ్వాంటేజెస్ వుండవు.

మ.12.00

లక్షల డెఫిషిట్ ఫైనాన్సింగ్‌కి వారు వెనుకాడకుండా ఒక పది సంవత్సరాలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద బాగా ఖర్చు పెట్టగలిగారు. అందులోనూ అగ్రికల్చర్ రిలేటెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద బాగా ఖర్చు పెట్టగలిగారు. ఆ విధంగా చేశారు కాబట్టి గ్రోత్ విపరీతంగా వచ్చింది. పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ రు.10 ఉంటే దానికితోడుగా ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ రు.40, రు.50 ఉంటుంది. ఇది మనకు అనుభవంలోదే. నాగార్జునసాగర్ మొదలు పెట్టింది 1950 దశకంలో. దానికి సిమెంట్ అవసరం ఉంటుంది. కాబట్టి రెండు సిమెంట్ ఫ్యాక్టరీలు వచ్చాయి. దానికి సంబంధించిన స్టీలు తయారుచేయడం కోసం స్టీల్ ఫ్యాక్టరీలు వచ్చాయి. పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ కోసం ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్, అదే విధమయిన పద్ధతి ఈ రాష్ట్రంలో గడచిన నాలుగైదు సంవత్సరాల్లో వచ్చింది. భారతదేశంలో గుప్తుల యుగం స్వర్ణయుగమని అంటారే, గడచిన నాలుగు సంవత్సరాల నుండి అదే జరుగుతోంది.

( కాంగ్రెస్ పార్టీ నుండి బల్లలు చరిచారు )

ఒకవైపు ఇరిగేషన్ ప్రాజెక్టుల నుండి మేలు, దానికి సంబంధించి భారతదేశంలో, ఇతర రాష్ట్రాల్లో కూడా గడచిన రెండు సంవత్సరాలుగా ఈ సంవత్సరం, క్రితం సంవత్సరం పోల్చి చూస్తే, ఏ ఇతర రాష్ట్రాల్లో కూడా ఆంధ్రప్రదేశ్‌లో వాడుతున్నంత సిమెంట్ వాడడం లేదు. ఈ విషయంలో దేశంలో మనం మొదటి స్థానంలో ఉన్నాము. మనకంటే పెద్ద రాష్ట్రాలు చాలా ఉన్నాయి. మహారాష్ట్ర మనకన్నా పెద్ద రాష్ట్రం. మొన్నటివరకూ ఈ విషయంలో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండింది. మన జనాభా 8 కోట్లయితే, వారి జనాభా 10 కోట్లకు పైగా

ఉంది. ఉత్తర్ ప్రదేశ్ మనకన్నా రెండింతలు. దేశంలో ఎక్కడ కూడా లేని విధంగా మన రాష్ట్రంలో అత్యంత ఎక్కువగా సిమెంట్ వాడకం జరుగుతుందంటే అది పనులవల్లేఅని మనం చూస్తున్నాము. స్టీల్ సంగతి నాకు తెలియదు. నేను ఖచ్చితంగా స్టీలు విషయంలో కూడా మనమే ముందున్నామని అనుకుంటున్నాను.సిమెంట్ ఉన్నప్పుడు స్టీల్ లేకుండా ఎలా ఉంటుంది? ఈ విధంగా చేయగలిగాము కాబట్టి **money wiill have always virtual cycle.** రు.10 పేదవాడి చేతిలో ఉంటే అది ఖర్చు అవుతుంది. కన్జమ్షన్ లెవెల్ పెరుగుతుంది. అప్పుడు దాని గురించి పేరు వస్తుంది, ఇండస్ట్రీ వస్తుంది. ఇండస్ట్రీ పెరుగుతుంది. పేరు పెరుగుతుంది. ఈ రోజు కూడా దయచేసి గమనించేదేమంటే, ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలందరూ కోస్తా ఆంధ్రకి సంబంధించిన వారు. ఎంతో మంది ఎంటర్‌ప్రెన్యూర్స్ ఉన్నారు. ఇండస్ట్రియలిస్ట్స్ ఉన్నారు. దీనికి కారణం, సర్ ఆర్థర్ కాటన్. ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన ప్రాంతాలకు సంబంధించి చూస్తే, అభివృద్ధి గడచిన 50 సంవత్సరాలుగా జరుగుతూ ఉంటే, కోస్తా ఆంధ్రకి సంబంధించి ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు సంబంధించి అభివృద్ధి గడచిన 150 సంవత్సరాలుగా జరిగింది. 150 సంవత్సరాల వరకూ వచ్చిన ఆర్థిక, అధిక సంపద, ఏదో ఒక విధంగా ఈ ప్రాంతాలకు సంబంధించిందే. మిగిలిన ప్రాంతాలకు సంబంధించి ఎప్పుడయినా ఆదాయం ఉంటే ఉండేది. నాకు ఒక రు.10 వస్తే, కొడుకును బయటకు పంపించి చదివించాలనుకుంటాను. ఆ ప్రయత్నం చేస్తాను. మరో రు.10 ఉంటే గ్రామంలో పరిశ్రమ పెడతాను. రైస్ మిల్ పెడతాను, పనులు చేస్తాను. మరొక చోటకి వెళ్లి కాంట్రాక్ట్ పనులు చేస్తాను. ఏదో ఒక విధంగా రు.10 అదనంగా సంపాదించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారు నాతో అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన కాంట్రాక్టర్స్ మహారాష్ట్ర అంతా ఉన్నారు. భారతదేశంలో ప్రతీ చోట మన కాంట్రాక్టర్స్ ఉన్నారు. అందుకు మనం గర్వపడాలి. ఈ రోజు అసెంబ్లీ సెగ్మెంట్స్ డీ-లిమిటేషన్ జరుగుతోంది. దీనికి సంబంధించి డీ-లిమిటేషన్‌లో పెరుగుతున్న సంఖ్య అంతా కేవలం హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లోనే ఉంది. ఒక్క సీటు మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. రెండు సీట్లు విశాఖపట్టణంలో ఉంటాయి. హైదరాబాద్ చుట్టూ 10,11 సీట్లు పెరుగుతాయి. అదిలాబాద్‌లో 1 పెరిగింది. వరంగల్‌లో 1 తగ్గింది. కరెక్ట్‌గా నాకు తెలియదు. రాయలసీమలో 1 తగ్గింది. మొత్తం మీద ఎక్కువ తగ్గింది కోస్తా ఆంధ్రలో. గుంటూరు, తూర్పు గోదావరిలో రెండు సీట్లు తగ్గాయి. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో ఒక్కో సీటు తగ్గింది. ప్రకాశం జిల్లాలో 1,నెల్లూరులో 1 సీటు తగ్గింది. విజయనగరంలో 1 సీటు, విశాఖపట్టణంలో 1 సీటు తగ్గింది. ఆ విధంగా లెక్కలు వేసుకుంటే ఎప్పుడయితే ఆర్థికంగా రు.10 మిగులుతాయో అప్పుడు మరొక చోటకి ఆ అమౌంట్ పోతుంది. హైదరాబాద్ చుట్టూ వచ్చిన అభివృద్ధి చూస్తే, ఎక్కడ తగ్గాయో, ఎక్కడ పెరిగాయో అర్థమవుతుంది. ఎప్పుడయినా ఏ ఒక్క ఎకానమి పెరగాలంటే మొట్టమొదట అగ్రికల్చర్ ఎకానమి పెరగాలి. అగ్రికల్చర్ నుండి ఇండస్ట్రీకి, ఆ విధంగా ట్రేడ్‌కి వెళ్లాలి. అన్నింటికీ అత్యంత ఆవశ్యకత అయింది నీరు. గడచిన 20 సంవత్సరాల్లో పెద్దగా కొత్తగా అగ్రికల్చర్ టెక్నాలజి పెరగడం లేదు. మన రాష్ట్రానికి సంబంధించి మేము అధికారంలోకి వచ్చినప్పుడు చూసినట్లయితే కేవలం రాష్ట్రంలో వున్న సేద్యయోగ్యమైన భూమిలో 20 శాతం మాత్రమే భారీ మధ్యతరహా సేధ్యపు నీటి రంగంలో ఉంది. మరి 20 శాతం భూమి బోరు బావుల క్రింద బావుల క్రింద ఇరిగేషన్ ఉండింది. మరొక 60 శాతం ఇరిగేషన్ పూర్తిగా వర్షాధారమైన పరిస్థితిలో ఉంది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదట జలయజ్ఞం పూర్తి చేయాలని అనుకున్నాము. జలయజ్ఞం పూర్తి చేయాలని మొదలు పెడితే దానిని వారంతా, ధన యజ్ఞంఅని చెబుతూ మమ్ములను డిస్‌కరేజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. నిజంగా, ఇది ధనయజ్ఞమని మనవిచేస్తున్నాను. లక్ష ఎకరాలతో కోటి ఎకరాలకు నీరు ఇప్పించే ప్రయత్నం, ఒక్కో ఎకరం మీద ఒక లక్ష రూపాయలు ఖర్చు పెట్టే ప్రయత్నం. ఈ రోజు షేర్ మార్కెట్ ఇండెక్స్ రు.5,000

నుండి రు.10,000, రు.10,000 నుండి రు.15,000, రు.15,000 నుండి రు.20,000లకు పెరిగితే విపరీతంగా సంతోష పడతారు. షేర్లలో డబ్బు పెట్టిన వారు సంతోషపడతారు. వార్తాపత్రికలలో ప్రధానంగా వ్రాస్తారు. పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాస్తారు. షేర్ మార్కెట్ విపరీతంగా పెరిగింది. దేశానికి సంబంధించి మన రాష్ట్రం ఆర్థికంగా బాగా నిలదొక్కుకుందని చెప్పాలి. ప్రపంచ దేశాలలో అగ్రగామిగా వెలుగుతోందని రకరకాలుగా మాట్లాడుతున్నారు. మొత్తానికి షేర్స్, భారతదేశంలో ఎక్కువే. భారతదేశంలో 108 కోట్ల జనాభా ఉన్నారు. దాదాపు 40 కోట్ల కుటుంబాలు ఉన్నాయని అనుకుంటాము. ఒక కోటి కుటుంబాలకు, రెండు కోట్ల కుటుంబాలకు కూడా షేర్‌లతో సంబంధం లేదు. మిగిలిన వారందరికి ఎక్కువ మందికి ఏదైనా మేలు జరగాలంటే వారికి సంబంధించిన ఆస్థులు, విలువలు పెరగాలి. గడచిన మూడు, నాలుగు సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో మేము చేసిన ప్రగతి, పరిశ్రమల వల్ల, ఇరిగేషన్ కార్యక్రమాల వల్ల రు.20,000, రు.30,000 విలువ చేసే భూమి ఈరోజు రు.1 లక్ష, రు.2 లక్షలు, రు.3 లక్షలు అయిందా, లేదాఅని అడుగుతున్నాను.

**మ. 12.10**

ఎవరికి సంబంధించిన పెరుగుదల అధ్యక్షా ఇది? ఏవిధంగా పెరుగుతోంది అధ్యక్షా? ఇది పెరుగుదల కాదా? పెరుగుదల కనపడడం లేదా అధ్యక్షా? ఇరిగేషన్‌కు సంబంధించిన అభివృద్ధి విషయంలో ప్లాన్‌లో ఎంత ఖర్చు పెట్టాము? తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న చివరి సంవత్సరంలో రు. 1744 కోట్లు ఖర్చు చేస్తే మేం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రు.3,300 కోట్లు, రెండవ సంవత్సరంలో రు. 6,300 కోట్లు, మూడవ సంవత్సరంలో రు. 9,100 కోట్లు, ఈ సంవత్సరం అంటే జరుగుతున్న సంవత్సరంలో రు.13 వేల కోట్లు, వచ్చే సంవత్సరంలోరు. 16,500 కోట్లు.....

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

రు. 1700 కోట్లెక్కడ, రు. 17000 కోట్లెక్కడ అని మనవి చేస్తున్నాను. మేం అనుకున్న కోటి ఎకరాలకు లక్ష కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు కట్టాలనే ప్రయత్నం మేం చేస్తూ వుంటే ప్రతిపక్ష నాయకులు అక్కడ నుంచి మాట్లాడతారు....... రు. 46 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు ఇవ్వాళ లక్ష కాదు లక్షన్నర కోట్ల రూపాయలంటున్నారు. కేవలం ఎస్టిమేట్స్ విపరీతంగా పెంచేశారంటున్నారు. రు. 46 వేల కోట్ల ప్రాజెక్టులన్నవి ఎస్టిమేట్స్ మేం అధికారంలోకి వచ్చిన తరువాత తయారు చేసినవి కావని సవినయంగా మనవి చేస్తున్నాను. మీరు అధికారంలో వున్నప్పుడు మేం అక్కడ కూర్చొని రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నిటిని పూర్తి చేయమని అడిగితే ఆరోజు మీరు ఇక్కడ కూర్చొని అన్నారు.... ఈ 26 పెండింగ్ ప్రాజెక్టులతో పాటు నాలుగు గోదావరి బేసిన్‌కు సంబంధిన ప్రాజెక్టులు కలిపి మొత్తం 30 ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే రు. 46 వేల కోట్లు అవుతాయి, ఎక్కడ నుంచి వస్తాయని చెప్పి తాము ఇక్కడ నుంచి మాట్లాడారండీ చంద్రబాబు గారూ..... దయచేసి గుర్తుకు తెచ్చుకోండి. రు. 46 వేల కోట్లు ఆ రోజున్న 30 ప్రాజెక్టులకయితే మేం అధికారంలోకి వచ్చిన తరువాత మొత్తం ప్రాజెక్టుల సంఖ్య 74 అయ్యిందన్న విషయాన్ని మనవి చేస్తున్నాను. అందులో ప్రధానమైన, మీరు ఎన్నడూ కలలో కూడా ఊహించని పెద్ద పెద్ద ప్రాజెక్టులున్నాయి. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు రు. 18 వేల కోట్లు, దుమ్ముగూడెం టేల్‌పాండ్ ప్రాజెక్టుకు రు. 9 వేల కోట్లు, క్రిష్ణా డెల్టా, నాగార్జునసాగర్ డెల్టా, గోదావరి డెల్టా, పెన్నా డెల్టా ఆధునికీకరణకు రు. 13 వేల కోట్లు......

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

వంశధార, నాగావళి, క్రిష్ణా, గోదావరి బండ్స్ స్ట్రెంగ్తెనింగ్ కోసం మరో 12, 14 వందల కోట్లు..... ఈవిధంగా కొత్త ప్రాజెక్టులు అందులో వచ్చాయి.

ఇప్పటికి కూడా మేం అనుకుంటున్న మేరకు...... అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను....... మేం ఆషామాషీగా ఈ ప్రాజెక్టులు తీసుకోలేదు.

(తెలుగుదేశం గౌ.సభ్యులు శ్రీ ఇ.దయాకర్ రావ్ మరియు కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు ఎ. దివాకర్ రావ్‌లచే అంతరాయం)

అధ్యక్షా, ఆషామాషీగా ఈ ప్రాజెక్టులను తీసుకోలేదని మనవి చేస్తున్నాను. ఇంత పెద్దయెత్తున ప్రాజెక్టులు చేస్తున్నాము కాబట్టి కొన్ని ప్రూవెన్ పద్ధతుల్లో చేశాము. ఈపీసీ పద్ధతి అనేది ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్..... ఈ ఈపీసీ పద్ధతి అన్నది తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న చివరి సంవత్సరంలో దేవాదుల ఫస్ట్ ఫేజ్‌కు సంబంధించి ఒక టెండర్ పిలిచారు. దానికి సంబంధించి ఈపీసీ పద్ధతి ఫాలో అయ్యారు వారు. అప్పటికే ఇటువంటి ప్రాక్టీస్ మంచిదని ఎస్టాబ్లిష్ అయ్యింది throughout the country. దానిని వారు మొదలుపెట్టారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ఓకే...... మీరు క్లారిఫై చేయండి నాకేమీ అభ్యంతరం లేదు. ఈపీసీ పద్ధతులు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నేషనల్ హైవేస్‌లో కూడా ఇదే విధమైన పద్ధతులు ఫాలో అవుతున్నారు. అంతకుముందు ఒక ప్రాజెక్టు మొదలుపెడితే 20, 30 సంవత్సరాలు పడితే...... ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు వందరూపాయలుంటే అది పూర్తయ్యేసరికి వెయ్యి రూపాయలయ్యే పరిస్థితి.....

వంశధార స్టేజ్ వన్ మొదలు పెట్టినప్పుడు 1960లో రు. 8.78 కోట్లయితే, అది పూర్తయ్యే సరికి రు. 113 కోట్లయ్యింది. రు. 8 కొట్లు ఎక్కడ, రు. 113 కోట్లు ఎక్కడ? ప్రియదర్శిని-జూరాల 1981లో మొదలుపెట్టినప్పుడు రు. 76 కోట్లయితే అది పూర్తయ్యే నాటికి రు. 768 కోట్లయ్యింది. సర్‌ఆర్థర్ కాటన్ బరాజ్ పునర్నిర్మాణం 1969లో మొదలుపెడితే 1983లో పూర్తయ్యేనాటికి రు. 70 కోట్లయ్యింది. మద్దిగడ్డ 1977లో రు. కోటి 55 లక్షలతో మొదలుపెడితే పూర్తయ్యేసరికి రు. 9.70 కోట్లయ్యింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు రు. 91 కోట్లతో మొదలుపెడితే పూర్తయ్యేసరికి రు.1300 కోట్లయ్యింది. ఎఎమ్ ఆర్ ప్రాజెక్టు including tunnels రు. 480 కోట్లతో మొదలుపెడితే పూర్తయ్యే నాటికి రు. 4,200 కోట్లు దాటుతోంది. శ్రీశైలం ఇనీషియల్‌కాస్ట్ 1963లో రు.45 కోట్లు అనుకుంటే 1984వ సంవత్సరంలో పూర్తయ్యేనాటికి రు. 524 కోట్లయ్యింది. ఏలేరు రిజర్వాయర్ 1979లో రు.107 కోట్లతో మొదలుపెడితే 1992లో పూర్తయ్యే నాటికి రు.334 కోట్లయ్యింది.

అధ్యక్షా, ఆ విధంగా ఏ ప్రాజెక్టు అయినా మొదలుపెట్టినప్పుడు వంద రూపాయలుంటే పూర్తయ్యే నాటికి వెయ్యి రూపాయలయ్యే పరిస్థితి వుంది. ఈపీసీలో ప్రాజెక్టులకు సంబంధించి ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్.......

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, .............(అంతరాయం )

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ప్రాజెక్టులకు సంబంధించి కాంట్రాక్టర్స్‌కి బేసిక్‌గా ప్రాజెక్టుకు సంబంధించిన ఉద్దేశిత లక్ష్యాలేమిటన్న విషయాన్ని టెండర్స్ ద్వారా వారి ముందుంచటం జరుగుతుంది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, .............

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః ఐయామ్ నాట్ ఈల్డింగ్....... చంద్రబాబు గారు మీరు ఏమి మాట్లాడాలనుకుంటున్నారో అన్నీ రాసుకోండి. నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. ప్లీజ్ దయచేసి కూర్చోండి......

అధ్యక్షా, టెండర్స్ పిలవటం అన్నది ప్రధానంగా ఫలానా ప్రాజెక్టు కట్టాలని, ఫలనా ప్రాజెక్టు ద్వారా ఇన్ని ఎకరాలకు నీరివ్వాలనే నిర్దేశిత లక్ష్యం వుంటుంది. వాటికి సంబంధించిన టెండర్స్ విషయంలో ఎంతో కొంత ఐడియా వుండాలన్న ఉద్దేశంతో గవర్నమెంట్ ఇంటర్నల్ బెంచ్ మార్క్ ఏర్పాటు చేసుకుంటుంది. ఈ ఇంటర్నల్ బెంచ్ మార్కు అనేది టెండర్స్ నుంచి వచ్చిన వాటిని కంపేర్ చేసుకోవటానికి మటుకే ఉపయోగపడతాయి.

మ.12.20

ఆవిధంగా కంపేర్ చేసుకోవడానికి ఉపయోగకరంగా వుంటాయి. మేము చేసిన పద్ధతుల్లో ఎవరు, ఏ కాంట్రాక్టర్ ఎప్పుడు టెండర్ దాఖలు చేశాడన్న విషయం కూడా బయటకు రాదు. ఇప్పుడు ఆన్‌లైన్ వచ్చింది. ఇంతకు ముందు చాలా మంది టెండర్ డబ్బాలు ఎత్తుకపోవడం, టెండర్లు వేయడానికి అవకాశాలు లేకుండా చేయడం, రకరకాల పరిస్థితులను ఇంతకు ముందు మనం చూశాం . ఇప్పుడు అటువంటి అవకాశం ఏమాత్రం లేకుండా ఆన్‌లైనులో tenders can be quoted. చాలా పారదర్శకంగా ఏ ఒక్క చోటా ఇబ్బంది లేకుండా మూడు సంవత్సరాలలో, నాలుగు సంవత్సరాలలో, ఐదు సంవత్సరాలలో ఒక ప్రాజెక్టు కట్టవలసిన అవసరం వుంటే, ప్రాజెక్టు ఒక కాంట్రాక్టర్‌కు అవార్డు అయిన తర్వాత దానికి సంబంధించిన డీటెయిల్డ్ ఇంజినీరింగ్ తనే చేసుకోవాలి, కాలువ ఎక్కడ, ఏవిధంగా పోవాలనే బేసిక్ పేరామీటర్స్ వుంటాయి. వాళ్లు ఇచ్చిన డిజైన్స్‌ను అప్రూవ్ చేసే బాధ్యత మటుకు ప్రభుత్వానికే ఉంటుంది. వాళ్లేమైనా తప్పుడు డిజైన్లు ఇస్తే, ఆ తప్పుడు డిజైన్లను అప్రూవ్ చేయకుండా ప్రభుత్వం జాగ్రత్తగా ఉంటుంది. సపోజ్ ఒక కాలువ సగం బండ్‌లో, సగం excavation లో పోతే ఒప్పుకోం, కాలువ అన్నది ఎప్పుడూ కూడా భూమిలో, excavation లో పోతేనే సేఫ్‌గా ఉంటుంది. సపోజ్ భూమి ఇలా ఉన్నపుడు( చేతులతో చూపిస్తూ) , నీళ్లు పోవడానికి కాలువ తవ్వినపుడు కొంత మట్టిని పైన వేసి కొంత భూమిలో, కొంత బండ్‌లో పోయే పరిస్థితి వుంటే, అప్పుడు బండ్ తెగిపోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి డిజైన్‌ను శాంక్షన్ చేసే అథారిటీ గవర్నమెంటుకు ఉంటుంది. ఎక్కడైనా కాలువ భూమిలో పోవాలి, తెగడానికి అవకాశాలు తక్కువగా వుండాలి కాబట్టి దాని డిజైన్స్, స్పెసిఫికేషన్స్‌లో ప్రభుత్వం జాగ్రత్తగా ఉంటుంది. cost over లు, time over లు రెండూ లేకుండా చేసుకోవడానికి ఇపిసి పద్ధతి ఉపయోగపడుతుంది. ఒక ప్రాజెక్టు ఒకసారి ఇచ్చినపుడు, దానికి సంబంధించి స్టీలు, సిమెంటుకు తప్పనిసరిగా cost escalation ఇవ్వవలసి వస్తుంది. మిగిలిన వాటికి cost escalation లేకుండా arbitration అనో, మరొకటనో ప్రతి దానికీ ప్రభుత్వాన్ని పీడించి డబ్బులు వసూలు చేసే పద్ధతికి పూర్తిగా స్వస్తి చెప్పడం జరిగింది.

ఎల్లంపల్లి ప్రాజెక్టులో గానీ, మరొక చోట గానీ ఇదే విధమైన పద్ధతిలో జరిగింది. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై ఇదే హౌస్‌లో పదిహేను రోజులు చర్చ జరిగింది. మేము కావాలని తప్పుడు ఇన్ఫర్మేషన్ ఇచ్చామని ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన ప్రతిపక్షనాయకులు స్వయంగా ఆ సీటు నుంచే on record చెప్పారు.

శ్రీ పి. కేశవ్ ః కాగ్ రిపోర్టులో ఏముందో చెప్పండి సార్.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : కాగ్ రిపోర్టులో ఏముంది? కాగ్ ఏమన్నదంటే .. Unintentional గా ఏదో కాంట్రాక్టర్‌కు మేలు చేసేలా ... unintentional benefit to the contractor అని అన్నారు. అంటే ప్రభుత్వానికి intention లేకపోయినా కూడా benefit to the contractor got accrued అని అన్నారు. ఆ రిపోర్టుపై యనమల రామకృష్ణుడుగారు ఛైర్మన్‌గా వుండే Public Accounts Committee లో మళ్లీ చూస్తారు, దానికి సంబంధించిన evidence డిపార్టుమెంటు నుంచి ఏదైతే ఉంటుందో అంతా ప్రజెంట్ చేయబడుతుంది. యనమల రామకృష్ణుడుగారినే దాన్ని చూడమని చెప్పండి. ఎక్కడైనా, ఏ ఒక్క రైనా తప్పు చేశారంటే, తప్పు చేసిన వాడు ఫలానా అని తేలితే, అటువంటి వాళ్లను రక్షించవలసిన పని మాకైతే ఏమీ లేదు. అభ్యంతరం ఏముంది ఇందులో? ఏ ఒక్క విషయంలో , ఏ ఒక్క ఎంక్వైరీకి మడమ తిప్పి వెనక్కి పోయిన దాఖలాలు ఈ నాలుగు సంవత్సరాలలో లేవు, ఇక రావు . మాదగ్గర ఏమైనా వుంటే కదా అధ్యక్షా భయపడడానికి? ఎప్పుడూ మడమ తిప్పే సమస్యే లేదని మనవి చేస్తున్నాను. మీ ఇష్టం వచ్చినపుడు ఏమైనా అడగండి.

శ్రీ పి. కేశవ్ : ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్స్‌ను స్పీకర్‌గారి దగ్గర పెట్టండి సార్ .

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : మేము నీటిపారుదల ప్రాజెక్టులు మొదలు పెడుతున్నామంటే ప్రతిపక్షాలకు గుండె దడ . మొన్న నాలుగు రోజుల క్రితం చంద్రబాబు నాయుడుగారు అంటారు ..... పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తే, నన్ను felicitate చేస్తారట, నన్ను అభినందిస్తారట, నన్ను సన్మానం చేస్తారట . అంటే మీ ఉద్దేశ్యం ఏమిటి? పోలవరం ప్రాజెక్టు కాకూడదనే దురుద్దేశ్యం మీకు ఉన్నట్లేనని అనుకోవాలా వద్దా? పోలవరం ప్రాజెక్టు కాకూడదు, ఏదో ఒక విధంగా దీనికి అడ్డంకులు సృష్టించాలనుకుంటున్నారు. అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు అన్ని రకాలైన అడ్డంకులు అధిగమించిందని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాననే విషయం మనవి చేస్తున్నాను. వైల్డ్ లైఫ్‌కు సంబంధించి సుప్రీంకోర్టులో ఇవ్వవలసిన క్లియరెన్స్ ఒక్కటే పెండింగులో వుంది . దానికి సంబంధించి రికమెండేషన్స్ అన్ని డిపార్టుమెంట్లూ ఇచ్చాయి. మరొక రెండు వారాలలో, రెండు మాసాలలో దానికి సంబంధించిన క్లియరెన్స్ కూడా తప్పకుండా వస్తుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఎవ్వడూ ఆపలేడనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

మేము అధికారంలోకి వచ్చి ప్రాజెక్టులు కడతామంటే నిధులెక్కడివి అన్నారు, నీళ్లు ఎక్కడివి అన్నారు, కేవలం kickbacks కోసమే ప్రాజెక్టులు కడుతున్నారన్నారు. నిధులున్నాయా లేదా అని అడుగుతున్నాను. లక్ష కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు కడుతున్నామంటే, సంవత్సరానికి రూ. 20వేల కోట్లు బడ్జెటులో చూపిస్తున్నామంటే, ఈవాల్టికి కాకపోయినా మరో నాలుగు సంవత్సరాలలో , ఈ రాష్ట్రంలో మొదలుపెట్టిన ప్రతి ప్రాజెక్టు కూడా పూర్తవుతుందని మనవి చేస్తున్నాను. అంతవరకు కూడా ఈ రాష్ట్రంలో అధికారంలో మేమే ఉంటామనే విషయం కూడా మనవి చేస్తున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు వెల్ దగ్గరకు వచ్చారు. )

మిస్టర్ స్పీకర్ : మీకు కావలసిందేమిటి? క్లారిఫికేషన్స్‌లో మీకు కావలసింది అడగండి. మీరు ఏదైతే అడగాలనుకుంటున్నారో అది క్లారిఫికేషన్స్‌లో అడగండి. Please, go back. This is not the way.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః అధ్యక్షా, నేను మనవి చేసిన 74 ప్రాజెక్టులు కూడా కాలపరిమితి విధించి ఎంత త్వరగా ఆ ప్రాజెక్టులను పూర్తి చేయగలుగుతాం, మన దగ్గర ఆర్థిక వనరులు ఏవిధంగా వున్నాయనే విషయాలను కూలంకషంగా పరిశీలన చేసి , ఎప్పుడు ఏ ప్రాజెక్టు పూర్తి చేయగలమని నిర్ధేశించు కుని , ఆ ఆలోచన విధానం సక్రమంగా అమలుచేస్తున్నాం కాబట్టే మేము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇంతవరకు 14 లక్షల ఎకరాలకు నేరుగా నీళ్లు అందించగలిగామని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ వాళ్లు అధికారంలో వున్న తొమ్మిదిన్నర సంవత్సరాలలో , నీళ్లిచ్చి కొత్త ఆయకట్టు ఏర్పాటు చేసిన విస్తీర్ణం కేవలం 11 లక్షల ఎకరాలైతే, మేము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు అంటే మూడు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో మేము ఏర్పాటు చేసిన ఆయకట్టు ...........

(వెల్ దగ్గర వున్న టిడిపి సభ్యులు ఈ దశలో స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి – లోకాయుక్త నివేదికను సభలో పెట్టించడని గౌరవ సభాపతితో వాగ్వాదం చేస్తున్నారు. )

డా . వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః What is wrong with you ? ఏమైంది మీకు? ఇంతగా ఉలికి పాటు ఎందుకండీ? ప్రాజెక్టుల గురించి మాట్లాడితే ఇంత ఉలికిపాటెందుకు? రేపు ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఇక మీ ఉనికే ఉండదయ్యా ! ఇప్పుడే ఇంత ఉలికిపడితే ఎలా?

(పోడియం దగ్గర ఉన్న టిడిపి సభ్యులు – ' లోకాయుక్త నివేదికను సభలో పెట్టాలి ' అంటూ గట్టిగా నినాదాలు చేశారు. )

మ.12.30

(టిడిపి సభ్యులు పోడియం వద్ద నిలబడి లోకాయుక్త నివేదికను బయటపెట్టాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

MR. SPEAKER: I appeal to all of you that it is not correct. మీకు ఏమైనా డిమాండ్సు ఉంటే రిప్లై తరువాత డిమాండ్సు పెట్టండి. వారు ప్రసంగం మధ్యలో ఉన్నారు. వారి ప్రసంగాన్ని మధ్యలో అడ్డుకొని ఎవరూ మాట్లాడవద్దంటే బాగుండదు. I am telling you that you are compelling me to take action. అసలు ఈ సభను ఎటు తీసుకువెళ్లాలని అనుకుంటున్నారు? మీకొక డిమాండ్ ఉంది.

(అంతరాయం )

Is this the behaviour? What are you trying to prove? నేను మొదటి నుండి అప్పీల్ చేస్తున్నాను. మీకు ఏ డిమాండ్సు ఉన్నాయో వాటిని క్లారిఫికేషన్సులో అడగండి. This is my last appeal to the Hon'ble Members because you are deliberately holding the House to ransom. I request you to go back to your seats. Other wise, you are compelling the Chair to take action. ప్రతి ఒక్కరి ఓపికను పరీక్షిస్తున్నారు. This is not good.

(INTERRUPTIONS FROM SRI K. SUBBARAYUDU)

సుబ్బారాయుడుగారు you are being warned. This is not at all good.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పడం ప్రారంభించిన దగ్గరి నుండి తరచూ ఇటువంటి అడ్డంకులే జరుగుతున్నాయి. దయచేసి వారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. అభ్యంతరాలుంటే నోట్ చేసుకోండి. లేకపోతే గత్యంతరం లేదు. వారికి అక్కరలేదంటే పంపించడానికి యు పర్మిట్ మి టు మూవ్ ది రెజల్యూషన్. అపోజిషన్ వైపు నుండి వారు 8 గంటల 45 నిమిషాలు మాట్లాడారు. మేము మాట్లాడామా? ఇదేమి పద్ధతి? ఒకటి, రెండుసార్లు అయితే అర్థం చేసుకోవచ్చు. ముఖ్యమంత్రిగారి జవాబును కంటిన్యువస్‌గా డిస్టర్బ్ చేస్తుంటే ఎలా? వారు జవాబు వినడానికి తయారుగా లేకపోతే ఎలా? ఇదా పద్ధతి?

(At that juncture, the Hon'ble Members belonging to the Telugudesam Party resumed their seats)

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబుగారూ , and all the Floor Leaders also - మొదట్లోనే ముఖ్యమంత్రిగారు మాట్లాడే సమయంలోనే చెప్పాను. చాలా విషయాలలో మీకు వారికి అంగీకారం కుదరదు. మీరు మాట్లాడే సమయంలో మీరు కాని మిగతా ఫ్లోర్ లీడర్సు కాని కొన్ని డిమాండ్సు పెట్టారు. దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతున్నారు. వారి సమాధానం పూర్తి అయిన తరువాత - on any issue, for example you wanted C & A. G. Report. సిఎజి రిపోర్టులో ఒక డిమాండ్ పెట్టారు. దానికి వారు ఒక సమాధానం చెప్పారు. You may not agree to it. సమాధానం పూర్తి అయిన తరువాత on every issue, you will be given opportunity to clarify. వారు ప్రసంగం మధ్యలో ఉన్నప్పుడు సభ్యులంతా వచ్చి ఇక్కడ నిలబడి స్పీకర్ ముందు రిపోర్టు పెట్టండి అనడం కరెక్ట్ కారు. వారి ప్రసంగం పూర్తి అయిన తరువాత you will be given an opportunity. మొదలు పెట్టిన ఐదు నిమిషాల నుండి ఈ విధంగా చేస్తే , వారు రిప్లై ఎప్పుడు పూర్తి అవ్వాలి? Wherever there is disagreement, you kindly put forward your demand and there are ways and means of registering your protest. మీరు అంగీకరించకుంటే, మీరు ఏ పద్ధతిలో తెలపాలో మీకున్న ప్రారోగేటివ్ మీకుంది. దానిని ఉపయోగించుకోండి.

What are we trying to do? ఏడెనిమిది మంది సభ్యులు సుమారు ఐదారు గంటల సేపు దీని మీద మాట్లాడారు. And the Leader of the House is reacting to it. నేను చెప్పిందే చెప్పడం జరిగింది. దయచేసి నోట్ చేసుకోండి. మీరు వ్రాసుకున్న పాయింట్సుకు ముఖ్యమంత్రిగారి ప్రసంగం తరువాత లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు , మిగతా ఫ్లోర్ లీడర్సుకు opportunity will be given for clarification. మధ్య మధ్యలో ఈ విధంగా హౌస్ ఫర్‌దర్‌గా డీవియేట్ కాకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర్‌రావుః అధ్యక్షా.......

MR. SPEAKER: This is my last and final appeal to all of you. Kindly cooperate, other wise there is no option left to the Chair. దయచేసి మీరు సహకరించండి. దయాకర్‌రావుగారూ, మీరు సీనియర్ మెంబర్, విప్‌గా పనిచేశారు. ఇప్పుడు విప్‌గా ఉన్నారు. సభా సాంప్రదాయాలన్నీ మీకు తెలుసు. లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడుతున్నారు.

శ్రీ ఇ. దయాకర్‌రావుః అధ్యక్షా, వారు ఛాలెంజ్ చేస్తున్నారు.

శ్రీ పి. కేశవ్ః నలుగురు మంత్రులు మధ్యలో ఇంటరప్ట్ చేశారు.

మిస్టర్ స్పీకర్ః వారు చెప్పిన విషయాల మీద మీకు అవకాశం ఇస్తానని చెప్పాను. కైండ్లీ సిట్ డౌన్.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః ఇంతకుముందు మనవి చేసినట్టుగా కోటి ఎకరాలకు లక్ష కోట్ల రూపాయలతో పనులు చేయించే ప్రక్రియ ఈ జలయజ్ఞం . ఇది నిజంగా రాష్ట్రంలో రైతాంగాన్ని అందరినీ ధనవంతులను చేసే ధన యజ్ఞం ఇది. ఏ మాత్రం .......

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః కాంట్రాక్టర్సుకు మీకు మాత్రమే.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః ఎంత సేపూ, మీరు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా కమీషన్సు పట్టారా, ఏ విధంగా ఎక్కడ తిన్నారా, ఏ విధంగా పనిచేశారా? మీలాగా అందరు ఉండాలంటే ఎలా అయ్యా? మిమ్ములను రాష్ట్ర ప్రజలు అందరూ చూశారు. మీ పరిస్థితులు చూశారు. పచ్చ కామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగానే ఉంటుందంట సామెత.

శ్రీ కరణం బలరామ్ః సి.ఎమ్.గారికి పచ్చ కామెర్లు వచ్చాయి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః కోటి ఎకరాలలో ఇప్పటికే 14 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాము. వారు అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఇచ్చిన మొత్తం ఇరిగేషన్ పొటెన్షియల్ సేద్యపు నీటి రంగానికి సంబంధించి ఆయకట్టును ఏర్పాటు చేసింది 11 లక్షల ఎకరాల మటుకే. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ మూడు సంవత్సరాల తొమ్మిది మాసాల్లో 14 లక్షల ఎకరాలకు ఇచ్చాము. వచ్చే సంవత్సరం మార్చి నాటికి మేము ఎన్నికలకు పోయేసరికి కనీసం 31 లక్షల ఎకరాలకు కొత్తగా నీటిని ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. 16 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేస్తున్నాము. భారీ మధ్య తరహా నీటిపారుదల రంగంలో 91 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలనేది జలయజ్ఞంలో ఉన్న టార్గెట్. మరో పది లక్షల ఎకరాలు మైనర్ ఇరిగేషన్ ట్యాంక్సు ద్వారా నీళ్లు ఇవ్వాలని చూస్తున్నాము. ఇదికాక మరో 21 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయాలని, కోటి ఒక లక్ష ఎకరాలకు కొత్తగా నీళ్లు ఇప్పించడం మొదలైనవి జలయజ్ఞానికి సంబంధించిన లక్ష్యాలు. ప్రాజెక్టులు పూర్తి చేయడానికి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టాము. ఈ మూడు సంవత్సరాల తొమ్మిది మాసాల్లో ఇప్పటికే 12 ప్రాజెక్ట్సు పూర్తి చేశాము. మొత్తం 74 ప్రాజెక్ట్సులో 12 ప్రాజెక్ట్సు పూర్తి చేశాము. వాటి లిస్టు చదువుతాను దయచేసి వినండి.

మ 12.40

ఆలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, నిజామాబాద్ జిల్లా. గుత్పా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, చాగల్‌నాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, తూర్పు గోదావరి జిల్లా, స్వర్ణముఖి ప్రాజెక్టు, నెల్లూరు జిల్లా. మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు మద్దువలస, పెద్దేరు, పువ్వాడ కాలువ, సూరంపాలెం, పెద్దగడ్డ, సుద్దవాగు, వెలికల్లు, రామతీర్థం బ్యాలెన్సింగ్

రిజర్వాయర్. ఈ 12 ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయినాయి. వచ్చే సంవత్సరం మార్చికల్లా పూర్తికాగల ప్రాజెక్టులు మరో 27 ప్రాజెక్టులు వున్నాయి. ఆ 27 ప్రాజెక్టుల పేర్లు చదువుతాను, దయచేసి వినండి అధ్యక్షా. మీరు రాసుకుంటే సరే, లేకపోతే రికార్డులలో ఎప్పటికైనా వుంటాయి. ఈ 27 ప్రాజెక్టుల పేర్లు 1. గొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార ప్రాజెక్టు ఫేజ్-2, ఫేజ్-1. 3.తోటపల్లి బరాత్స్ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు జంఝావతి ప్రాజెక్టు, 4. తోట వెంకటాచలం పుష్కరం L.I.S., 5.ముసురుపల్లి ప్రాజెక్టు 6.భూపతిపాలెం 7.వెంకట నగరం L.I.S., 8.తాడిపూడి L.I.S., 9. కె.యల్.రావు సాగర్ పులిచింతల ప్రాజెక్టు 10.తెలుగుగంగ ప్రాజెక్టు 11. మోడ్రనైజేషన్ ఆఫ్ పులివెందుల బ్రాంచ్ కెనాల్ 12. చిత్రావతి రైట్ మెయిన్ కెనాల్ ఆల్సో మేడ్ లింగాల కెనాల్ 13. గాలేరు-నగరి సుజల స్రవంతి 14. మోడ్రనైజేషన్ ఆఫ్ మైలవరం కెనాల్స్ 15. యస్ఆర్‌బిసి 16. గురు రాఘవేంద్ర L.I.S. 17. కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు 18.సోమశిల ప్రాజెక్టు 19. చౌటుపల్లి హనుమంతరెడ్డి L.I.S., స్పీకరుగారి తాతగారి పేరుతో వున్న ప్రాజెక్టు 20. జె. చొక్కారావు, G.L.I.S., 21. కిన్నెరసాని 22. పాలెంవాగు 23. గొల్లవాగు 24.రేలివాగు 25. నీలివాయి 26. కొమురం భీమ్ 27. మత్తడివాగు

ఇవాళ ఇవన్నీ కూడా ఇప్పటికే పూర్తయిన 12గాక ఈ 27 ప్రాజెక్టులు వచ్చే సంవత్సరం మార్చికల్లా పూర్తిచేస్తాము. ఈ 27 + ఆ 12 ప్రాజెక్టులు మొత్తం 39 ప్రాజెక్టులు పూర్తి చేస్తాము. 74 ప్రాజెక్టులలో నుండి 39 పోతే ఇంకా మిగిలినవి ఎన్నండీ? ఇక 35 ప్రాజెక్టులు వుంటాయి. ఆ 35 ప్రాజెక్టులలో కూడా ఈ పెద్ద పెద్ద ప్రాజెక్టులు వున్నాయి. ప్రాణహిత, చేవెళ్ల కానివ్వండి, దుమ్ము గూడెం టేల్ పాండ్ కానివ్వండి, పోలవరం కానివ్వండి, రాజీవ్ సాగర్ లిఫ్ట్ కానివ్వండి, ఇందిరా సాగర్ లిఫ్ట్ కానివ్వండి. మహబూబ్ నగర్‌కు సంబంధించి నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమ, కోయిల్‌సాగర్ లాంటివి కానివ్వండి. ఇంకా SRSP-2, ఫ్లడ్ ఫ్లో ఇవన్నీ కానివ్వండి. ఇటువంటి ప్రాజెక్టులు అన్నీ కూడా, మిగిలిన 35 ప్రాజెక్టులు అన్నీ కూడా వచ్చే మార్చి లోపల పూర్తి చేయలేము కానీ తరువాత మూడు సంవత్సరాలలో తప్పనిసరిగా పూర్తి చేస్తాము. అవి పూర్తి చేసేంతవరకూ కూడా మమ్ములనే అధికారంలోకి పెడతారు ఈ రాష్ట్ర ప్రజలు, ఎందుకంటే వాళ్లు చూస్తున్నారు. అందులో ఏ మాత్రం తేడా వుండదు. ఎందుకంటే అంతకుముందు అధికారంలో వున్న పార్టీలు, ప్రభుత్వాలు ఏ మేరకు ప్రాజెక్టులు కట్టాయి? ఇవాళ అధికారంలో వున్న ప్రభుత్వాలు ఏ మేరకు ప్రాజెక్టులు కట్టాయి అనే విషయం చూస్తున్నారు. మాకు నమ్మకం వుంది, విశ్వాసం వుంది. అధ్యక్షా, చరిత్ర తయారు చేస్తున్నాము. We are writing the History.

( తెలుగుదేశం శాసనసభ్యుల నుండి అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : క్రైం రిపోర్టులు, కాగ్ రిపోర్టులు.

శ్రీ ఈ. దయాకరరావు : నాగార్జునసాగర్ కూడా మీరే పూర్తి చేశారా? అది మర్చి పోయారు చెప్పండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మొన్న గర్జనలో నేను ఏ విధంగా ప్రాజెక్టుల పేర్లు చదివానో అదే విధంగా ఈ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు 93 బి.సి. ఉప కులాల పేర్లు చదివారు. ఈ బిసి ఉప కులాలు 93 వున్నాయని కొత్తగా తెలిసిందా? లేక ఇంతకు ముందే కూడా తెలిసిందా ఆయనకు? అధికారం పోయినప్పటి నుండీ బిసిల ప్రాబ్లమ్స్ ఎక్కువగా తీసుకుంటున్నారు. హాస్టళ్లకు వెళ్లిపోతున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తి ఏమో నాకు సరిగా గుర్తులేదు. 380 మంది ఆడపిల్లలు వున్న హాస్టల్‌లో కేవలం నాలుగు బాత్‌రూంలు,

టాయిలెట్స్ వున్నాయి. ఏ విధంగా బ్రతుకుతారు వాళ్లు అక్కడ? ఇదేమైనా కొత్తగా వచ్చిందా? లేక వారు అధికారంలో తొమ్మిది సంవత్సరాలు వున్నప్పుడు అదే 380 మంది వున్నారు. అదే నాలుగు బాత్‌రూంలు వున్న విషయం వారికి తెలియదా? కానీ వాళ్లకు, మాకు తేడా ఒకటి అధ్యక్షా. ఏదైనా ఒక విషయం మా దృష్టికి వచ్చినప్పుడు వెంటనే దానికి సంబంధించి నివారణా ఏర్పాట్లు చేయగలుగుతాము. నేను నాలుగైదు మాసాల క్రితం హాస్టల్‌కు వెళ్లినప్పుడు మహబూబ్ నగరో, రంగారెడ్డినో నాకు సరిగా గుర్తు లేదు. పోయినప్పుడు మాటలలో, పిల్లలతో మాట్లాడుతున్నప్పుడు వాళ్లకు సంవత్సరానికి ఇచ్చేది రెండు జతలు అనే విషయం నాకు అప్పుడు తెలిసింది, అంతకు ముందు నాకు తెలియదు. ఆ రెండు జతలు ఇస్తే ఒక జత ఉతుక్కోవాలి, ఆరేసుకోవాలి. మరో జత ఏ కొంచెం చిన్న పొరపాటు అయినా, ఒక రోజు ఉతుక్కోలేకపోయినా మరుసటి రోజు వేసుకోడానికి ఉతికిన బట్టలుండవు. కాబట్టి కనీసం నాలుగు జతల దుస్తులైనా వుండాలని చెప్పి ఆ రోజు అన్నాను, ఈ రోజు బడ్జెట్‌లో చేశాను, మొన్న ప్రెజెంట్ చేసిన బడ్జెట్‌లో ఏర్పాటు చేశాను.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఈ. దయాకరరావు : మేము చెప్పాము కాబట్టి మీకు గుర్తు వచ్చింది.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : ఈ 380 మంది ఆడపిల్లలకు నాలుగు టాయిలెట్స్ వున్నాయనే విషయం వారు 9 సంవత్సరాలు అధికారంలో వున్నప్పుడు తెలియనే తెలియదు. తెలుసుకొనే ప్రయత్నం వాళ్లు చేయలేదు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఈ saturation అనే concept ఇప్పుడు ఇందిరమ్మ గృహాలలో పెట్టాము. పెన్షన్‌లు ఇస్తున్నాము. ఇళ్లు లేని వారికి ఇళ్లు కట్టే ఏర్పాట్లు చేస్తున్నాము. ఇందులో పార్టీకి సంబంధించి తేడా లేదు, రంగుకు సంబంధించి తేడా లేదు, కులానికి సంబంధించి తేడా లేదు, మతానికి సంబంధించి తేడా లేదు. ఇవేవీ తేడాలు చూడకుండానే ఈ saturation అనే concept ఈ రాష్ట్రంలో ప్రభుత్వంనకు ప్రజలు ఇచ్చిన అవకాశం. మాకు అధికారం కట్టబెట్టిన ప్రజలందరి పట్ల మేము మా బాధ్యతలు నిర్వహించాము. ఇందులో మాకు ఓటు వేసిన వాడా, కాదా అనేది చూడడం పాపమని అనుకున్నాము. ఇంతకు ముందు ఎప్పుడైనా కూడా, నేను అడుగుతున్నాను. 9 సంవత్సరములు అధికారంలో మీరు వున్నప్పుడు ఎప్పుడైనా ఇటువంటి ఆలోచనలు మీకు వచ్చాయా అని అడుగుతున్నాను.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించి గడచిన మూడున్నర సంవత్సరాలలో దాదాపు 290 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బీదవాళ్లకు అడిగిన వాళ్లకు ఇచ్చాము. ప్రతిపక్షాలకు సంబంధించిన సభ్యులందరినీ నేను అడుగుతున్నాను. ప్రతిపక్షాలకు సంబంధించిన సభ్యులు స్వయంగా ఏ రోజైనా నా దగ్గరకు వచ్చినా, లేదా ఏ ఒక్క ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యుడైనా ఉత్తరం రాసి పంపించినా నేను ఏ ఒక్కరికి అయినా కాదని అన్నానా? చంద్రబాబు నాయుడు గారూ, మీ మనస్సాక్షిని మీరు ప్రశ్నించుకోండి. మీరు అధికారంలో వున్న 9 సంవత్సరాలలో మా పార్టీకి సంబంధించిన ఏ ఒక్కరికైనా సి.యం. రిలీఫ్‌లో పది రూపాయలు ఇవ్వమని మీ దగ్గరకు వస్తే మీరు ఎవరికై ఇచ్చారా అనేది మీ మనస్సాక్షిని మీరే ప్రశ్నించుకోండి.

మ. 12.50

అధ్యక్షా, అధికారంలో ఉన్న ప్రతి క్షణం నాకు మహాత్మా గాంధి గారు చెప్పిన సూక్తి ఎప్పుడూ గుర్తు వస్తూనే ఉంటుంది. నీవు ఏ పనైనా చేద్దామనుకుని, ఆ పని చెయ్యాలా వద్దా అని అనుమానం వచ్చినప్పుడు సమాజంలో అట్టడుగున ఉన్న వాడి మొహం గుర్తు తెచ్చుకో! నీవు చేస్తున్న పని వల్ల అట్టడుగున ఉన్న వాడి మొహంలో చిరునవ్వు వస్తుంది అనుకుంటే వెంటనే చెయ్యమన్నాడు మహాత్మా గాంధి. అది నాకు ఎప్పుడూ గుర్తొస్తూనే ఉంటుంది.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి కేంద్రప్రభుత్వంలో వెనుకబడ్డ కులానికి చెందిన వాడు ఒక్కడు కూడా మంత్రిగా లేడని ఆయన చాలా బాధపడిపోతున్నాడు. ఆయన పార్టీకి సంబంధించిన పార్లమెంట్ నాయకుడు ఒక వెనుకబడ్డ కులానికి సంబంధించిన వాడు స్పీకర్ కావడానికి, మంత్రి కావడానికి అవకాశమున్నా వారికి ఆ పదవి కట్టబెట్ట లేదు. మరో పవర్ సెంటర్ రాకూడదని ఆయన పార్టీకి సంబంధించిన ఒక్క పార్లమెంట్ సభ్యుడిని కూడా మంత్రిని చెయ్యలేదు. ఈ రాష్ట్రానికి సంబంధించిన రీజనల్ పార్టీకి నేను అధినేతను, నేను తప్ప మరొకరు రాకూడదనే ఆలోచన ఆయనకు ఉంది. ఆ ఆలోచన ఉండబట్టే ఎన్.డి.ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, వారికి సంపూర్ణమైన అధికారం ఉన్నప్పటికీ, వారి పార్టీకి సంబంధించిన ఎం.పీలు అరడజను మంది మంత్రులు కావడానికి అవకాశం ఉన్నా చెయ్యలేదు. ఆయన పార్టీకి సంబంధించిన పార్లమెంట్ నాయకుడికి, ఒక వెనుకబడ్డ కులానికి సంబంధించిన వాడికి పెద్ద మనిషి కావడానికి అవకాశమున్నా ఎందుకు చెయ్యలేకపోయారని అడుగుతున్నాను.

అధ్యక్షా, మా పార్టీకి సంబంధించి, ముఖ్యమంత్రి ఒక వర్గానికి సంబంధించిన వాడైతే మరో వర్గానికి సంబంధించిన వాడిని పి.సి.సి ప్రెసిడెంట్‌గా చేసే ఆనవాయితీ మాకుందని మనవిచేస్తున్నాను. సాంఘిక న్యాయం, బీద, బలహీన, బడుగు వర్గాల వారి ఆర్థిక సాంఘిక ప్రగతి గురించి మేము వాళ్ల దగ్గర పాఠాలు నేర్చుకునే గతి పట్టలేదని సవినయంగా మనవిచేస్తున్నాను.

మీరు ఇంకెవరినైనా అంటే అర్థం ఉండేది ప్రతిపక్షనాయకుడు గారు ! మీరు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు. కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో 1960 సంవత్సరంలోనే, కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్స్ ఇవ్వకముందే, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా విద్యలోనే కాకుండా ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్స్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా అని అడుగుతున్నాను. మీ దగ్గర మేము పాఠాలు నేర్చుకోవాలా అండీ ? కేంద్ర మంత్రి వర్గంలో మంత్రులు ఒక రాష్ట్రానికి సంబంధించిన వారు బి.సిలు ఉన్నారా అని చూడరు. అట్లాగే ఈ రాష్ట్రానికి సంబంధించిన మంత్రుల విషయంలో, ప్రతి జిల్లాలో వెనుకబడిన కులానికి సంబంధించిన వారు ఉన్నారా లేరా అని చూడడానికి వీలు లేదు. ఉదాహరణకు మెదక్ జిల్లాకు సంబంధించిన మంత్రులు ముగ్గురూ వీకర్ సెక్షన్స్‌కి సంబంధించిన వారే. నెల్లూరు జిల్లాకు సంబంధించిన మంత్రులు ఇద్దరూ ఫార్వార్డ్ కాస్ట్‌కు సంబంధించిన వారే అదే విధంగా వరంగల్ జిల్లాకు సంబంధించిన మంత్రులు బి.సిలకు సంబంధించిన వారే. నల్గొండ జిల్లాకు సంబంధించి ఇద్దరు మంత్రులుంటే ఇద్దరూ ఫార్వార్డ్ కాస్ట్‌కు సంబంధించిన వారే. నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన మంత్రులు ఇద్దరుంటే, ఇద్దరూ వీకర్ సెక్షన్స్‌కి సంబంధించిన వారే, కర్నూల్‌కి సంబంధించి ఒక మంత్రి ఉంటే ఆ ఒక్కరూ వీకర్ సెక్షన్‌కి సంబంధించిన వారే ! ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇద్దరు మంత్రులుంటే ఇద్దరూ వీకర్ సెక్షన్‌కి సంబంధించినవారే ! ఓవరాల్‌గా మా దగ్గరున్న నలభై మంది మంత్రుల్లో మెజారిటీ మంత్రులు వీకర్ సెక్షన్‌కి సంబంధించిన వారవునో కాదో చూడమనండి. నాకు తెలిసి subject to correction, నలభై మంది

మంత్రుల్లో కనీసం ఇరవై రెండు మంది వీకర్ సెక్షన్‌కి సంబంధించినవారే. వారికిచ్చిన పోర్ట్‌ఫోలియోస్ కూడా చూడండి. రెవెన్యూ, ఇరిగేషన్, కమర్షియల్ టాక్సెస్, హెల్త్ ఇవన్నీ చూడండి. ఎన్ని పోర్ట్‌ఫోలియోలు వీకర్ సెక్షన్స్‌కి సంబంధించిన వారికి ఇచ్చామో ఒకసారి చూడండి. మేము ఏమైనా చిన్న చిన్న పోర్ట్‌ఫోలియోలు ఇచ్చామా? అగ్రికల్చర్ పోర్ట్‌ఫోలియో ఎవరి దగ్గర ఉంది? ఇండస్ట్రీస్, పవర్, ట్రాన్స్‌పోర్ట్ ...........

ఆ, ఆ ....... ట్రాన్స్‌పోర్ట్ పోర్ట్‌ఫోలియో బి.సి వారికి ఇవ్వలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, దయచేసి గమనించమనండి. భారతదేశం కాని, భారతదేశం కంటే ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా ముందుకు వెళ్లడానికి కారణం కేంద్రప్రభుత్వ విధానాలు. మన అదృష్టవశాత్తు మంచి మానిటరీ ఎకానమిస్ట్ అయిన మన్మోహన్ సింగ్ గారు ప్రైమ్ మినిస్టర్‌గా ఉన్నారు. వ్యవసాయానికి సంబంధించిన క్రెడిట్ కాకుండా బ్యాంకింగ్ క్రెడిట్ సిస్టమ్స్‌ను బాగా అభివృద్ధి చెయ్యాలని ఆయన అన్నారు. బ్యాంకింగ్ క్రెడిట్ ముప్పై మూడు శాతం పెరిగింది. అంతకు ముందు ఏడు సంవత్సరాలలో అది కేవలం 11 శాతమే పెరిగింది. భారతదేశానికి సంబంధించి బ్యాంక్ లెండింగ్, 2004 సంవత్సరంలో 8.9 లక్షల రూపాయలుంటే ప్రస్తుత సంవత్సరం పంతొమ్మిదిన్నర లక్షల కోట్ల రూపాయలయ్యింది.

అధ్యక్షా, ఇన్‌ఫ్లేషన్ పెరగకుండా, ఎంత ఎక్కువగా బ్యాంకింగ్ క్రెడిట్ పెరగగలిగితే అంత మేలు ఉంటుందని మన్మోహన్ సింగ్ గారు రుజువు చేశారు. డబ్బనేది సామాన్య మానవుడి దగ్గర అవైలబుల్‌గా ఉంటే, క ంజమ్షన్ లెవల్స్ పెరుగుతాయి. దాని వల్ల మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో క్రెడిట్ కూడా పెరుగుతుంది. అందుకే, గడచిన మూడున్నర సంవత్సరాలలో రాష్ట్ర, దేశ అభివృద్ధి కూడా దాదాపు పది శాతం పెరిగింది. అంతకు ముందు దశకంలో కేవలం ఆరు శాతం మట్టుకే ఉంటే, ఈ నాలుగు సంవత్సరాలలో పది శాతం పెరగడానికి కారణం నేను మొట్టమొదట చెప్పినట్లుగా భగవంతుని దయ. రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఇందిర క్రాంతి పథకం, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ఇండస్ట్రీస్ ప్లాన్, సాచురేషన్ కాన్సెప్ట్ కానివ్వండి వాటి విషయంలో, డెవలప్‌మెంట్‌లోనూ, సంక్షేమం లోనూ ఎక్కువగా డబ్బులు ఖర్చు పెట్టడం జరిగింది.

మ.1-00

మూడవది భారత ప్రభుత్వం తీసుకున్న మానిటరీ విధానాలని మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేయగలిగాం కాబట్టే ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో బాగా ప్రగతి సాధించాం కాబట్టే మన రాష్ట్రంలో క్రెడిట్ డిపాజిట్ రేషియో 120:100 ఉంది. భారతదేశానికి సంబంధించిన క్రెడిట్ డిపాజిట్ రేషియో కేవలం 60:100 ఉంది. అంటే బ్యాంకులు ప్రభుత్వానికి అరవై రూపాయల అప్పు ఇస్తే వంద రూపాయల డిపాజిట్ తీసుకుంటున్నాయి. కానీ మన రాష్ట్రానికి సంబంధించి బ్యాంకులు వంద రూపాయలు డిపాజిట్ తీసుకొని నూట ఇరవై రూపాయలు ఇచ్చాయి. ఆ విధంగా అభివృద్ధి జరిగింది కాబట్టే రూరల్ క్రెడిట్ రేషియో బాగా ఉంది. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల్లో రూరల్ క్రెడిట్ రేషియో 60:100 ఉంటే ఇక్కడ 120:100 ఉంది. Because of farmers getting more agricultural loans, మనం మొత్తంమీద ప్రగతి సాధించగలిగాం. ఈ సంవత్సరం 11 శాతం అభివృద్ధి ఉంది. ఆ వివరాలలోకి వెళితే చాలా సమయం పడుతుంది.

(అంతరాయం)

భారతదేశం మొత్తంలో మన రాష్ట్రంలోనే పర్ క్యాపిటా ఇన్‌కం పెంచడం జరిగింది. గడచిన 7,8 సంవత్సరాల కాలంలో భారతదేశంలో ఉన్న పర్ క్యాపిటా రేటు కంటే మన రాష్ట్రంలో తక్కువ ఉండేది. కానీ ఇప్పుడు అది కూడా పెరిగింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి బాగా పెరిగింది. మొత్తం మీద మూడు, నాలుగు సంవత్సరాలలో మేం చేపట్టిన వ్యూహం ఫలించింది. రాష్ట్రంలో సాధారణంగా అన్ని వర్గాలవారికి ప్రయోజనం చేకూరింది. ఇంతకు ముందు చెప్పినట్లుగా నిజంగా ఇదే విధమైన పదిశాతం పెరుగుదల రేటు చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో జరిగి ఉండినట్లయితే ఎంతో హైక్ (పెరుగుదల) వచ్చేది.

(శ్రీ ఇ.దయాకరరావునుంచి అంతరాయం)

చంద్రబాబు నాయుడుగారు అయిదు శాతం గ్రోత్ రేటుకే దావోస్ వెళ్లి డ్రీమ్ క్యాబినెట్ మెంబర్ అయ్యాడు. పదిశాతం గ్రోత్ రేట్ ఉండే అప్పుడు డ్రీమ్ క్యాబినెట్‌కు ఛైర్మన్ అయ్యేవాడు. ఇవాళ ప్రపంచంలో చాలా పెద్ద రెసిషన్ అమెరికాలో ఉంది. పది శాతం గ్రోత్ రేట్ మన రాష్ట్రంలో అప్పుడే ఉంటే అమెరికాకు సంబంధించిన ఫెడరల్ రిజర్వ్ ఛీఫ్ బెన్ హాంక్ వెంటనే చంద్రబాబు ఇంటర్వ్యూ తీసుకొని ప్రత్యేక విమానం తీసుకొని ఇక్కడికి వచ్చి ఇంత ప్రగతి ఎలా సాధించారని అడగడానికి వచ్చేవారు. కానీ దురదృష్టం. ఇప్పుడు నిజంగా పది శాతం పెరుగుదల ఉంది కాబట్టే ఆర్థికాభివృద్ధి బాగా కనిపిస్తుంది. మహాత్మా గాంధీగారు కలలు కన్నట్లుగా ప్రతి పేదవాడి కంటిలో కన్నీటి చుక్క కూడా రాకుండా ఉండడానికి ఇటువంటి పరిస్థితి మరో పది సంవత్సరాలు ఉంటే బాగుంటుంది. ఇలాంటి పరిస్థితి మరో పది సంవత్సరాలు ఉంటే ఈ రాష్ట్రంలో పేదవాడు ఉండడు.

(శ్రీ డి.నరేంద్రకుమార్‌నుంచి అంతరాయం)

వ్యవసాయానికి సంబంధించి ఈ మధ్య కాలంలోనే బాగా అభివృద్ధి జరిగింది. అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలు వ్యవసాయం పూర్తిగా దండుగ అన్న వారు ఇవాళ రైతాంగానికి అత్యంత సన్నిహితులమని అనిపించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

(అంతరాయం)

నిజంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రంలోనూ, దేశంలోనూ వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉంది. వ్యవసాయదారులు కనీసం బతకడానికి కూడా అవకాశాలు లేని పరిస్థితులు ఉన్నాయి. రైతుల ఆత్మహత్యల వార్తలు ప్రతిరోజూ వార్తాపత్రికల్లో వచ్చేవి. బతికి బట్టగట్టాలంటే సాధ్యమయ్యే పని కాదు.

(అంతరాయం)

అటువంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల్లో రెండు సంవత్సరాలు మినహా ఏడు సంవత్సరాలు కరవు వస్తే, ఆ కరవుతోబాటు రాష్ట్ర ప్రభుత్వం సేద్యపు నీటి రంగానికి సంబంధించిన ఏ విధమైన మేలు చేయకపోగా, చివరకు రైతాంగానికి వ్యవసాయానికి సంబంధించి ఒక్కో హార్స్‌పవర్ విద్యుత్‌కు రు.250 నుంచి రు.500 కరెంటు బిల్లు కట్టలేక ఒక్కో రైతు పది, ఇరవై, నలభై వేలు కరెంటు బకాయిలు చెల్లించవలసి వచ్చిన పరిస్థితుల్లో రైతులను జైలుపాలు చేసిన పరిస్థితులు చూశాం. అటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు పదవీ ప్రమాణ స్వీకారం చేసిన నిమిషాలలోనే హామీన నెరవేర్చిన ఘనత మాది అని సవినయంగా మనవిచేస్తున్నాను. మా ప్రభుత్వం 1330 కోట్ల రూపాయల కరెంటు బకాయిలను రద్దుచేసింది. ఆ రోజునుంచి ఈరోజువరకు ప్రతి సంవత్సరం దాదపు 1300 కోట్ల యూనిట్ల

విద్యుత్తును ఉచితంగా రైతులకు ఇస్తున్నాం. యూనిట్ ధర సగటున రెండున్నర రూపాయలు వేసుకున్నా కూడా దాదాపు మూడు వేల కోట్ల రూపాయల విలువైన కరెంటు ఎంత ఖర్చు అయినా లెక్కచేయకుండా ఇస్తున్నామా, లేదా అని అడుగుతున్నాను. మేం ఇచ్చాం కాబట్టే గర్వంగా చెప్పగలుగుతున్నాం. బోరుబావుల ద్వారా, మోటార్లద్వారా వ్యవసాయం చేసుకుంటున్న దాదాపు ఇరవై ఐదు లక్షల మంది రైతులు..................

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ సీట్లనుంచి లేచి నిలబడి ముఖ్యమంత్రిగారూ, అసత్యాలు చెప్పవద్దు అని నినాదాలు చేయసాగారు)

మ.1.10

(INTERRUPTIONS)

SRI K.ROSAIAH: I beg to move under sub-rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly that the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House...

(INTERRUPTIONS)

రామకృష్ణుడుగారూ, మీరు ఒక మాట చెప్పండి. జరిగిన దానిని సరిదిద్దుకొని సభను సజావుగా నడుపుకొందామంటే మాకు ఈ మోషన్ మూవ్ చేయవలసిన అవసరం రాదు. మీరు చెప్పండి. సభ మొదలైన దగ్గరనుంచి మధ్యలో ఎన్నిసార్లు , ఒకరు కాదు, సామూహికంగా వచ్చి ఇలా చేస్తుంటే అనుభవం కలవారిగా మమ్మల్ని ఏం చేయమంటారో మీ సలహా చెప్పండి. ఏం చేయమంటారు? ఇందాకటినుంచి చూస్తున్నాం. ఇలాంటి వాతావరణం రాకూడదని, తీర్మానం పెట్టవలసిన అవసరం రాకుండా ఉండాలని నేను మనసారా కోరుకుంటున్నాను. కానీ కంపెల్ చేస్తే ఎట్లా?

MR.SPEAKER: Ramakrishnudu Garu, after my repeated appeals, అప్పుడు కూడా చెప్పాను there is definitely a difference of opinion. దానిలో రెండో మాట లేదు. But you will have an opportunity. మీరు మీ నిరసన గానీ, క్లారిఫికేషన్‌గానీ మరలా చెప్పండని చెప్పాను. సభా నాయకుడు చెప్పిన ప్రతి విషయానికి వెంటనే స్పందించాలని, క్లారిటీ కావాలని అంటే it is not possible. My appeal to the Members was to kindly be restraint. మీకు అవకాశం ఇచ్చినపుడు, మీరు మీ అభ్యంతరాలను చెప్పండి. You can put forward your views. That is the way it has to go. లేదు అంటే, వారు స్పీచ్ కంప్లీట్ కావద్దు అంటే, the House has no other option but to move the Motion. Kindly understand.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సమాధానం పూర్తి కావాలి. అందుకు అభ్యంతరమేమీ లేదు. అయితే, ముఖ్యమంత్రిగారు మొదట్లో మాట్లాడుతున్నప్పుడే అవసరమైతే మీరు బయటికి వెళ్లండని ప్రస్తావించారు. మేం ఇక్కడ ఉండగా ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడం ఇష్టం లేదు కాబట్టే వారు మొదట్లో అలా చెప్పారని తెలుస్తుంది. అందుకు తగ్గట్లుగానే మోషన్ ప్రతిపాదించడం జరిగింది.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

MR.SPEAKER: Ramakrishnudu Garu, you are getting the taste of your own medicine.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ప్రతిపక్షం లేకుండా ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పుకోవాలనే ప్రయత్నానికి ప్రభుత్వం రావడం మంచిది కాదు. తీర్మానం ప్రతిపాదిస్తే మేం భయపడం. మాకు ఉండే ఆందోళన ఒకటే. బీసీ గర్జన గురించి, రైతు గర్జన గురించి, సభ బయట జరిగిన విషయాల గురించి మాట్లాడతారు. మేం ప్రశ్నించినదానికి ఒక్కదానికీ సమాధానం చెప్పడంలేదు. ఇప్పటికే వారు సమాధానం చెప్పడం ప్రారంభించి మూడు గంటలయింది. అయితే, సాధారణంగా ముఖ్యమంత్రిగారికి మధ్యాహ్నం 1.30 కాగానే ఆకలి వేస్తుంది. సభ్యులు అడిగిన దానికి సమాధానం, ఆ ప్రస్తావనే లేకుండా ముఖ్యమంత్రిగారు ఏవో చెప్పుకుంటూ వస్తున్నారు. సత్యదూరమైన మాటలు వచ్చినపుడు సభ్యులలో ఆందోళన వస్తుంది. ఈ సమయంలో ప్రభుత్వా నికి ఓపిక ఉండాలి. మా భావాలను అర్థం చేసుకోవాలి. వీలైతే బయటికి పంపించేందుకు మా అధికారాన్ని ఉపయోగించుకుంటాం, మాకు రూల్స్ అక్కరలేదని చెప్పడం భావ్యం కాదు.

మిస్టర్ స్పీకర్ః మీరు మాట్లాడారు, ఇవన్నీ ఎందుకు మాట్లాడుతున్నారని nobody objected. మీ డిమాండ్స్ గానీ, మీ అభిప్రాయాలు గానీ, భావాలు గానీ తెలియజేశారు. You are well within your rights. Government is reacting to it. తరువాత దానిలో అగ్రిమెంట్ రాకపోతే, మీకు అభ్యంతరమేమైనా ఉంటే definitely on the motion you are entitled. You can definitely oppose it. మీకు ఆ హక్కు ఉంది. You avail it. That is the way it should go on. Like I said, it is already 1.15 p.m. నిరంతరాయంగా అంతరాయం వస్తుంటే సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంటుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇదే సభలో నేను మాట్లాడే సమయంలో మధ్యలో ముఖ్యమంత్రిగారు లేచారు, మీరు మైక్ ఇచ్చారు. మంత్రులందరు ఇంటరప్ట్ చేశారు. అప్పుడు మంత్రులను సభనుంచి సస్పెండ్ చేస్తామని మీరు మోషన్ మూవ్ చేసి ఉంటే మేం కూడా సంతోషించేవారం. క్రమశిక్షణ అందరికీ ఒకటే. ప్రతిపక్షాలకు ఒక క్రమశిక్షణ, ముఖ్యమంత్రికి, మంత్రులకు ఒకటా? మేం వ్యవసాయం దండగ అన్నామనే మాట వారు చెప్పారు. నేను ఇదే సభలో చెప్పి ఛాలెంజ్ చేశాను. ఒకసారి ఛాలెంజ్ చేసిన తరువాత మీ దగ్గర ఏమైనా సాక్ష్యం ఉంటే మాట్లాడాలి. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి హుందాతనం తప్పి ప్రతి సారి అలా మాట్లాడితే దానిని ఏమంటారు? అలా మాట్లాడినపుడు మాకు ఆందోళన ఉండదా? అలాంటివి లేకుండా సభను హుందాగా నడిపితే ఈ సమస్య ఉండదు. రోశయ్యగారు లేచి ఇప్పుడే సస్పెండ్ చేస్తామంటున్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మీకు ఇష్టం లేకపోతే వెళ్లండి, వెళ్లి బయట టీవీలు ఉంటాయంటున్నారు. వారు చెబితే మేం ఎక్కడికీ వెళ్లం. ప్రజలు ఎన్నుకుని పంపిస్తే ఇక్కడ సభకు వచ్చాం. మా బాధ్యతలు మాకు తెలుసు. కానీ శాసనసభా వ్యవహారాల మంత్రిగారు ఐదు నిమిషాలకొకసారి లేచి నేను మోషన్ మూవ్ చేస్తానంటారు. ఏమని మూవ్ చేస్తారు? శాశ్వతంగా మూవ్ చేస్తారా? మిమ్మల్ని ఇక్కడకు శాశ్వతంగా రాకుండా ప్రజలు మూవ్ చేసే రోజు వస్తుంది. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. మాకు అధికారం ఉంది కాబట్టి ఐదు నిమిషాలకొకసారి మూవ్ చేస్తామంటే ఏమని భావించాలి? మంద బలంతో రాజకీయం చేయలేరు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షానికి ఎంత బాధ్యత ఉందో, ప్రతిపక్షానికి అంతే ప్రత్యేక బాధ్యత ఉందని గుర్తుపెట్టుకోవాలని అధికార పక్షాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః గౌరవసభ్యులందరూ అబ్జర్వ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారి ప్రసంగం మొదలైన దగ్గరనుంచి నేను చెబుతూనే ఉన్నాను. అంతరాయం కలిగించవద్దని చెప్పాను. మీరు చూస్తూనే ఉన్నారు. ప్రతి ఆరు, ఏడు నిమిషాలకు ఒకసారి అంతరాయం కలిగిస్తున్నారు. I have been telling. మీరు కూడా చూశారు. మొన్న కూడా మీరు మాట్లాడే సమయంలో whenever you have yielded, it was allowed. Even now, whenever the Leader of the House yielded, you have an opportunity. మీరు yield అయినపుడు they got the opportunity. మీరు మాట్లాడే సమయంలో రాకూడదని మీకు ఉంటుంది. ఆ అవకాశం మీకు ఉంటుంది. మీరు yield కానపుడు ఆ హక్కు మీకుంటుంది. If you want to yield, yes, then the other person who is trying to clarfiy or intervene, వారికి అవకాశం వస్తుంది. But what is happenning today? ఇప్పటికే ఇరిటేషన్ లెవల్‌కు చేరుకున్నారు. It cannot be like that. I am not going into the subject. వారు పూర్తిచేసిన తరువాత whatever objections you have, kindly raise it అని చెబుతూనే ఉన్నాను. When there is no scope, yes when there is no agreement, you have the option of opposing the motion. ఆ అవకాశం మీకు ఉంటుందని చెప్పాను. Kindly avail that. And ultimately, when the Minister for Finance & Legislative Affairs when he said yes, I have to move the Motion. నేను మొదటినుంచి హెచ్చరిస్తూనే ఉన్నాను. ఒక పరిధి వరకు we can tolerate it. After that, రాజ్యాంగ అవసరం ఉంది. We have to complete the business. అజెండా స్టార్ట్ చేయాలి. ఇవన్నీ అవసరాలున్నప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వం we have to move forward. Kindly cooperate. We want all the Members to be in the House. టీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసే ముందు కూడా వారికి అప్పీల్ చేసి చర్చలో పాలుపంచుకోమని కోరాను. But when there is no other option, the Chair is compelled for this.

(INTERRUPTIONS)

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, అచ్చన్నాయుడుగారు ఏదో చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః రోశయ్యగారూ, with due respect to your age, I understand that రన్నింగ్ కామెంటరీ వచ్చినపుడు మీరు వదలివేయండి. Because you come from an era, ప్రతి మాటకు స్పందించాలని మీరు రొటీన్‌గా వస్తుంటారు. But when there is a situation where it is being delibeately done, my request is to ignore it.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, ఒకవేళ నా మాటలో గానీ, ప్రవర్తనలోగానీ పొరపాటున ఏమైనా తప్పు జరిగితే సరిదిద్దుకోడానికి ఎప్పుడూ తయారుగా ఉన్న నేను ఎప్పుడూ అధ్యక్ష స్థానాన్ని ధిక్కరించేవాడిని కాను. మీ ఆదేశాలను శిరసావహిస్తాను.

మ.1.20

అధ్యక్షా, మంచో, చెడో శాసన సభా వ్యవహారాలు చూసే బాధ్యత ముఖ్యమంత్రి గారు నాకు అప్పగించారు. నేను శాసనసభలో ఉండి శాసన సభా కార్యక్రమాలను తమ దృష్టికి గానీ, సభ దృష్టికి గానీ పదే పదే తీసుకు వస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగం పైన చర్చ పూర్తయి 15 వ తారీఖునే ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలి. ఈ రోజు 19 వ తారీఖు. ఇవాళైనా జవాబు చెప్పేందుకు ఆస్కారం లేకుండా ఇక్కడ కార్యక్రమాలు సాగుతూంటే నన్ను అలాగే చూస్తూ కూర్చోమంటారా? మేము ప్రజల దగ్గరికి వెళ్లి మేము శాసన సభను నడపలేక పోతున్నాము అని చెప్పమంటారా? ఎలక్ట్రానిక్ మీడియాలో గానీ, ప్రింట్ మీడియాలో గానీ ఈ

ప్రభుత్వం శాసన సభలో ఇంత బలం ఉండి కూడా నడపలేకపోతుంది అన్న అభిప్రాయం చివరగా వస్తుంది. ఇందాక బాబు గారు మీకు మంద బలం ఉందని అన్నారు, నేను బాబు గారికి ఒక మాట మనవి చేస్తున్నాను, "మీరు ఇక్కడ కూర్చున్నప్పుడు మీకు కూడా మంద బలం ఉండబట్టే ఇక్కడ కూర్చున్నారు కానీ మంద బలం అటు వైపు ఉండగా మీరు ఇటు కూర్చోలేదు" ప్రజాస్వామ్యంలో ఎవరికైతే ఆధిక్యం ఉంటుందో వారు ప్రభుత్వాన్ని నడుపుతారు, కానీ ప్రజాస్వామ్యంలో బలం తక్కువ ఉండి ప్రతిపక్షంలో కూర్చోమని ప్రజలు తీర్పిస్తే మేము చెప్పినట్లే సభ నడవాలి, మేము కూర్చోమంటేనే కూర్చోవాలి, మేము లేవమంటే లేవాలి అని ఆలోచించటం సరియైన పద్ధతి కాదు.

అధ్యక్షా, నేను మనవి చేసేది ఒక్కటే, ముఖ్యమంత్రి గారు జవాబు మొదలు పెట్టినప్పటి నుంచి ఒక్క నిముషమైనా సవ్యంగా మాట్లాడనిస్తున్నారా? మీరే న్యాయం చెప్పండి, ఏక కాలంలో పది మంది, పదకొండు మంది లేచి వీరు ఇట్లా ఆగం చేస్తూ ఉంటే సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తూ ఉంటే ఈ మోషన్ మూవ్ చేయడం సంతోషం కాదు, బాధతో నేను హృదయ ఆవేదనతో ప్రతి రోజు చెబుతున్నాను, నాకీ ఖర్మ పట్టింది ఏమిటి ఇట్లాంటి మోషన్ మూవ్ చేయవలసి వస్తుంది అని. ఇదేమి సంతోషం కాదు, కనుక నేను మనవి చేసేది దయ చేసి ఇప్పటికైనా సహకరించమనండి, ముఖ్యమంత్రి గారి ప్రసంగం కావాలి.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు శీ కె.అచ్చన్నాయుడు చే సభకు అంతరాయం)

వినండి, దయచేసి ముఖ్యమంత్రిగారి వ్యాఖ్యానం వినండి.

MR.SPEAKER: Senior Members, please kindly advise them.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారి జవాబు పూర్తి కావాలి, అప్పుడు వారు సందేహాలు ఉంటే తీర్చుకోవాలి. లక్ష్మయ్య గారు ఒక స్టేట్మెంట్ చేయవలసిన అవసరం ఉంది. అది పూర్తి కాకపోతే రేపొద్దున కాదు, ఇప్పుడే బయటకు వెళ్లగానే లక్ష్మయ్య గారు పారిపోయారు, స్టేట్మెంట్ చేయకుండానే తప్పించుకున్నాడని అంటారు. ఈ నిందలు మాకు పడకుండా కాపాడవలసింది మీరు. దయచేసి సమయాన్ని సవ్యంగా ఉపయోగించేలా చూడండి, ఈ విధంగా సభకు అంతరాయం కల్గిస్తూ ఉంటే తీర్మానం చేయకుండా ఏమి చేయమంటారు.

MR.SPEAKER : We will complete it now. Let the reply be completed.

(ముఖ్యమంత్రిగారి ప్రసంగానికి ఎంత టైము తీసుకొంటారో చెప్పండి అని ప్రతిపక్ష సభ్యులు అడిగారు)

డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, సభను గుర్తుంచుకోమని చెబుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

MR.SPEAKER : He will complete it. Don't worry. Be patient.

డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి : ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా పూర్తి చేస్తాను. అధ్యక్షా, ప్రతిపక్షానికి చెందిన సభ్యులు ఏదన్నా ప్రశ్న అడిగినప్పుడు నేను జవాబు చెప్పడం కాదు. I am replying to a

debate on Motion of Thanks to Governor's Address. కాబట్టి ఇంతకు ముందు యనమల రామకృ ష్ణుడు గారు మాట్లాడుతూ మేము అడిగిన దానికి జవాబు రాలేదు అన్నారు.

(నేను ప్రస్తావించిన విషయానికి సంబంధించి జవాబు రాలేదని శ్రీ యనమల కృష్ణుడు తమ సీట్లో లేచి నిలబడి అన్నారు)

ప్రతిపక్షాలు చాలా మంది మాట్లాడారు. చిన్న, చిన్న ఇస్యూస్ చాలా రెయిజ్ అయి ఉంటాయి, కానీ ఇది గవర్నర్ గారి అడ్రస్ పైన చర్చ కాబట్టి ప్రధానమైన పారామీటర్లలో, in macro levels, how the economy is going, how the State is advancing, how the social welfare activities are being taken care of అనేది జనరల్‌గా మాట్లాడవలసి వస్తుంది. స్పెసిఫిక్‌గా మాట్లాడుకోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయి, we will again talk. డిమాండ్లు ఉన్నాయి, ప్రతి రోజు క్వశ్చన్ అవర్‌లో పది క్వశ్చన్లు వస్తూ ఉంటాయి, స్పెసిఫిక్ ఇస్యూలు చాలా వస్తాయి, కానీ ఇంపార్టెంట్ ఇస్యూ ఏదన్నా ఉంటే తప్పకుండా దాని మీద జవాబు చెబుతాను. This is basically a debate on Motion of Thanks to Governor's Address..

అధ్యక్షా, I am quoting "Vaartha" dated 11.12.1999. " పైసా రాని వ్యవసాయం కన్నా పరిశ్రమలే భేష్ - బాబు " హైదరాబాద్, డిసెంబర్, 10 ప్రభాత వార్త : " వ్యవసాయ రంగం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దగా ఆదాయం వచ్చే అవకాశం కనిపించనందున పారిశ్రామిక రంగంపై ఎక్కువ శ్రద్ధ తీసుకొని ఆదాయాన్ని మెరుగు పరచుకోవాలని యోచిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు, రైతులకు కూడా ఇకపై వ్యవసాయం నుండి ఆదాయం వచ్చే పరిస్థితి లేనందున వారిని కూడా పరిశ్రమల వైపు మళ్లించాల్సి ఉందని ఆయన అన్నారు ", శుక్రవారం NTR Trust Bhavan లో నెల్లూర్, చిత్తూర్, రాజంపేట, గుంటూరు, బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గాల పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ నాయకులతో జరిపిన సమీక్షా సమావేశర జరిపిన సందర్భంగా ఆయన దాదాపు రెండు గంటల సేపు ప్రసంగించారు " అధ్యక్షా, దయచేసి గమనించండి, ఆయనేమన్నారు, వ్యవసాయంలో ఆదాయం వచ్చే దానికి అవకాశాలే లేవు కాబట్టి......

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులచే సభకు అంతరాయం)

ఇందులో తేడాను గమనించవలసిందిగా కోరుచున్నాను. నేను దీనికి సంబంధించిన తేడాను మాత్రమే చూపించడానికి ప్రయత్నిస్తున్నాను. ఇవాళ వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండుగ అనే పద్ధతి లో మేము ప్రయత్నం చేస్తున్నాము.

(అధికార పార్టీకి చెందిన సభ్యులు బల్లలు చరిచారు)

నేను ఇంతకు ముందు చెప్పిన విషయాలు కూడా దయచేసి గమనించండి అధ్యక్షా. ఇవాళ రాష్ట్రంలో అన్ని రంగాల్లో అత్యధికంగా బాగా సమర్ధవంతులుగా మంచి పారిశ్రామికవేత్తలు గానో లేకపోతే అన్ని రంగాల్లో అగ్రగణ్యులుగా కనబడుతున్న వారందరు కోస్తా, ఆంధ్రాలకు సంబంధించిన నాలుగైదు జిల్లాల వాళ్లే కావడానికి కారణం అక్కడ వ్యవసాయం బాగా అధికంగా ఆదాయాలు వచ్చి ఆ వచ్చిన అధిక ఆదాయాల్లో కొంత వ్యవసాయాన్ని కంటిన్యూ చేసుకొని మిగిలిన ఆదాయాన్ని మరో రంగం వైపు పెట్టి అదొక స్టార్టింగ్ పాయింటుగా ముందుకు వచ్చిన వాళ్లు, అదే విధమైన పద్ధతుల్లో మొత్తం రాష్ట్రంలో రావాలని వివిధ రకాలైన వ్యవసాయాన్ని మరింత రెమ్యునరేటివ్‌గా చేసే ప్రయత్నాన్ని చేస్తున్నాం. చాలాసార్లు నేను చెప్పాను, పరిశ్రమలతో పోల్చుకుంటే

వ్యవసాయ రంగానికి గ్రోత్ తక్కువే ఉంది, వ్యవసాయ రంగంపైన ఆధారపడిన వారు ఎక్కువగా ఉన్నారు. వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ వారి నెంబర్ తగ్గాలంటే ఎట్లా? వ్యవసాయంలో ఆదాయం ఎక్కువ వచ్చేట్లు చేసుకోవాలి ఒకవైపు, వ్యవసాయం మీద ఆధారపడ్డ వారి స్ట్రెంత్ తగ్గాలి మరొక వైపు వ్యవసాయాన్ని ఎక్కువ రెమ్యునరేటివ్‌గా చేసుకోవాలి. కానీ ఆయనేమన్నారు, వ్యవసాయం ఇంక లాభం లేదు, వ్యవసాయం పనికి రాదు, రైతులకు కూడా ఇకపై వ్యవసాయం నుండి ఆదాయం వచ్చే పరిస్థితి లేనందున వారిని కూడా పరిశ్రమల వైపు మళ్లించాల్సి ఉంది అని అన్నారు. అది తప్పు అంటున్నాను, అధ్యక్షా, చంద్రబాబు నాయుడి గారి ఆలోచనా విధానానికి దయచేసి తేడాను గమనించండి. వారు వ్యవసాయం కంటే .........

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులచే సభకు అంతరాయం)

SRI Y.RAMAKRISHNUDU: I am on a Point of Order.

MR.SPEAKER : You are well versed with the Rules, you know the rules very well.

SRI N.CHANDRABABU NAIDU: I want to straighten the record.

MR.SPEAKER: Every one will be given an opportunity to straighten the record. Yes, you will be given an opporunity, if there is dispute on that. I will come back to you.

SRI Y.RAMAKRISHNUDU: I am not deviating any Rules. I am on a Point of Order.

MR.SPEAKER: Now please Ramakrishnudu garu, I understand the whole situation.

DR.Y.S.RAJASEKHARA REDDY: I am not yielding. నేను మాట్లాడుతున్నదంతా మీరు నోట్ చేసుకోండి రామకృష్ణుడు గారూ, మీరు నోట్ చేసుకోండి. There will be ample opportunity for you to clarify.

SRI Y.RAMAKRISHNUDU: I am raising a Point of Order, పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కి అవకాశం ఇవ్వండి.

మ. 1.30

అధ్యక్షా, ఇవాళ రాష్ట్రంలో....

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుంచి అంతరాయం )

Mr. SPEAKER : He is completing now. Kindly bear for some time. You will be given an opportunity. ఇప్పుడే వాళ్లు చెప్పారు. We have to end it. ఆ తరువాత మీరే మాట్లాడతారు, క్లారిఫికేషన్ మీద మొదట మాట్లాడేవారు మీరే అవుతారు. Kindly understand now. I will come back to you.

(ప్రధాన ప్రతిపక్షనేత శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నుంచి " సార్ స్పీకరు గారు మా అప్పీలు కూడా వినండి సార్" అంటూ అభ్యంతరం)

అధ్యక్షా, మేము అధికారంలోకి వచ్చినప్పటి నుండి కూడా వ్యవసాయాన్ని రెమ్యునరేటివ్‌గా చెయ్యాలి, వ్యవసాయం మీద వచ్చే ఆదాయం పెరగాలి అని ప్రత్యేకమైన పద్ధతిలో ప్రయత్నం చేసాము. ఇవాళ మీరు

గమనిస్తే, కోపరేటివ్ లోన్స్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం మొత్తం దేశంలో 31 జిల్లాలు తీవ్రమైన వ్యవసాయ సంక్షోభంలో వున్నాయని గుర్తిస్తే, అందులో 16 జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినవి వ్యవసాయ సంక్షోభం వున్నవిగా గుర్తించబడ్డాయి. కారణమేమంటే, అధ్యక్షా, మీరు దయచేసి గమనించండి. 2004 వ సంవత్సరం వరకూ, కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రానంతవరకూ కూడా రైతుల ఆత్మహత్యలు జరగలేదని చెప్పి చూపించడానికి ఆ రోజున్న ప్రభుత్వాలు కష్టపడేవి. ఒకవేళ ఎక్కడైనా జరిగినా నిజాన్ని నిర్భయంగా ఒప్పుకోవడానికి బాధపడేవి. 1998 వ సంవత్సరం వరకు రైతుల ఆత్మహత్యలకు లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. తరువాత ఈ లక్ష రూపాయల కోసమే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కాబట్టి .....

("రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఇప్పుడే ఎక్కువగా జరుగుతున్నాయి కదా" అంటూ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు శ్రీ ఇ. దయాకర్‌రావు నుంచి కేకలు)

ఈ లక్ష రూపాయలు ఇస్తూ పోతుంటే, ఈ ఆత్మహత్యల సంఖ్య పెరుగుతూనే వుంటుంది, కాబట్టి ఈ లక్ష రూపాయలు ఇవ్వడం ఆపేస్తే ఆత్మహత్యలు ఆగిపోతాయి అనే పద్ధతిలో ప్రయత్నం చేసింది. 1999 వ సంవత్సరంలో ఎన్నికలు అయిపోయినాయి కాబట్టి, ఇంక రైతులతో పనిలేదు అనుకున్నారు. బాగుంది. కానీ చాలామంది చాలా రకాలుగా కామెంట్స్ చేసారు. కొంతమంది రైతులు తిన్నది అరక్క ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కొందరంటే, కొంతమంది మతిభ్రమించి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మరికొంతమంది అంటే, కొంతమంది ఈ లక్ష రూపాయల కోసమే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కాబట్టి, ఈ లక్ష రూపాయలు ఇవ్వడం మానివేస్తే ఆత్మహత్యలు ఆగిపోతాయి అని మరికొందరు అన్నారు.

(" ఎవరన్నారో అడగండి, దివాకర్ రెడ్డి గారు వున్నారు, అడగండి, ఏమన్నారో చెప్పమనండి " అంటూ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు శ్రీ ఇ. దయాకర్‌రావు నుంచి కేకలు)

ఆ విధంగా కూడా మాట్లాడటం జరిగింది. ఇప్పటికీ కూడా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వర్షాలు బాగా పడినా కూడా బాధపడే వాళ్లు వున్నారు. వాళ్ల గురించి నేను మాట్లాడటం లేదు.

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, నేను కొన్ని విషయాలు మీకు మనవి చేయాలి. ఇవాళ రైతుల ఆత్మహత్యలు అధికంగా జరిగిన జిల్లాల్లో మొత్తం దేశంలో 31 జిల్లాలు గుర్తింపబడితే, అందులో 16 జిల్లాలు ఆంధ్రప్రదేశ్ నుంచే వున్నాయని, ఈ జిల్లాలకు సంబంధించి రు. 5,000 కోట్లతో ప్రత్యేకమైన ప్యాకేజీ కేంద్రప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగా, 2006 వ సంవత్సరం మార్చి వరకూ వున్న ఓవర్ డ్యూ ఇంటరెస్ట్‌లన్నీ కూడా రద్దు చెయ్యాలని, కోపరేటివ్ సంస్థల ద్వారా గాని, లేకపోతే బ్యాంకుల ద్వారా గాని తీసుకున్న రుణాలన్నీ కూడా రద్దు చేయించే ప్రక్రియలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలు ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వం కూడా వెయ్యి రూపాయలు ఇచ్చి దాదాపుగా రు. 2,000 కోట్లు, మొత్తం 16 జిల్లాల్లోని రైతాంగానికి ఓవర్ డ్యూ ఇంటరెస్ట్‌లన్నీ కూడా లేకుండా 2006 వ సంవత్సరం వరకు చేయడం జరిగింది. దానితోబాటు, వివిధమైనటువంటి మేలు జరిపించే ప్రక్రియలో భాగంగా కొన్ని రైతు కుటుంబాలకు పశువులు ఇవ్వడం, డ్రిప్ ఇరిగేషన్‌కు కూడా చాలా ఎక్కువగా డబ్బులు ఇవ్వడం, చాలాచాలా రకాలైన అడ్వాంటేజెస్ రైతులకు ఇచ్చి, ప్రత్యేకంగా ఆదుకునే ప్రయత్నాన్ని కేంద్రప్రభుత్వం చేసింది. అంతకంటే కూడా ముందు, ఈ 3 సంవత్సరాలలోనే వ్యవసాయానికిచ్చే రుణాలను రెట్టింపు చేసింది. అదేవిధంగా మేము ఈ రాష్ట్రంలో దానికి ఏమాత్రం కూడా తక్కువ కాకుండా 39 లక్షల మంది రైతాంగానికి, అంతకుముందు ఎప్పుడూ కూడా బ్యాంక్ గడపతొక్కని వాళ్లకు కూడా కొత్తగా రుణాలు యిప్పించే ఏర్పాటు చేసాము. వ్యవసాయానికి సంబంధించిన అప్పులు, పంట రుణాలు మొదలైన వాటికి

సంబంధించి 2003-2004 వ సంవత్సరానికి రు. 9,019 కోట్లు వుంటే, 2007-2008 వ సంవత్సరానికి రు. 22,650 కోట్లు పెంచగలిగాము. వ్యవసాయానికి సంబంధించిన రుణాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న 9 సంవత్సరాలలో 16 శాతం పెరిగితే, ఈ 3 సంవత్సరాలలో 26 శాతం పెరిగింది. వ్యవసాయానికి సంబంధించిన వడ్డీ రేట్లు ఇంతకుముందు 13 నుంచి 15 శాతం వుంటే, దానిని కేంద్ర ప్రభుత్వం 7 శాతానికి తగ్గిస్తే, మేము ఇంతకు ముందే కోపరేటివ్ రుణాలకు 5 శాతం తగ్గించాము, వచ్చే సంవత్సరం నుంచి రైతులకు కూడా రు. 300 కోట్లు ప్రత్యేకంగా బడ్జెట్‌లో కేటాయించి పావలా వడ్డీకి రుణం ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము.

("సార్ ఎన్.టి. రామారావు గారు కూడా చేయించారు సార్ " అంటూ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ ఇ. దయాకర్ రావు నుంచి కేకలు )

అన్ని రకాలుగాను రైతులను ఆదుకోవడానికి ఎన్నో రకాలైన పనులను చేస్తున్నాము. పశుక్రాంతి అని భారతదేశంలో ఏ ఒక్క ఇతర రాష్ట్రం కూడా కనీసం కలలో కూడా ఆలోచించని విధంగా సంవత్సరానికి లక్ష వరకూ మేలు జాతి పశువులు ఇతర రాష్ట్రాల నుంచి, హర్యానా నుంచి, పంజాబ్ నుంచి......

("సార్ రోశయ్య గారూ, మన జిల్లాలో పంపిణీ చేసిన పశువులు ఎన్ని చచ్చాయో చెప్పండి సార్ " అంటూ శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి నుంచి కేకలు )

అలాగే కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి మేలు జాతి పశువులు ఇక్కడికి తీసుకువచ్చి పశు సంపదను పెంపొందింపచేసి, పాల ఉత్పత్తిని పెంచి రైతాంగానికి అదనంగా ఆదాయం వచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఇది కూడా మళ్లీ ఫోకస్డ్‌గా ఈ పశుక్రాంతిలో లక్ష పశువుల్లో ఎక్కువగా అంటే 90 శాతం వరకూ కూడా షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి ప్రత్యేకంగా ఇవ్వాలని, కేవలం పశువులు ఇవ్వడమే కాకుండా, పశువుల దాణాకు కూడా సబ్సిడీ ఇవ్వాలని, ప్రతి పశువు ఇచ్చిన దళితుడికి, బలహీనవర్గాలకు చెందిన వారికి కూడా కనీసం ఒక అర ఎకరమో, ఎకరమో పొలం ఇచ్చి, ఆ పొలంలో గడ్డి పెంచుకొనే ఏర్పాటు చేయాలి అనే ఉద్దేశంతో ఎన్నో రకాలుగా బీదలకు, రైతులకు, రైతు కూలీలకు సంబంధించి ఆర్థిక మేలును చేయగలుగుతున్నాము కూడా. ఆవిధంగా చేయగ లిగాము కాబట్టే, గడిచిన 3 సంవత్సరాలలో వ్యవసాయానికి సంబంధించిన అభివృద్ధి భారతదేశంలో ఎక్కడా కూడా లేనటువంటి విధంగా ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిందనే విషయాన్ని మనవిచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

చేసాము కాబట్టే ధైర్యంగా, గర్వంగా చెప్పుకోగలుగుతున్నాము. ఈ విధంగా మేము రైతాంగానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో రైతులు బాగా కష్టపడుతూ వుంటే, కొంతమంది రైతు గర్జన అని చెప్పి అంటున్నారు. రైతులకు సంబంధించి రెమ్యునరేటివ్ ప్రైస్ రాలేదు, కానీ ఆ రెమ్యునరేటివ్ ప్రైస్ వచ్చేందుకు మేము బాగా కృషి చేస్తున్నాము, దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా, ఉత్తర భారతదేశంలో కూడా మీటింగులు పెడుతున్నాం, మేము మీటింగ్‌లు పెడితే కేంద్ర ప్రభుత్వం కూడా దిగిరాక తప్పదు అని వారు అంటున్నారు. రైతాంగానికి సంబంధించి ముందేమో కోపరేటివ్ రుణాలు మటుకే అన్నారు, ఆ తరువాత ఈ మధ్యకాలంలో అన్ని రుణాలు అని చెప్పి అంటున్నారు. ఇంతకుముందు నెల, నెలన్నర క్రితం కోపరేటివ్ రుణాలు అన్నారు. అసలు కొంతమందికి వ్యవసాయదారులు ఎంతమంది వున్నారు, వాళ్లకు సంబంధించిన ఇబ్బందులు ఏమిటి, ఆ విషయాలపై కనీస అవగాహన లేని వారు చాలా మంది వున్నారు. వాళ్లకు ఇప్పటికి కూడా

అర్థం కావడంలేదు. అధ్యక్షా, వరికీ, గోధుమల డిస్పారిటీకి సంబంధించి గోధుమలకు ఏమిటి ఎక్కువ ఇవ్వడము, వరికి తక్కువ ఇవ్వడము ఏమిటి.

మ. 1.40

డిస్పారిటీ గోధుమలకు ఎక్కువ ఇవ్వడం ఏమిటి? వరికి తక్కువ ఇవ్వడం ఏమిటి? కేంద్రప్రభుత్వం దక్షిణాది రైతాంగానికి, ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి చాలా అన్యాయం చేస్తోంది అని ప్రతిపక్షాలు అంటున్నారు అధ్యక్షా. కానీ, మనకంటే ఎక్కువగా వరి ధాన్యాన్ని పండించే రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్‌లు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రమైతే వరి ధాన్యం పండించే విషయంలో దేశంలో నంబర్ వన్ రాష్ట్రం . ఉత్తర ప్రదేశ్ కూడా మన కంటే ఎక్కువే పండిస్తుందనుకుంటా. పంజాబు రాష్ట్రంలో కూడా ఇంచుమించు మన రాష్ట్రం పండించినంత పండిస్తారు. అక్కడ గోధుమ ధాన్యానికి రేటు పెంచితే , దానికి సమానంగా వరి ధాన్యానికి రేటు పెంచలేదని చాలా ఆవేశపడిపోయారు. సం. 2008-09 కు సంబంధించి గోధుమ ధాన్యముల రేటు అనౌన్స్ చేశారు. వరి ధాన్యానికి 2008-09 సంవత్సరానికి సంబంధించిన రేటు అనౌన్స్ చేస్తారు ఇంకా సమయం ఉంది. అధ్యక్షా, అసలు ఈ డిస్పారిటీ అనేటువంటిది ఎప్పటినుండి వచ్చిందో ఒకసారి గమనించండి . సం . 1994-95 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారనుకుందాం. ఈ డిస్పారిటీ ఎప్పటి నుండి స్టార్ట్ అయ్యిందండీ? 1994-95 సంవత్సరములకు గోధుమ ధాన్యానికి సంబంధించిన ప్రొక్యూర్‌మెంట్ ఎమ్.ఎస్.పి. రు.350 ఉంటే, వరికి సంబంధించి ప్రొక్యూర్‌మెంట్ ధర రు. 380, రు.360, రు.340 ఉంది. అంటే వరికి గోధుమలకంటే ఎక్కువ ఉంది . ఇక 1997-98 వ సంవత్సరానికి వస్తే ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రేటు రు. 445 , కామన్ వెరైటీ రేటు రు.415 ఐతే, గ్రేడ్ ఏ కంటే కూడా పెరిగి గోధుమలకు సంబంధించిన ఎమ్.ఎస్.పి రు. 475 అయింది. ఇక్కడ రు.50,60,70 తేడాతో గోధుమల రేటు పెరిగినది. తమరు ఇక్కడ అధికారంలో ఉండి, కేంద్రంలో మీరు మద్దతు ఇస్తున్న ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడే ఈ డిస్పారిటీ మొదలయిందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఇకపోతే మేము అధికారంలోకి వచ్చే రోజుకు వరి ధాన్యానికి రు.590 ఏ గ్రేడు, కామన్ గ్రేడు రు.560, గోధుమలకు సంబంధించిన ధర రు. 630 ఉండేది. అంతకు ముందు సంవత్సరం అంటే 2003-04 సంవత్సరంలో కూడా ఏ గ్రేడు వరి ధాన్యం ధర రు.580, కామన్ గ్రేడ్ రు.550 ఉంటే, గోధుమలకు సంబంధించిన ధర రు. 630 ఉండేది. అంటే మీరు అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో కూడా ఏ గ్రేడ్ వరి ధాన్యం ధర కంటే గోధుమధర రు.50 రూపాయలు ఎక్కువ ఉన్నది . ఈ సంవత్సరంలో అంటే 2007-08 వసంవత్సరానికి గాను వరికి రు.775 ఇస్తున్నారు, గోధుమకు రు.850 ఇస్తున్నారు. అంటే రు. 75 రూపాయలు అయింది. మీరు అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో 50 రూపాయలు ఉన్న ధర ఇప్పుడు 75 రూపాయలయింది. అసలు 50 రూపాయలుండటమే తప్పు, వరికి ఏ మాత్రం తక్కువ ఖర్చు కాదు, వరికి నీళ్ల అవసరం కూడా ఎక్కువే, క్రేంద్రప్రభుత్వానికి సంబంధించిన సి.ఏ.సి.పి కమీషన్ వారి ఆలోచనా విధానాలు ఆబ్జెక్టివ్‌గా లేవని అన్నారు. నేను ప్రధానమంత్రిగారితో నేరుగా ఒకటే మాట అన్నాను. సర్, ధాన్యానికి సంబంధించిన ఎమ్.ఎస్.పి.ధరలు నిర్ణయించే విషయంలో సి.ఏ.సి.పి కమీషన్ రియలిస్టిక్‌గా లేదు. ఇలా అనడానికి అత్యంత ప్రధానమైన కారణం, గడచిన ఇరవై సంవత్సరాలు లెక్కకు తీసుకుంటే ఒక ఎల్.డి.సి ఉద్యోగికో,లేదా ఒక మామూలు గవర్నమెంటు ఉద్యోగితో పోల్చి చూసినట్లైతే దీనికి ఆ రేటులో పెరగలేదు. దానికంటేకూడా ప్రధానంగా రైతుకు సంబంధించిన ఆర్థిక స్థితిగతులు గడచిన రెండు దశాబ్దాల కాలంలో క్షీణించిపోయాయి. క్షీణించిపోయాయని ఎలాచెబుతున్నానంటే సి.ఏ.సి.పి వారు చేసే ధరలను నిర్ణయించే ప్రక్రియ రియలిస్టిక్‌గా లేదు, ఆబ్జెక్టివ్‌గాలేదు, సైంటిఫిక్‌గా లేదు, మీరు వారిని ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడవలసిన అవసరం ఉంది అని నేను చెప్పడం, ఇదే

విషయాన్ని ఫైనాన్స్ మినిష్టరుగారితో పాటు అగ్రికల్చర్ మినిష్టరుగారితో గట్టిగా చెప్పడం జరిగింది. ఈ విషయమై ప్రధానమంత్రిగారు కూడా ఈ సి.ఏ.సి.పి వారిని పిలిపించి, ఈ విధమైన పరిస్థితిని కాస్త చూసి జాగ్రత్తగా చెయ్యమని చెప్పడం జరిగింది. దాని ప్రకారం ఇప్పుడున్న లేటెస్ట్ ఇన్ఫర్మేషన్ ప్రకారం నాలుగైదు రోజుల క్రితం వరిధాన్యానికి గోధుమలకు ఏ మాత్రం తక్కువ లేకుండా రేటు ఫిక్స్ చేసే ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుత సంవత్సరం ఉన్న 75 రూపాయల తేడాను వచ్చే సంవత్సరం లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోంది. దానితోబాటు మిగిలిన అన్ని ఎమ్.ఎస్.పిలు ఉన్న ధాన్యాలకు, పప్పు దినుసులకు, సెరియల్స్‌కు అన్నింటికి కూడా రేట్లు రీజనబుల్‌గా పెంచే ప్రయత్నం జరుగుతోంది. రైతులకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా పట్టించుకోవలసిన అవసరం ఉందనే ప్రభుత్వం అక్కడ అధికారంలో ఉంది, రైతాంగం యొక్క సమస్యలు పూర్తిగా తెలిసిన ప్రభుత్వం ఇక్కడ అధికారంలో ఉంది. మేము కష్టపడి రైతులకు సంభంధించిన ఎమ్.ఎస్.పి. మద్దతు ధరను పెంచే ప్రయత్నాలు చేస్తూ ఉంటే, దానికి సంబంధించిన క్రెడిట్‌ను తీసుకునే ప్రయత్నం ప్రతిపక్ష నాయకులు చేస్తున్నారు.

శ్రీ పి. కేశవ్ ః అంతా మేము చేసిన పోరాటాలవల్లే పెరిగాయి .

డా. వై.యస్. రాజశేఖరరెడ్డిః అంతా వాళ్లు చేసే పోరాటాలవల్లే పెరుగుతున్నాయంటారు. అసలు స్వామినాథన్ కమీషన్ రిపోర్ట్ ను మీరు ఎందుకు ఇంప్లిమెంట్ చెయ్యలేదు? జయతీఘోష్ రిపోర్టును మీరు ఎందుకు ఇంప్లిమెంట్ చెయ్యలేదు? స్వామినాథన్ కమీషన్ వేసింది వాళ్లే,జయతీ ఘోష్ కమీషన్ వేసింది వాళ్లే, రైతులకు సంబంధించి ఫ్రీ కరెంటు ఇచ్చింది వాళ్లే, ప్రాజెక్టులు కడుతోంది వాళ్లే, వడ్డీ రేట్లు తగ్గించింది వాళ్లే, అసలు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్నది వాళ్లే అనుకొంటున్నారు ప్రభూ.

(అంతరాయం)

మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతాంగం అంత సంక్షోభంలోకి నెట్టబడితే ఒక్క రోజు కాకపోతే ఒక్క రోజైనా మినిమమ్ సపోర్ట్ ప్రైస్ పెంచాలన్న ఆలోచన చేశారా? మీరు అధికారంలో ఉన్నప్పుడు వరికి సంబంధించిన మద్దతు ధర ఎమ్.ఎస్.పి కంటే , గోధుమకు సంభంధించిన ఎమ్.ఎస్.పి. ధర పెరిగిపోయింది, ఇది తప్పు, ఇది అన్యాయము అని ఒక్క రోజైనా మీరు కేంద్రప్రభుత్వంతో మాట్లాడారా? ఇవాళ కేంద్రప్రభుత్వం మద్దతు ధర పెంచుతూ ఉంటే అది మేము చేయించామంటారు. సరే అలాగే అనుకోండి మాకేమీ అభ్యంతరం లేదు. రైతాంగానికి సంబంధించిన తీవ్ర సంక్షోభం నుండి వారిని బయట వేయడానికి, వారికున్న అప్పులను ఏదో ఒక విధంగా తీర్చడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రప్రభుత్వం తో ఇన్‌ఫార్మల్‌గా మేము మాట్లాడే మాటల్లో రైతులకు సంభంధించిన దాదాపు రు.60, రు.65 వేల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేయాలనే ఆలోచన కేంద్రప్రభుత్వం చేస్తోందని మీకు మనవి చేస్తున్నాను అధ్యక్షా. దీనికి సంబంధించి కేంద్రప్రభుత్వం వారు ఓవర్ డ్యూ ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లకి చేద్దామా ? లేకపోతే రైతాంగంలో బ్యాంకులలో అకౌంటు ఉన్నవాళ్లకు చేద్దామా? అనే ఆలోచన చేస్తున్నారు.

అధ్యక్షా, మొత్తం దేశంలో వంద కోట్ల జనాభా ఉంటే , అందులో 40, 45 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో దాదాపు 12 కోట్ల వ్యవసాయ కుటుంబాలు ఉంటాయి. అందులో దాదాపు పది పదిన్నర కోట్ల సన్న, చిన్నకారు వ్యవసాయ కుటుంబాలు ఉంటాయి .

మ.1.50

ఇంతకు ముందు రిజర్వుబ్యాంకు రిపోర్టు ఒకటి చూశాను, మాజీ గవర్నర్ రంగరాజన్‌గారి రిపోర్టు ఒకటి చూశాను.ఈ 10 1/2 కోట్ల చిన్న ,సన్నకారు రైతులలో బ్యాంక్ అకౌంట్సు ఉన్నది 50 శాతం . ఈ బ్యాంక్ అకౌంట్సు ఉన్న వాళ్లలో ఓవర్‌డ్యూ ఉన్నవాళ్లు కంటే తక్కువే 20, 30 శాతం మంది వుంటారు. బ్యాంకు రుణాలకు సంబంధించి మన రాష్ట్రంలో కొంత కవరేజ్ ఎక్కువ వుంది. ఎందుకంటే గడచిన 3 1/2 సంవత్సరాలో 39 లక్షల మందికి కొత్తగా రుణాలు ఇప్పించాము. మొత్తం భారత దేశంలో చిన్న, సన్నకారులు రైతులకు సంబంధించిన వ్యవసాయదారులలో బ్యాంకులు లేకపోతే కోపరేటివ్ సొసైటీస్‌లో అప్పులు తీసుకుంటే మన రాష్ట్రంలో వాళ్ల సంఖ్య 70 నుంచి 75 శాతం వుంది. 70, 75 శాతం ఉన్న వాళ్లలో 2006 సంవత్సరంలో మార్చి వరకు ఇప్పటికి కూడా ఓవర్‌డ్యూ ఇంటరెస్టు అన్ని తీసివేశారు. కాబట్టి ఇంటరెస్టు వున్న వాళ్లుమటుకే రుణాలు రద్దు చేస్తామంటే మనకు సంబంధించిన రైతులలో నూటికి 20, 30శాతం మందికి దీనివల్ల మేలు జరుగుతుంది. దేవిలాల్ 10, 15 సంవత్సరాల క్రితం ఓవర్‌డ్యూ ఇంటరెస్టు ఉన్న వాళ్లను రద్దు చేసినప్పుడు, వాళ్ల ఊరికి సంబంధించిన రైతులు కేవలం 15, 20 మందికే మేలు వచ్చింది. మన రత్నాకరరావు అప్పుడప్పుడు చెబుతున్నాడు. పూర్తిగా మొండి బకాయిలు ఉన్న వాళ్లను డిఫాల్టర్ ఉన్న వాళ్లకు మేలు వచ్చింది. ఈ విధంగా ఓవర్ డ్యూ ఉన్నవాళ్లకు మటుకే చేస్తే డిఫాల్టర్స్‌కు మాత్రమే మేలు చేస్తే రైతుల్లో ఆర్థిక క్రమశిక్షణ లేకుండా పోతుంది. ఎప్పుడు కూడా ఎవరో ఒకరు వచ్చే గవర్నమెంటు లేకపోతే ఎలక్షన్సువస్తే మాకు వేవ్‌చేస్తారు ఆలోచనలు వస్తే ఆర్థిక క్రమశిక్షణ లేకపోతే చాలా రకాలుగా ఇబ్బందులు పడుతారు. ఇవాళ ఇందిరా క్రాంతి పథకం డ్వాక్రా మహిళలయొక్క because of the economic discipline, because of the financial discipline రికవరీ సక్రమంగా బ్యాంకులకు ఇస్తున్నారు. కాబట్టే వాళ్లకు అధికంగా అప్పులు ఇస్తున్నారు. కాబట్టి ఫైనాన్షియల్ డిసిప్లయిన్ చాలా చాలా అవసరం . మీరు ఏ విధంగా చేసినా కూడా ఓవర్‌డ్యూ ఇంటరెస్టులు ప్రకారంగా చేసినా 20, 30 శాతం మందికి మేలు రాదు. బ్యాంకు అకౌంట్సు ఉన్న వాళ్లందరికి చేసినా మొత్తం భారత దేశంలో 50 శాతం కంటే రాదు. ఒకవేళ మన రాష్ట్రంలో 70,75 శాతం మందికి వచ్చినా ఇంకా 20,25 శాతం మంది మిగిలిపోతున్నారు. వీళ్ల అందిరికే కాకుండా మరొక ప్రధానమైన సమస్య కౌలు రైతులు. ఎంత ఉన్నా ఎట్లా మాట్లాడినా ఏమి చేసినా కూడా కౌలు రైతులకు సంబంధించి ఫలానా వాడు కౌలు రైతు అనడానికి వీలులేకుండా వుంది. కారణం ఏమంటే రైతు లాస్టు 30, 40 సంవత్సరాలలో టెనన్సీ ఎబాలిషన్ యాక్ట్ అనుకోండి, మనం పెట్టిన ఈనామ్ ఎబాలిషన్ యాక్ట్ అనుకోండి లేదా ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అనుకోండి వీటి అన్నిటి వల్ల చిన్న, సన్నకారు రైతులు కూడా ఇవాళ తాను వ్యవసాయం చేసుకుంటూ వుంటే తనకు ఉన్న 2,4 ఎకరాలు కూడా లేకపోతే సీలింగ్ లోపల ఉన్న భూమి కూడా ఇంకొకరికి గుత్తకు ఇచ్చినా, లీజకు ఇచ్చినా అని చెప్పి రాయించడానికి రైతు సిద్ధంగా లేడు. కాబట్టి రైతులకు మేలు చేయాలని మేము తలలు పగలు కొట్టుకుంటున్నా కూడా ఇంతవరకు మంచి జవాబు రాలేదు. ఇవాళ ప్రకాశం జిల్లాలో తీవ్రమైన సంక్షోభం వచ్చింది. 4,5 తాలుకాలలో 3,4 రోజుల్లో విపరీతమైన వర్షాలు వచ్చి అక్కడ పంటలు పూర్తిగా పోయినాయి. వారికి ఏ విధంగా మేలు చేయాలి అనేది చూసినా కూడా ఎవరికి మేలు చేస్తాము అంటే పాస్‌బుక్ ఉన్న వాళ్లకు మేలు చేయగల్గుతాము మనం అది చేస్తాము. కేంద్ర ప్రభుత్వం ఏది చేస్తుంది, మేము చేయగల్గుతాము అనే విషయం చూస్తున్నాము. మేలు వారికి చేయగల్గుతాము అంటే వీళ్లకి చేస్తాము. వీళ్లకి మేలు చేస్తే ఆ రైతు మంచి వాడు అయితే తన కౌలుదారుడు అతనికి వచ్చిన మేలు పాస్ ఆన్‌చేస్తాడు. అతను ఏదైనా పనికి మాలిన వాడు అయితే కౌలు రైతు ఏమో నష్టపోతాడు. మనం ఇచ్చే లాభం పాస్‌బుక్ ఉన్న రైతులకు ఇస్తున్నాము. పాస్‌బుక్ ఉన్నవాడు నాదృష్టిలో రైతు కాదు. ఎవరైతే వ్యవసాయం చేస్తారో అతనే రైతు. వ్యవసాయం చేస్తున్న కౌలుదారునికి మనం మేలు చేయకపోతే ఎట్లా? ఇది ఒక ప్రధానమైన సమస్య వుంది. ఆ

సమస్య నుంచి ఎట్లా బయట పడాలి అనేది చూస్తున్నాము. కాని ఇంత లోపల కూడా నేను కేంద్రంతో నేను మాట్లాడిన విషయం ఏమంటే ఏదైనా మీరు రైతులకు మేలు చేయాలనుకున్నప్పుడు ఈ విధంగా ఓవర్‌డ్యూ ఇంటరెస్టు అకౌంట్సు ఉన్న రైతులకు మేలు చేయాలంటే అందరకి కవర్ కాదు. మీరు అనుకుంటున్నది కూడా 65 వేల కోట్ల రూపాయలు ఇద్దామని అనుకుంటున్నారు. ఆ విధంగా కాకుండా మీరు ఒక్కొక్క రైతుకు మొత్తం భారత దేశంలో చిన్న సన్నకారు రైతులు అందరు కూడా 10 1/2 కోట్ల మంది ఉన్నారు. ఈ 10 1/2 కోట్ల మంది రైతులకు కూడా ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు, సంవత్సరానికి5 వేల రూపాయలు చొప్పున 3 సంవత్సరాలు ఇస్తే వన్‌టైమ్ గ్రాంటు అనుకోండి, లేకపోతే ఇన్‌పుట్ సబ్సిడీ అనుకోండి వన్‌టైమ్ హెల్ప్ అనుకొండి అంతా ఒకటే. వ్యవసాయం సంక్షోభంలోవుంది మీరు గడిచిన 3 1/2 సంవత్సరాలలో బాగా ఎక్కువగా పైకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశారు. చేసినా కూడా ఇంకా పూర్తిగా బాగా కనబడడం లేదు. కాబట్టి 15వేల రూపాయలు 3 సంవత్సరాలు ఇచ్చే ఏర్పాటు చేయండి. ఒకేసారి 15 వేల రూపాయలు ఇస్తే మరీ మంచిది. కాని ఇవ్వడం కష్టంగా వుంటుంది. 15 వేల రూపాయలు 10 కోట్ల మంది రైతులకు ఇవ్వాలంటే లక్షా 50 వేల రూపాయలు అవుతుంది. సంవత్సరానికి 50 వేల కోట్ల రూపాయలు చొప్పున 3 సంవత్సరాలు రైతుకు సంవత్సరానికి 5 వేలరూపాయల చొప్పున చిన్న, సన్నకారు రైతులకు ఇవ్వగల్గితే అతనికి బాగా ఎక్కువ ప్రయోజనం వుంటుంది. ఇవాళ ప్రధానంగా అకౌంటు లేని రైతులందరికి అకౌంటు రావడానికి అవకాశం ఉంటుందని చేప్పాను నేను. నాతో చిదంబరంగారు అన్నారు even this is also not solving the problems of కౌలుదార్లకు సంబంధించిన సమస్య దీనిని అడ్రస్ చేయడం లేదు కదా అన్నారు. నేను ఒప్పుకున్నాను. ఇది కౌలుదార్లాకు సంబంధించిన సమస్యను అడ్రసు చేయడం లేదు . ఏమి చేయాలో నాకు అయితే ఇంతవరకు ఒక పద్దతి రాలేదు. నేను మా అడ్వైజర్లతో మాట్లాడుతున్నప్పుడు ఒక ఆలోచన చెప్పి అల్టిమేట్‌గా జపాన్, యూరప్, అమెరికా చాలా ఇతర దేశాల్లో రైతులు ప్రొడ్యుస్ చేసిన ఫలసాయాన్ని బట్టి అంటే రైతులు ప్రొడ్యూస్‌పైన, కొన్ని చోట్ల వాళ్లు ఏదిఅయితే ప్రొడ్యూస్ మార్కెట్టుకు తెచ్చి అమ్ముతారో వాళ్లు అమ్మేన ప్రొడ్యూస్‌పైన 30,35, 40 శాతం సబ్సిడి మళ్లీ గవర్నమెంటు వాళ్ల అకౌంటికి ట్రాన్సఫర్ చేసే ఏర్పాటు చేస్తుంది. ఆ విధమైన పద్దతిలో మనం కూడా చేయగల్గితే మనకు సబంధించిన రైతులు అల్టిమేట్‌గా కౌలురైతు అయినా విషయం మనకు తెలియదు. దానికి చట్టాలు ఏమి చేయాలని అనుకున్నా కొంచెము కష్టంగానే వుంది. కాబట్టి రైతు అన్నవాడు తన ప్రొడ్యూస్ మార్కెట్ తెచ్చి అమ్మిన వాటికి ఎదో ఒక విధంగా మళ్లీ వెనక్కు ఇచ్చి తన అకౌంటులో మళ్లీ సబ్సిడీ ఇచ్చే ఏర్పాటు చేయగల్గితే the only answer అది ఏమైనా అనిపిస్తూంది నాకు. వీటి గురించి ఆలోచన చేయమని మా అడ్వైజరీలతో నేను అనడం, వాళ్లు దాని గురించి తలలు పగలు కొట్టుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. రైతులకు సంబంధించిన సమస్యలు శాశ్వతమైన పరిష్కారం రావాలి. మనం ఇన్నిచేసినా కూడా 3 సంవత్సరాల 9 నెలలు నేను ముఖ్యమంత్రిగా ఉన్న తరువాత కూడా ఇప్పటికి కూడా రైతులకు సంబంధించిన సమస్యలు పూర్తిగా తీరిపోయాయా అని మీరు నన్ను అడిగితే నేను తీరలేదు అనే చెబుతాను. ఇంత ముందు కంటే చాలా మేలుగా వుంది. 4 సంవత్సరాల క్రితం ఉన్న పరిస్థితి కంటే రైతుల పరిస్థితులు చాలా బాగుంది. పూర్తిగా వారి సమస్యలు తీరలేదు, వారి కష్టాలు తీరలేదు. వారి కష్టాలు తీరాలంటే ఒకటి మినిమమ్ సపోర్టు ప్రయిస్ తప్పనిసరిగా పెంచవలసిన అవసరం వున్నది. రెండు వన్‌టైమ్ గ్రాంట్, ఇన్‌పుట్సు సబ్సిడీ మరొకటి వీళ్లకి అవసరం వుంది. వీళ్లను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావలసిన అవసరం వుంది. వీళ్లందరికి కావలసిన విధంగా ఇన్స్యూరెన్సు చేయించవలసిన అవసరం వుంది. ఇవాళ ప్రకాశం జిల్లాలో ఇవి అన్ని కనుక్కొంటే, ఆ 5,6 జిల్లాలో వాళ్ల ఖర్మ ఏమో గాని చాల మంది ఇన్యూరెన్సు చేయలేదు. ఎందుకు ఇన్సూరెన్సు చేయలేదని అడిగితే, రకరకాలైన కారణాలు వుంటాయి. శనగ ఎక్కువ మంది వేశారు. శనగకు సంబంధించి బ్యాంకు లోను తక్కువ వస్తుంది. కాబట్టి బ్యాంకు లోను ఎక్కువ డ్రా చేసుకోడానికి కోసం మిర్చి

అని చెప్పి  రాశారు . వాళ్ల పైరు ఏమో మిర్చి కాదు శనగ వుంది. కొంతమంది అయితే ఏమి జరగదు అని బరోసాతో చాలా మంది ఇన్సూరెన్సు చేసుకోలేదు.  చాలా మంది టొబాకు అని రాసుకొని లోను  తీసుకున్నారు. టొబాకో అయితే  అసలు ఇన్సూరెన్సు లేదు.  ఈ విధంగా రకరకాలైన కారణాలువల్ల  రైతాంగం చాలా ఇబ్బందులో పడుతున్నాయి. ఇటువంటి ఇబ్బందుల నుంచి రైతులను శ్వాశ్వతంగా బయటవేయవలసిన అవసరం వున్నది. రైతుల గురించి ఆలోచన చేయాలి. ఎంత ఆలోచన చేసినా చాలడం లేదని నాకు అయితే అనిపిస్తుంది.   3  1/2 సంవత్సరాల తరువాత కూడా రైతులకు సంబంధించి  అన్ని చేయలేకపోయామని మేము అనుకుంటున్నాము.

మ.2.00

మూడున్నర సంవత్సరాల నుంచి రైతులకు సంబంధించిన అన్ని ఆలోచనలు  చేయలేక పోయామని మేము అనుకుంటూ  వుంటే, కొంత మంది ఏమో,  రైతుల సమస్యలు తీర్చడానికి జైలుకు పోతామంటారు. మరికొంత మంది ఏమో,  రైతులకు సంబంధించిన సమస్యలు తీర్చడానికి ప్రాణాలు ఆర్పిస్తామంటారు.  మీరు జైళ్లకు పోతామంటే ఎట్లా?  మీరు ప్రాణాలు అర్పిస్తే, మాకు ప్రతిపక్షం ఎట్లా?  మాకు ప్రతిపక్ష నాయకులు లేకుండా పోతారే,  ఎట్లా? మీరు పది కాలల పాటు  మీరో, మీ పార్టీకి సంబంధించిన వారో  లేక ఎవరైనా ప్రతి పక్ష నేతలుగా అక్కడే  వుండాలని నేను కోరుకుంటున్నాను.  భగవంతుడు కూడా మమ్ములను ఆశ్వీరదీస్తాడు.  ఆ విధంగా ఈ రాష్ట్రాన్ని ఆశీర్వదించాలి.

( తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, ప్రతి విషయాన్ని, ప్రతి పనిని కూడా ప్రజలు గమనిస్తున్నారు.  రైతులకు సంబంధించి మేము కరెంటు గత నాలుగు సంవత్సరాలుగా ఇస్తుంటే,  ఒక పెద్ద మనిషి  అంటాడు  “ మేము అధికారములో వున్నప్పుడే ఇవ్వాలని అనుకున్నాము.  కాని, ఎందుకో ఇవ్వలేకపోయాము.  మేము ఈసారి అధికారములోకి వస్తే, రైతులకు కరెంటు ఏడు గంటలు కాదు.  రైతులకు తొమ్మిది గంటల కరెంటు ఇస్తాము”అని చెప్పతున్నారు. మేము అధికారములో వున్నప్పుడే ముస్లింలకు 3 శాతమో,  4 శాతమో రిజర్వేషన్లు ఇవ్వాలని అనుకున్నాము. కాని, మాకు అప్పుడు ఏమో కుదర లేదు.  కాంగ్రెస్ అధికారములోకి వచ్చిన తర్వాత వీళ్లకు బుద్ధి లేదు. ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్లు చేశారు.  మీకు మంచి బుద్ధి వుంటే  ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇస్తారు?  సుప్రీం కోర్టులో  కేసు ఓడిపోతుందని  మీకు తెలిసి రిజర్వేషన్లు చేశారు.  క్రెడిబిలిటి_చాలా ముఖ్యము.  అయ్యా, ఎవరికైనా కూడా రాజకీయములో వున్న ఏ ఒకరికైన రాజకీయములో లేని వారికైనా కూడా క్రెడిబిలిటీ _ అన్నది చాలా ముఖ్యము.  ఫలానా  వాడు ఫలానా   మాట చెప్పితే మాట మీద నిలబడుతాడు. ఫలాన వాడు మాట చెప్పుతే ఎప్పుడు తప్పించుకొని పోదామా అని చూస్తా వుంటాడు.  ఫలాన వాడు దగ్గర వున్న వాళ్లను అన్ని రకాలుగా కాపాడుకుంటాడు.  ఫలాన వాడు దగ్గర వున్న వాళ్లను వెన్నుపోటు పొడుస్తాడని అందరికి తెలుసు.  ఎవరి నైజం ఏమిటి?  ఎవరి గుణం ఏమిటి?  ఇప్పుడు ఎవరము కొత్త వాళ్లము కాదండీ, రాష్ట్రంలో 1975వ సంవత్సరము నుంచి ఇప్పటికి 33 సంవత్సరాలు దాటిపోయింది.  ఎవరి పరిస్థితి ఏమిటనేది రాజకీయాలలో వున్న వారి  అందరికి  తెలుసు.   కాబట్టి రైతులు  కోరుతున్నారు అధ్యక్షా, ఏరువాకలు  ఏ సమయంలో  పెట్టుకోవాలో, ఆ  సమయంలో  పెట్టుకోవాలి.  ఏరువాకలు  జూన్‌లో  వుంటాయి.   జూలైలో వుంటాయి.  ఏరువాకలు ఫిబ్రవరిలో పెడుతే అనవసరంగా ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు. కాబట్టి రాష్ట్ర రైతాంగం తరుపున నేను ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన ప్రతి పక్ష నాయకుడి గారిని సవినియంగా కోరుతున్నది ఏమిటంటే రైతాంగాన్ని వారి ఖర్మకు వారిని వదిలేయమని, మీరుగా వారిని గురించి

మాట్లాడకపోతే, వారిని గురించి దేవుడు బాగా చూసుకుంటాడు. ఇప్పుడు అధికారంలో వున్న ప్రభుత్వం బాగా చూసుకుంటుంది. మీరు మట్టుకు వాళ్లను దయచేసి వదిలేయండి

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం)

వేల్ఫేర్‌కు సంబంధించి అధ్యక్షా, చాలా చాలా విషయాలు వున్నాయి. కాని, సమయం చాలడం లేదు. ఇంకా మరల డిటెయిల్డ్‌గా బడ్జెట్ డిమాండ్స్‌లో మాట్లాడుదాము. కాని, జనరల్‌గా చెప్తుతున్నాను, నా యొక్క చిత్తశుద్ధి ఎప్పుడైనా కూడా అధ్యక్షా, వేల్ఫేర్‌లో బడ్జెట్‌లో ఏ మేరకు పెంచామో, ఒకసారి ఆలోచించండి. బి.సి., వేల్ఫేర్‌కు సంబంధించిన బడ్జెటు మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరములో రూ. 238 కోట్లు వుంటే, రెండవ సంవత్సరములో రూ. 329 కోట్లకు పెంచాము. మూడవ సంవత్సరములో రూ. 430 కోట్లు చేశాము. నాలుగవ సంవత్సరములో రూ. 562 కోట్లు చేశాము. వచ్చే సంవత్సరము రూ. 896 కోట్లు చేయబోతున్నాము. యస్సీ., వేల్ఫేర్‌లో మేము అధికారములోకి వచ్చిన మొదటి సంవత్సరము రూ. 861 కోట్లు వుంటే, రెండు సంవత్సరము రూ. 1020 అయితే, మూడవ సంవత్సరము రూ.1553 కోట్లు అయితే, జరుగుతున్న సంవత్సరము రూ. 1719 కోట్లు, వచ్చే సంవత్సరములో బడ్జెటు కేటాయింపులు రూ. 2251 కోట్లు. యస్టీ., వేల్ఫేర్‌లో మేము అధికారములోకి వచ్చిన మొదటి సంవత్సరములో రూ. 545 కోట్ల రూపాయలు అయితే, రెండవ సంవత్సరములో రూ. 635 కోట్లు అయితే, మూడవ సంవత్సరములో రూ. 656 కోట్లు అయితే జరుగుతున్న సంవత్సరము రూ. 719 కోట్లు, వచ్చే సంవత్సరములో బడ్జెటు కేటాయింపులు రూ. 894 కోట్ల రూపాయలు ఏర్పాటు చేస్తుంది. అధ్యక్షా. ఇంకా మైనారిటీలకు సంబంధించి మేము అధికారములోకి వచ్చిన మొదటి సంవత్సరము రూ. 36 కోట్లు అయితే, రెండవ సంవత్సరములో రూ. 44 కోట్ల రూపాయిలు అయితే, మూడవ సంవత్సరములో రూ. 66 కోట్లు అయితే, జరుగుతున్న సంవత్సరము రూ. 120 కోట్లు. వచ్చే సంవత్సరములో బడ్జెటు కేటాయింపులు రూ. 177 కోట్లు. ఎప్పుడైనా వారి హయాంలోఇటువంటి బడ్జెటు పెంపుదల జరిగిందా అని నేను అడుగుతున్నాను అధ్యక్షా. మైనారిటీలకు గాని, బి.సి., కులాలకు గాని వచ్చే సంవత్సరము నుంచి అర్హులైన ప్రతి మైనారిటీకి, ప్రతి వెనుకబడిన కులానికి సంబంధించి వారికి ఏ విధంగా యస్సీ., లకు, యస్టీ., లకు స్కాలర్‌షిప్‌లు ఎక్కువగా ఇస్తున్నామో, ఎక్కువగా ఇచ్చే స్కాలర్‌షిప్‌లే కాకుండా, ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజ్ ప్రీ రీఅంబర్స్‌మెంట్ కింద రూ. 24 వేలో, రూ. 26 వేలో వుంటుంది. ఆ ఫీజ్ ఇంజనీరింగ్ కాలేజీలకు ప్రీ రీఅంబర్స్‌మెంట్ కింద రూ. 26 వేలో ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. చాలా మంది బి.సి., నాయకులు ఇంతకు ముందు ఎప్పుడు కూడా కల కూడా కనలేదని అన్నారు. బి.సి., కులాలకు సంబంధించిన కాలేజి ఆడ పిల్లలకు ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో ఒక హాస్టలు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. మైనారిటీలకు సంబంధించిన హాస్టలు ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లే కాకుండా హాస్టల్‌లు, రెసిడెన్షియల్ స్కూల్స్ వీరికి సంబంధించిన డయట్ చార్జీలు పెంచే ఏర్పాట్లు. అదే విధంగా 1999వ సంవత్సరములో చిట్ట చివరగా డైట్ చార్జీలు పెంచారు. 1999వ సంవత్సరములో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారములో వుండగా డైట్ చార్జీలు పెంచింది. 1999వ సంవత్సరము నుంచి 2004వ సంవత్సరము మే మాసములో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారము నుంచి దిగిపోయిన తర్వాత, ఆ అయిదు సంవత్సరాలలో ఒకసారి ఒక ఎర్ర యేగాని డైట్ చార్టీలు పెంచని ఘనత ఎవరిదీ అని నేను అడుగుతున్నాను. మేము అధికారములోకి వచ్చిన రెండవ సంవత్సరములో 25 శాతము పెంచితే, ఈ సంవత్సరము నుంచి 30 శాతం నుంచి 40 శాతం డైట్ చార్జీలు పెంచాముండీ.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

సోషల్ వేల్ఫేర్ హాస్టల్స్‌లో కనీస వసతులు సరిగా లేవని, వాటికి సంబంధించిన బి.సి., వేల్ఫేర్, యస్టీ వేల్ఫేర్, మైనారిటీ వేల్ఫేర్ వీరికి సంబంధించిన అన్ని హాస్టల్స్‌లో వసతి సరిగా లేవని, ఆ వసతులు అన్ని కూడా వచ్చే మూడు మాసాలలో పూర్తిగా చేసి, వచ్చే విద్యా సంవత్సరం స్కూల్స్ రి ఓపెన్ అయ్యే సరికి హాస్టల్‌లలో కనీసం అన్ని వసతులు ఏర్పాటు చేయాలనే ఒక పవిత్రమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాము. అదే విధంగా అధ్యక్షా, రెసిడెన్షియల్ స్కూల్స్, జనరల్ రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నాయి. యస్సీ., యస్టీ., బి.సి., మైనారిటీ వాళ్ల అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నాయి. అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ పూర్తిగా కంటెన్ చేయడం కోసమే వాటిని 6వ తరగతి నుంచి కూడా సి.బి.యస్.సి సిలబస్‌తో ఇంగ్లీష్ మీడియంతో ఏర్పాటు చేయడం కోసం రూ. 5, 600 కోట్ల ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ఇచ్చి, ఈ సంవత్సరము బడ్జెట్‌లో రూ. 400 కోట్ల ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము అధ్యక్షా.

**మ.2.10**

అధ్యక్షా, గ్రామీణ పిల్లలు చదువుల విషయంలో చాలా రకములైన ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ పిల్లలకు, పట్టణ ప్రాంత పిల్లలకు చాలా తేడా వుంటోంది. ఉద్యోగాల విషయంలో కూడా వారు చాలా సమస్యలను ఎదుర్కొనవలసి వస్తోంది. హైదరాబాదులో ఉన్నటువంటి ట్రిపుల్ ఐటి ఎప్పుడూ ఎక్కడా కూడా జరుగనటువంటి స్థాయిలో ఒక్కొక్క ట్రిపుల్ ఐటిని దాదాపు రూ.1,200 కోట్లతో కడప జిల్లాలోని ఇడుపులపాయలో, ఆదిలాబాదు జిల్లాలోని బాసరలో, కృష్ణా జిల్లాలోని నూజివీడులో ఏర్పాటు చేస్తున్నాము. ఈ సంవత్సరం ఈ మూడు కాలేజీలకే రూ.3,200 కోట్ల బడ్జెట్ కేటాయించాం. ఒక్కొక్క ట్రిపుల్ ఐటి లో ప్రతి సంవత్సరం 2,000 మంది పిల్లలు అంటే మూడు ట్రిపుల్ ఐటిలలో ఆరు వేల మంది పిల్లలు జాయిన్ అవుతారు. అడ్మిషన్స్ పదవ తరగతికే ఉంటాయి. ఈ అడ్మిషన్స్ కేవలం రూరల్ ప్రాంతాలకు సంబంధించిన పిల్లలకే ఉంటాయి. అర్బన్ ప్రాంతాలకు చెందిన పిల్లలకు అడ్మిషన్స్ ఉండవు. రూరల్ ప్రాంతాలకు చెందిన పిల్లలలో ఉన్న అసమానతను తొలగించుటకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం .

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను ప్రత్యేకంగా వరంగల్, కర్నూలు, గుంటూరులలో ఏర్పాటు చేస్తున్నాం. మేము అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నాం. ఈ సంవత్సరం హైదరాబాదులోని ఎర్రగడ్డలో మరొక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయబోతున్నాం. తిరుపతిలో మా ప్రభుత్వం , కంచిపీఠం వారు కలసి జాయింట్‌గా , స్విమ్స్ మెడికల్ కాలేజీని స్థాపించబోతున్నాం. డాక్టర్లకు సంబంధించి ఇబ్బందులు ఉంటే, దాదాపు రెండు వేల మంది డాక్టర్లను ఈ మూడు, నాలుగు సంవత్సరాలలో నియామకం చేశాము. రూరల్ మెడికల్ కాలేజీల్లో డాక్టర్లు చేరడమే కష్టంగా ఉంది కాబట్టి వాటిని ప్రత్యేకమైన ప్రతిపత్తి గల మెడికల్ కాలేజీలుగా ఏర్పాటు చేసి వాటిలో చేరేందుకు గాను డాక్టర్లకు రూ. 80,000 నుంచి 1,00,000 వరకు నెల జీతం ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం .

రాజీవ్‌గాంధీ గారి స్ఫూర్తితో ఎప్పుడైనా, ఎక్కడైనా రాష్ట్రంలో రోడ్డు ఉన్న చోట టోల్ ఫ్రీ నెంబరుకు అవసరమైనవారు ఫోన్ చేస్తే, ఫోన్ చేసిన 20 నిముషాలకే, any sort of medical or any other emergency అంబులెన్సు ప్రత్యక్షమవుతుంది. మన రాష్ట్ర ప్రభుత్వము 95 శాతం నిధులతో మంచి public private participation తో world class technology తో ఈ కార్యక్రమాన్ని చేపట్టాము.

ఒకసారి షీలాదీక్షిత్ గారు, చంద్రబాబు నాయుడు గారు ఇద్దరూ ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు ఢిల్లీలో ఒక ప్రెస్ కాన్ఫరెన్సుకు వెళ్లినప్పుడు ప్రెస్ వారు చంద్రబాబు నాయుడు గారిని ఐటి రంగం వల్ల మీకు ఏవిధంగా మేలు జరిగింది. అప్పుడు చంద్రబాబునాయుడు గారు ఐటి రంగం వల్ల కొన్ని వందల మంది మంచి పారిశ్రామిక వేత్తలయ్యారని సమాధానం చెప్పారు. అప్పుడు ప్రెస్ వారు వాళ్లెవరో పారిశ్రామిక వేత్తలవుతే ఏమి ప్రయోజనం? సామాన్య ప్రజలకు దీని వల్ల ఉపయోగం లేదు కదా అన్నారు. సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏరంగం అయినా ఉండాలి తప్ప, పారిశ్రామిక వేత్తలు మరింత ధనవంతులయితే అది మనకు గొప్ప కాదు.

పబ్లిక్, ప్రయివేట్ పార్టిసిపేషన్ తో ఫోన్ ద్వారా సమాజములో హ్యాబిటేషన్స్ లో అట్టడుగున ఉన్న వారికి కూడా వారి ప్రాంతములో ఉన్నటువంటి 200, 300 ఇళ్లకు సంబంధించి ఏ చిన్న ఇబ్బంది వచ్చినా వారికి వైద్య సలహా ఇచ్చే విధంగా 104 అనే ఏర్పాటు ద్వారా ఇప్పటికే రోజుకు 10 నుండి 12 వేల కాల్స్‌ను రిసీవ్ చేసుకుంటున్నాము. మరొక ఆరు నెలలలో రాష్ట్రమంతా విస్తరించగలిగితే రోజుకు కనీసం 30 నుండి 40 వేల కాల్స్ అయినా తీసుకొని, ఎవ్వరికి ఏ మెడికల్ అవసరం వచ్చినా కన్సల్టేషన్ ఇవ్వడమే గాక వారిని ఫాలో అప్ చేసే విధానాన్ని కూడా ఇంటిగ్రేట్ చేస్తున్నాం .

ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్ కూడా వారికి సంబంధించినప్రధానమైన భాధ్యత గ్రామాలను సందర్శించడం. ఒక్కొక్క ప్రైమరీ హెల్త్ సెంటరులోని డాక్టర్లు కొన్ని గ్రామాలను విజిట్ చేయవలసిన భాధ్యత ఉంటుంది . డాక్టర్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్నా హెల్త్ సెంటర్‌కు సంబంధించి పారామెడికల్ స్టాఫ్ వారి ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు సంబంధించిన వివిధ గ్రామాలకు నెలకు కనీసం ఒకసారి అయినా ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్స్ , గ్రామాల్లో పరిశుభ్రము గురించి చర్యలు తీసుకోవలసిన భాధ్యత వీరిపై ఉంది. కాని ఈ కార్యక్రమము సక్రమంగా జరగడం లేదు. అందువల్ల 104 ద్వారా కొన్ని మొబైల్ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం . ప్రతి మూడున్నర కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి ఈ హాస్పిటల్ ఏర్పాటు చేస్తాం . గ్రామాలలో 50 నుంచి 60 సంవత్సరములు పైబడిన వారు షుగర్ మరియు బ్లెడ్ ప్రెజర్‌లతో బాధ పడుతూ ఉంటారు. చాలా మందికి కనీసం వారు ఆ జబ్బుతో భాధ పడుతున్నాము నే విషయం కూడా తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. జబ్బుతో బాధ పడేవారికి చెక్ అప్ చేయడమే గాక వారికి నెలకు సరిపడా మందులను కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం .

**మ.2.20**

మందులకు సంబంధించిన బడ్జెట్‌ను బాగా పెంచాము అధ్యక్షా. ఎవరికి ఎంత అవసరమో గ్రామాలకు సంబంధించి ఊర్లో ఎవరికైనా బి.పి. గాని, షుగర్ గాని ఉందేమో చూసి, వాళ్లకు కావలసిన నెలకు సరిపడ మందుల్ని ఇచ్చే ఏర్పాటు కూడా చేస్తున్నాము. అట్లాగే ఏయిడ్స్‌కు సంబంధించిన అవేర్‌నెస్ ప్రోగ్రామ్, గ్రామాల పరిశుభ్రత. ఇవన్నీ ఇందులో పెట్టి ఈ మొబైల్ హాస్పిటల్స్ గ్రామాలకు పోయినపుడు, ఆ గ్రామాలకు సంబంధించిన పేషెంట్లను 104 సెంటర్ పాయింట్‌లో కావలసినంత డాక్టర్ల ఫెసిలిటీ ఉంచి, ఈ హాస్పిటల్స్‌ను ఈ టెలీ మెడిసిన్ ద్వారా కనెక్టు చేసి, అక్కడ డాక్టర్లు సెంటర్ పాయింట్‌లో ఉన్నా కూడా, ఇక్కడ ప్యారా మెడికల్ స్టాఫ్ ఉన్నా కూడా, వారికి కావలసిన అడ్వయిజ్‌ను ఇబ్బంది లేకుండా కూడా ఇప్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయి ఈ మొబైల్ క్లినిక్స్ ద్వారా.

వీటితో పాటుగా అధ్యక్షా, చాలా ముఖ్యంగా భారతదేశంలో ఏ ఒక్క చోట కూడా జరగడం లేదు బీమా పథకం. రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకంలో రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యే గుండె ఆపరేషన్లు కాని, మూత్ర పిండాలకు సంబంధించిన వ్యాధులు కాని, మెదడుకు సంబంధించిన ఆపరేషన్లు కానివ్వండి, లేకపోతే ఈ మధ్య రోడ్డు యాక్సిడెంట్లు కూడా ఇన్‌క్లూడ్ చేశాము. రోడ్డు యాక్సిడెంట్లో పెద్ద పెద్ద గాయాలకు అవసరమయ్యే *చికిత్సలకు 50 వేలో, లక్ష రూపాయలో ఖర్చు అయితే, ఏదైనా* **burns injuries** *లో , లేకపోతే క్యాన్సర్‌కు సంబంధి*ంచిన క్రీమో థెరపీకి సంబంధించిన రేడియేషన్ లేకపోతే సర్జరీ వంటి అవసరాలకు కాని, దానితోపాటు పుట్టుకతోనే మూగ, చెవుడుతో పుట్టిన పిల్లలకు వారికి సంబంధించిన ఆరున్నర లక్షల రూపాయల ఖర్చుతో ఒక సెంటరును ఏర్పాటు చేసి, వారికి సంబంధించిన శాశ్వతమైన ప్రయోజనాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాము. ఇటువంటి ఆలోచనలు ఎందుకు వచ్చాయో, ఒక్క నిమిషంలో చెపుతాను,దయచేసి వినండి. ప్రతి రోజు ఉదయం వంద, రెండు వందల మంది పేషేంట్లు వారి వారి అవసరాలకు సంబంధించి, ఎమ్.ఎల్.ఏ.లు ఇచ్చిన సిఎమ్ఆర్ఎఫ్‌కి రికమండేషన్లే కాదు, నేరుగా పేషెంట్లు నా దగ్గరకు వచ్చినా కూడా 50 మందికో, వంద మందికో, రెండొందల మందికో మేలు చేసే ఏర్పాటు నేను చేస్తున్నాను. సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఈ నెలలో ఒక పది కోట్ల రూ.లు శాంక్షన్ చేస్తామనుకోండి, ఆ శాంక్షన్ చేసిన పది కోట్ల రూ.ల్లో కనీసం మూడవ భాగం, 30 నుండి 35 శాతం వారు దాన్ని వాడుకోలేకుండా ఉన్నారు. మేము 30 శాతమో, 40 శాతమో శాంక్షన్ చేస్తే, మిగిలిన 60 శాతం, 70 శాతం వారు ప్రొవైడ్ చేసుకోలేకుండా ఉన్నారు. చూసుకోలేకుండా ఉన్నారు. ..

( సి.ఎం.గారి ఉపన్యాసం ఆపించవలసిందిగా పదే పదే తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు గౌ.సభాపతిని కోరసాగారు. అదే విధంగా శ్రీ చాడా వెంకట రెడ్డి నుండి కూడా అభ్యంతరం)

నిజంగా వెంకటరెడ్డిగారూ, మేము చేసిన **initiatives** అన్నింటి గురించి ఇంకా చాలా చెప్పవలసింది ఉంది. కాని టైమ్ సరిపోవడం లేదు. కాబట్టి తగ్గిస్తున్నాను. ఇప్పుడు చెపుతున్నది కేవలం 25,30 శాతం మాత్రమే. మిగిలింది బడ్జెట్ డిస్‌కషన్‌లో వస్తుంది. కాబట్టి చెప్పడం లేదు.

ఆ విధంగా 35 శాతం ప్రజలు మేము ఇస్తున్న డబ్బుని వాడుకోలేకుండా ఉన్నారు అంటే కారణం మిగిలిన డబ్బును చూసుకోలేకుండా ఉన్నారు. దీనికి కూడా **saturation concept** తీసుకుని రావాలి, ఏ విధంగా అయితే ఇళ్ల కార్యక్రమాన్ని **saturation** చేశామో, ఏ విధంగా అయితే పెన్షన్లను **saturation** చేశామో, ఏ విధంగా తెల్లరంగు కార్డుల జారీని **saturation** చేశామో, అదే విధంగా ఇటువంటి అవసరాలకు సంబంధించిన ఇబ్బందులన్నింటిని కూడా **saturation** చేయాలనే ఉద్దేశ్యంతో. ఎందుకంటే మా కళ్లతో చూశాము అధ్యక్షా. చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే, ఇంకొకరు ఎవరైనా ఆత్మహత్య చేసుకున్నారంటే, వాళ్ల ఇంట్లో వాళ్ల కళ్ల ముందు పిల్లలకో, పెద్దలకో గుండె జబ్బు వచ్చో, మరొకటి వచ్చో ఆయాసపడుతుంటే, డాక్టర్ల దగ్గరకు పోతే, మీరు ఆపరేషన్ చేయించుకోవాలి, దానికి లక్షో, లక్షన్నరో ఖర్చు అవుతుందంటే, అప్పు పుట్టిన వాళ్లు అప్పు తీసుకుని ఆపరేషన్లు చేయించుకుని వచ్చి జబ్బు అయితే నయమైనా, అప్పు తీర్చుకోలేక, తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకునిపోయే కుటుంబాలు కొన్ని, మరి కొంత మంది అయితే ఆ అప్పు పుట్టక, మనకు అప్పు పుట్టదలే, అప్పు ఇచ్చేవాడు మనకు లేడు అని తల్లిదండ్రుల కళ్ల ముందే వాళ్ల పిల్లలు చచ్చిపోతుంటే, చూస్తూ ఏమి చేయలేని తల్లిదండ్రులను చూసి ఇటువంటి వాళ్లకు తప్పనిసరిగా ఎంత డబ్బు ఖర్చు అయినా కూడా ఈ కార్యక్రమం చేయాలనే ఉద్దేశ్యంతో

జరుగుతున్న సంవత్సరంలో ఏప్రిల్ నెలలో మొదలుపెట్టాము మూడు జిల్లాల్లో. మరో అయిదు జిల్లాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించబోతున్నాము. రాబోయే అక్టోబరు నాటికల్లా మొత్తం రాష్ట్రమంతా విస్తరింప చేసే ఏర్పాటు చేస్తాం....

(అధికార పక్షం నుండి హర్షాతిరేకం )

వచ్చే సంవత్సరం దీనికి రూ. 450 కోట్లు బడ్జెట్‌లో పెడుతున్నాము. మేము ఈ విధంగా బీదవాళ్లకు ఏదో సహాయం చేద్దామనే ప్రయత్నం చేస్తుంటే, మా మీద విమర్శలేమిటి? మీరు కార్పొరేట్ హాస్పిటళ్లకు మేలు చేసే ఏర్పాట్లు చేస్తున్నారని అంటున్నారు. తప్పు అధ్యక్షా. కార్పొరేట్ హాస్పిటళ్లు కూడా ఈ విషయంలో కొంత వెసులుబాటు చూపించాయి. నిమ్స్ రేట్లనే దాదాపుగా ప్రామాణికంగా తీసుకుని, వాళ్లతో కూడా మాట్లాడి రీజనబుల్‌గా రేట్లు ఫిక్స్ చేశాము. వాళ్లు కూడా అన్నారు --మాకూ కొంత సామాజిక బాధ్యత ఉందని ఈ రాష్ట్రానికి సంబంధించిన కార్పొరేట్ హాస్పిటళ్లు పెద్ద ఎత్తున ముందుకు వచ్చాయి....

శ్రీ పి. కేశవ్ : ఉరవకొండలో 20 రోజులపాటు హంగర్ స్ట్రైక్ చేసినా ఒక్క డాక్టరుని కూడా వేయలేదు...

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : చెప్పానయ్యా ఇంతకు ముందు! నువ్వు వినకపోతే నేనేమి చేస్తాను. రెండు వేల మందిని అపాయింట్ చేశాము. మీరు కాలేజ్ పెట్టి పోతే, అపాయింట్ చేసింది మేమయ్యా !

(శ్రీ పి. కేశవ్ నుండి అంతరాయం)

ఆసుపత్రుల్లో డాక్టర్లనే కాదు, స్టాఫ్ నర్సులను, టెక్నీషియన్లను, పారా మెడికల్ స్టాఫ్‌ను అందర్నీ ఏర్పాటు చేశాము. వేల మందిని అపాయింట్ చేశాము. కేశవ్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటుకు సంబంధించిన డిమాండ్స్ వస్తాయి. అప్పుడు మంత్రిగారు అన్నీ చెపుతారు. కూర్చో.

అధ్యక్షా, ఇవన్నీ చేస్తూనే, ఎక్కడ వీలుంటే అక్కడ ప్రతి రోజూ బీద వర్గాల వారికి ఎటువంటి ప్రయోజనం కల్గించడానికి అవకాశం ఉన్నా, చేయాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా ప్రయత్నం చేస్తున్నాము. ఇంకా చాలా ఉన్నాయి చెప్పడానికి.

పెన్షన్లకు సంబంధించి మీరు పెట్టిన ఖర్చు, మేము పెట్టిన ఖర్చు చెప్పాలా? 2003-04 సం.లో రూ. 18 లక్షల 97 వేలు అయితే, ఇప్పుడు మేము ఇస్తున్నది రూ. 47 లక్షల 89 వేలు, అప్పుడు మీరు పెట్టిన ఖర్చు రూ.75 చొప్పున, రూ. 50 చొప్పున 138 కోట్ల రూ.లు అయితే, మేము ఇప్పుడు ఈ సంవత్సరం పెడుతున్న ఖర్చు, వచ్చే సంవత్సరం కాదు, రూ.809 కోట్లు, వచ్చే సంవత్సరం రూ. 1300 కోట్ల బడ్జెట్....

(అధికార పక్ష సభ్యుల నుండి చప్పట్లు)

ఈ విధంగా చెప్పాలంటే, జానారెడ్డిగారు చెప్పినట్లు సాయంత్రం కూడా సరిపోదు. ఇంకా హౌజింగ్, వెల్ఫేర్‌కు సంబంధించి చెప్పాలి. భూ పంపిణీ గురించి చెప్పలేదు. ఆరోగ్య బీమా గురించి చెప్పలేదు...

(ఉపన్యాసాన్ని ముగించవలసిందిగా తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

రేపటికి వాయిదా వేద్దామా? రేపు మాట్లాడుకోవచ్చు మళ్లీ .....ఓ.కే...

( ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు కొంత మంది తమ తమ చెవుల్లో పూలు పెట్టుకుని ప్రదర్శించసాగారు)

నిజంగా మీ క్యారక్టర్ అదే. సిగ్గుపడాలి. అయ్యో, మేము అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేకపోయాం, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, అడిగింది, అడగంది అన్నీ చేస్తున్నారే అని చెప్పి మీరు బాధ పడుతున్నారు. నేనేమి చేయాలయ్యా మీ బాధకు?

అధ్యక్షా, ఇవన్నీ చేస్తూన్నా, ఎక్కడ నుండి ఏ ఇబ్బంది వచ్చినా దాన్ని అధిగమించడానికి, రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకుంటున్నాము. ఈ రాష్ట్రంలో కోటి, 82 లక్షల కుటుంబాలకు తెల్లరంగు రేషన్‌కార్డులున్నాయి.
మ . 2 . 30

1 లక్ష 82 వేల తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి . రాష్ట్ర జనాభా 8 కోట్ల 22 లక్షలయితే, ఆరున్నర కోట్ల మందికి తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి . తెల్ల రేషన్ కార్డులున్నవారంతా ఏదోరకంగా పేదవారు, ఇబ్బంది పడుతున్నవారు, వారికి అన్ని రకాలుగా మేలు చేయాలనే ఉద్దేశ్యంతో, నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరిగాయి . వారికి ఎంతో కొంత వెసులుబాటు జరగాలి, అలాగే పెరుగుతున్న సంపద సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేర్చాలనే ఉద్దేశ్యంతో ఇన్‌క్లూజివ్ గ్రోత్ ఏ విధంగా చేయాలని ఆలోచించి, పెరిగిన దానికి కాంపెన్సేట్ చేయడానికి ఈ 1 కోటి 82 లక్షల కుటుంబాలకు సంబంధించి , రేషన్ కార్డులపైన బియ్యం ఈ రోజు కిలో రు . 5 . 25 పైసలకు ఇస్తున్నాము . పాత విషయాల జోలికి పోను . ఎప్పుడు రెండురూపాయలకు కిలో బియ్యం వచ్చింది ? రు.. 3 . 50 ఎప్పుడయింది ? తరువాత రు . 5 . 25 ఎప్పుడయింది ? ఎవరు అధికారంలో ఉన్నపుడు చేశాము, మళ్లీ ఇపుడు మేము అధికారంలోకి వస్తే రు . 2 లకు కిలో బియ్యం ఇస్తామని మేము చెప్పిన తరువాత మేము ఇస్తామని చెప్పి ఎవరు చేస్తున్నారు అనేదానికి పోవడంలేదు . ఏదోరకంగా పేదవాళ్లకు మరింత ఎక్కువగా ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో ఈ 1 కోటి 82 లక్షల కుటుంబాలకు సంబంధించి ప్రతి నెల 16 కిలోల నుండి 20 కిలోల వరకు బియ్యం వచ్చే ఉగాది, ఏప్రిల్ 7 వ తేదీ నుండి కిలో బియ్యం రు . 2 లకే ఇస్తున్నాము . కేవలం ఏ ఒక్క విషయంలోను వెనక్కు పోయే సమస్య లేదు . మేము చేసిన ప్రతి మంచిపని కానీ హౌసింగ్, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, భూముల డిస్ట్రిబ్యూషన్, తెల్ల రేషన్‌కార్డులు , ఇందిరాక్రాంతిపథం, రు 2 లకు కిలో బియ్యం , ఇందిరప్రభ, ఏమి చేసినా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు మేలు చేయడం కాదా ? వాళ్ల బడ్జెట్ 3 పర్సంట్, 2 పర్సంట్ అంటే ఇంతకంటే అన్యాయం ఉందా ? ఎవరన్నా తెలియనివారు హౌస్‌కు కొత్తగా వచ్చి, అనుభవం లేనివారు మాట్లాడితే జవాబు చెబుతాము . విషయాలు తెలిసిన వారు మాట్లాడితే, కేవలం ప్రజలను మోసం చేయడానికి మాట్లాడుతున్నారు అని చెప్పవలసి వస్తుంది . ఇన్నిరకాల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాము . రైతుకూలీలకు సంబంధించి ఎన్‌ఆర్‌ఇజిపి ఎంత చక్కగా ఇంప్లిమెంట్ అవుతుందో చెప్పాల్సిన అవసరం లేదు . రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం దేశంలో మరి ఏ రాష్ట్రంలోనూ

ఇంత చక్కగా జరగడంలేదని అందరూ పొగుడుతున్నారు . ఈ రోజు జరుగుతున్న ఎన్ఆర్ఇజిపి పథకానికి , 4 , 5 సంవత్సరాల క్రిందట పనికి ఆహారం పథకానికి తేడా చెప్పాల్సిన పనిలేదు . దీనికి సంబంధించి టిడిపికి సంబంధించిన ఏ ఒక్కరయినా అడగవచ్చని మనవిచేస్తున్నాను . ఆ రోజు కేంద్రప్రభుత్వం, సుప్రీంకోర్టు డైరెక్షన్ మేరకు ఇచ్చిన బియ్యం ఎక్కడకు పోయింది ? కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి చేశారు . బియ్యం బాంబేకు వెళితే అక్కడనుండి డ్రాఫ్టులు వస్తే దానిని అసెంబ్లీలో చూపించామా లేదా ? అథవా ఎక్కడయినా వరిధాన్యం బియ్యం కావడం చూశాముగాని బియ్యం వరిధాన్యం అయినరోజు చూచామా లేదా ? అంత అన్యాయంగా ఆ రోజు పనికి ఆహారం పథకం అమలుఅయింది . కొంతమంది పేర్లు బియ్యం పేర్లతో వచ్చాయా లేదా ? ఆ రోజు ఒక పార్టీకి సంబంధించిన నేతలయొక్క , నాయకులు వినాయకులుగా ఇంతకుముందు సైకిల్స్ కూడా లేనివారు మోటారు సైకిలు, మారుతీ కార్లలో పోయినమాట వాస్తవం కాదా ? ఇందులో ఏ ఒక్కటయినా తప్పయితే ఎటువంటి శిక్షకయినా సిద్ధపడతానని తెలియజేస్తున్నాను . పారదర్శకమైన ప్రభుత్వం అంటే ఏమిటి ? ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వం . అంటే మంచి ప్రభుత్వం, గుడ్ గవర్నెన్స్ . ప్రజలకు ప్రాపర్ డెలివరీ ఇచ్చది గుడ్ గవర్నెన్స్ . ప్రభుత్వం ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమమయినా ప్రజల దగ్గరకు సక్రమంగా తీసుకుని వెళ్లగలిగేది గుడ్ గవర్నెన్స్ . ఐరిష్ కార్డుల విషయంలో ఇంతకుముందు కంటే చాలా బాగా రేషన్ కార్డులు ఉన్నాయి . ఇంతకుముందు ప్రతి డీలరు దగ్గర 40, 100 రేషన్ కార్డులు ఉండేవి కాదా ? ఈ రోజు సామాన్య ప్రజలకు, పెరుగుతున్న సంపద అంటారు, రేషన్కార్డులు ఎట్లా పెరుగుతున్నాయి అంటారు . మేము ఇస్తున్న రేషన్కార్డులు కేవలం బిలో పావర్టీలైన్ వారికే కాదు . వాళ్లు 14 శాతం రాష్ట్రంలో వునారు . వాళ్లతోపాటు లో ఇన్కం గ్రూపువాళ్లకు కలిపి 82 శాతం రేషన్కార్డులు ఇస్తున్నామంటే , దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారితోపాటు, అల్పాదాయ వర్గాలకు కూడా రేషన్కార్డులు ఉన్నాయి . వారికి మేలుచేసే కార్యక్రమం చేస్తున్నాము . ఎక్కువమందికి మేలు చేసే ఏర్పాటుచేస్తున్నా ము . సామాన్యప్రజలందరికీ కూడా సంపద సక్రమంగా అందుబాటులోకి తీసుకుని వెళ్లే ప్రయత్నం చేస్తున్నాము . 14 శాతం మాత్రమే ఇవ్వండి, మిగిలిన వారికి తీసివేయండి అంటారా ? అనండి . తీసివేద్దామని అంటే చెప్పండి . ప్రాపర్ గవర్నెన్స్, గుడ్ గవర్నెన్స్ అంటే ఇదే . చిన్న ఆఫీసర్ దగ్గరకు ఉన్నట్లుండి అక్కడకు వెళ్లి గుడ్లురిమి, పండ్లు పట పట కొరికి ఎన్జివోలను వాళ్లను, వీళ్లను సస్పెండ్చేసి నేను చాలా గొప్పగా పరిపాలిస్తున్నాను అనే పద్ధతులు మాకు తెలుసు . ఇది డెమొక్రటిక్ గవర్నమెంట్, ఎవరు ఏ పని చేయాలో , ప్రభుత్వ పాలసీలు ఏమిచేయాలో ప్రభుత్వాధికారులు, మంత్రులు, ముఖ్యమంత్రులు పాలసీలు ఇంప్లిమెంట్ అయేవిధంగా చేయాలి . ముఖ్యమంత్రి పనినుండి గుమస్తా వరకు, ప్యూన్ వరకు అన్నిపనులు నేనే చేయాలనే భావన నాకు ఉండదు . ఎవరు ఏ పని చేయాలో ఆ పనిచేస్తున్నారు . నేను ఒక్కడినే హీరో, నా క్యాంపయినంతా జీరో అనే పద్ధతిలో నేను ఎప్పుడూ వ్యవహరించను . ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు వారి పని వారు చేయాలి . తప్పునిసరై, తప్పుచేస్తే చర్యలు తీసుకోవాలి తప్ప గుడ్ గవర్నెన్స్ అంటే ప్రజలలో తప్పుడుభావన కలిగించాలనే ఆలోచన మేము ఎప్పుడూ చేయము . గవర్నమెంట్లో ప్రతి ఒక్కరూ ఆఫీసర్స్ గానీ, ఎన్జివోలు వారు గవర్నమెంట్లో భాగం అనుకుంటున్నాను . ఎన్జివోల విషయంలో నెల జీతాలకు పనిచేసేవారు ప్రతి ఒక్కరికీ కూడా వారికి కావలసిన కనీస మేళ్లు , ప్రభుత్వం తరఫున ఏమేమి చేయగలుగుతామో, ప్రభుత్వానికి ఎన్నిరకాల ఇబ్బందులున్నా వాటిని అధిగమించి వారికి సంబంధించి ప్రతి అవసరాన్ని తీర్చాలనే ప్రధానమైన లక్ష్యంతో మేము పనిచేస్తున్నాము .

మ. 2.40

ఆ విధంగానే ప్రయత్నం చేస్తున్నాము కాబట్టే ప్రభుత్వానికి సంబంధించిన అధికారులందరూ బాగా కోపరేట్ చేయగలిగారు కాబట్టే, మాతో సహకరించారు కాబట్టే ఈవాళ ఈ రాష్ట్రం ఇంత పెద్దఎత్తున అభివృద్ధి చెందుతోంది. ఇంతకు ముందు వున్న ముఖ్యమంత్రి గారికి పెద్ద పెద్ద అవార్డులు వచ్చాయి. గ్రీన్ క్యాబినెట్‌లో మెంబర్ అంటారు, వరల్డ్‌లో బెస్ట్ బిజినెస్ మ్యాన్ అని, బెస్ట్ సిఇఓ అని రకరకాలైన అవార్డులు వచ్చాయి. నేను ఆ రోజే చెప్పాను, అవార్డులు వస్తున్నాయి మీకు, రాష్ట్రానికి మాత్రం రివార్డులు రావడం లేదని. ఇప్పుడు మాత్రం నాకు ఎవరైనా అవార్డులు ఇస్తామనో, ఏ యూనివర్సిటీ అయినా డాక్టరేట్ ఇస్తామనో అంటే నేను కష్టపడి చదువుకున్న డాక్టరేట్ నాకుంది, మరొకటి నాకు అవసరం లేదని చెప్పాను. మాకు అవార్డులు అవసరం లేదు, ఈ రాష్ట్రానికీ, రాష్ట్ర ప్రజలకూ రివార్డులు వస్తే చాలు. రివార్డులు ఈ రోజు 10 శాతం పైన గ్రోత్ రేటులో వస్తున్నాయి. సమాజంలో అట్టడుగున వున్న వారికి సంతృప్తికరంగా మేలు జరుగుతున్నాయి. This is what we wanted and this is what we achieved.

అధ్యక్షా, మా కన్నా లక్ష్మీనారాయణ గారు ఆమ్ ఆద్మీ బీమా కార్యక్రమం గురించి చెప్పమంటున్నారు. నేను స్కిప్ చేస్తానంటే ఒప్పుకోవడం లేదు. అసలు ఇది ఆమ్ ఆద్మీ బీమా యోజన అనే సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్. దానికి ముందు ఇందిర అని చేర్చి ' ఇందిరా ఆమ్ ఆద్మీ బీమా యోజన ' అని పెట్టాము. ఇది హిందీ పేరు, దీనికి మేము తెలుగు ట్రాన్స్‌లేషన్ చేయాలి. చిన్న, సన్నకారు రైతులకు ఇది వర్తించదు. మన రాష్ట్రంలో వున్న సుమారు 38 లక్షల మంది రైతు కూలీలకు ఈ కార్యక్రమం వర్తిస్తుంది. ఈ 38 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వం రు.38 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రు.38 కోట్లు ఇచ్చి, ఒక్కొక్కరికి రు.200 బీమా ప్రీమియం కట్టి, ఎవరైనా ప్రమాదంలో చనిపోతే వారికి రు.75000, సాధారణంగా చనిపోతే రు.30000, ఇవ్వడం జరుగుతుంది. వారి పిల్లలకు, 9 నుంచి ఇంటర్మీడియట్ వరకూ చదివే వారికి సంవత్సరానికి రు.1200 అదనంగా ఇవ్వడం జరుగుతుంది. ఇది మంచి కార్యక్రమం అవుతుంది. పిల్లలను చదివించుకోవడానికి మంచి అవకాశం కల్పించే ఒక గొప్ప కార్యక్రమం.

చాలా చోట్ల డెస్టిట్యూడ్స్ కాని, లేక అనాధలైన పిల్లలు కాని, లేక పెద్దవారైపోయి, వారిని చూసుకునే దిక్కు లేక రోడ్ల మీద అడుక్కునే పరిస్థితో లేకపోతే ఎక్కడో ఒక చోట తల దాచుకునే పరిస్థితో వుంటుంది. అటువంటి వారి సంక్షేమానికి సరియైన చర్యలను కూడా తీసుకోవడం జరుగుతోంది. అట్లాగే ఎయిడ్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయి. 2003-04లో దేశంలో హయ్యస్ట్ ఇన్‌సిడెన్స్ వుంది. ప్రీ నాటల్ ఇన్‌సిడెన్స్ 2 శాతం వుండేది. ఈవాళ అది 1.13 శాతానికి తగ్గింది. అదీ ఈ 3 సంవత్సరాలలో సాధించిన ప్రగతి. అధ్యక్షా, మీకు కూడా తెలుసు, మీరూ నేను కూడా ఎయిడ్స్‌కు సంబంధించిన పరీక్ష చేయించుకున్నాము. ఆ విధంగా అవేర్‌నెస్‌ను పెంచే విధంగా మార్గం చూపించడం వల్ల ఈ రోజు అవేర్‌నెస్ పెరిగింది, రిజల్ట్స్ కూడా బాగా త్వరగా వస్తున్నాయి.

ఆర్ఫన్స్ గురించి మనవి చేస్తున్నాను. ఆర్ఫన్స్ అనాధలుగా వుండిపోతున్నారు. ఎయిడ్స్ యొక్క తీవ్రతను బట్టి వీరు మరింత ఎక్కువ అవుతున్నారు. అటువంటి వారికి వృద్ధ, అనాధ ఆశ్రమాలను ఈ రాష్ట్రంలోప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఒకటైనా ఏర్పాటు చేయాలని రు.22.50 కోట్లను ఈ బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసాము. ఒక్కొక్క ఆర్ఫనేజ్‌కు రు.10 లక్షలు ఇచ్చి మొదలు పెట్టించే ఏర్పాటు చేస్తున్నాము. ఎన్ని

చోట్ల వీలుంటే అన్ని చోట్ల బిల్డింగులు కట్టిస్తున్నాము. ' నేను అనాథగా మిగిలిపోతున్నాను, నన్ను పట్టించుకునే నాథుడు లేడు ' అని ముసలివాని నుంచి చిన్న పిల్లలు వరకూ ఎక్కడా అటువంటి భావన రాకూడదు.

మేము ఏ విషయంలో తప్పు చేశాము ? తెలుగు క్లాసిక్ లాంగ్వేజ్‌కు సంబంధించి నిన్న రాత్రి అంబికాసోని గారితో మాట్లాడడం జరిగింది. ఈవాళ తెలుగు క్లాసిక్ లాంగ్వేజ్‌గా చేయలేదని ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించిన వారు విమర్శిస్తారు. వారు 9 సంవత్సరాల పాటు అధికారంలో వున్నపుడు ఎందుకు చేయలేదంటే దానికి జవాబు లేదు.

ఇబిసి స్కాలర్‌షిప్‌లు ఇంతకు ముందు ఎప్పుడూ లేవు. 25 కోట్ల రూపాయలను ఇబిసి స్కాలర్‌షిప్‌ల కొరకు కేటాయించడం జరుగుతోంది. సోకాల్డ్ అగ్రవర్ణాలకు సంబంధించిన వారు, మరీ ముఖ్యంగా బ్రాహ్మణులు, మిగిలిన అగ్రవర్ణాలకు సంబంధించిన వారు వున్నారు. వారు పేరుకు అగ్ర వర్ణాలకు సంబంధించిన వారు కాని, వారి పిల్లలు చాలా చోట్ల చదువుకునేందుకు ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశ్యంతో వారికి ఇబిసి స్కాలర్‌షిప్‌లను ఇచ్చేందుకు బడ్జెట్‌లో పెద్దఎత్తున కేటాయింపులను చేసిన ఘనత మాకే దక్కింది. 20 శాతం గురుకులాలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకమైన కృషి చేయడం జరిగింది. ' బిట్స్ 'ను తీసుకొచ్చాము, ఐఐటి ని తీసుకొచ్చాము, ఈ రాష్ట్రానికి మీరు చెయ్యని మంచి పనులన్నిటినీ మేము చేయగలుగుతున్నాము. అందుకే మీకు అంత బాధ .

నేను ఒకటే అడుగుతున్నాను. సంక్షేమానికి సంబంధించి, అభివృద్ధికి సంబంధించి, శాంతిభద్రతలకు సంబంధించి, అన్నిటిలో మేము ముందున్నాము. అభివృద్ధి, సంక్షేమం విషయాలలో మన రాష్ట్రం కంటే ఏ ఒక్క ఇతర రాష్ట్రమైనా ముందు వుందని మీరు కనుక చెప్పగలిగితే, ఈ రాష్ట్ర అసెంబ్లీ నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఆయా రాష్ట్రాలకు పంపిద్దాం. అధికారుల బృందాన్ని, పత్రికా ప్రతినిధులతో, ప్రజా ప్రతినిధులతో మొత్తం సుమారు 100 మందితో కలిపి మీరు చెప్పిన ఆ రాష్ట్రానికి పంపించి ఇంత కంటే ఎక్కువగా అక్కడ మేలు జరుగుతోంది, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి, శాంతిభద్రతలు బాగున్నాయని అంటే వారి విధానాలను, పద్ధతులను ఫాలో కావడానికి ఇబ్బందేమీ లేదు. మీరు చెప్పిన వెంటనే ప్రతినిది బృందాన్ని అక్కడకు పంపిద్దాము. ఒక బస్సో, రెండు బస్సులో తీసుకెళదాం, లేకపోతే 1, 2 చార్టర్డ్ ఫ్లయిట్స్ పెడదాం.

ఎంప్లాయ్‌మెంట్ విషయంలో ఎప్పుడైనా వందల కోట్ల రూపాలు ఖర్చు పెట్టి ప్రత్యేకంగా ఎంప్లాయ్‌మెంట్ గురించి కష్టపడిన గవర్నమెంట్ వుందా ? ' రాజీవ్ ఉద్యోగశ్రీ ' అనే కార్యక్రమం క్రింద ఈ సంవత్సరం దాదాపు 5 లక్షల మందికి సర్వీసులను, చిన్న చిన్న ఎంప్లాయ్‌మెంట్‌లను, ఐ.టి. రంగంలో ఇప్పించే ప్రయత్నం చేసాము. ఇంకా చాలా చెప్పాలి, ఐ.టి. గురించి చెప్పలేదు, ఇండస్ట్రీ గురించి చెప్పలేదు.

టైమ్ చాలడం లేదు, సర్ నాకు ఓపిక కూడా లేదు. ఇంకా ఇళ్ల స్థలాల గురించి చెప్పాలి. దయచేసి తమరు అనుమతిస్తే రేపు కొనసాగిద్దాము. రేపు కంప్లీట్ అయితే వారు క్లారిఫికేషన్లు అడగవచ్చు. రేపు పూర్తి చేసుకుని బడ్జెట్‌పై చర్చ మొదలు పెడదాము.

(Interruptions from T.D.P. members)

MR.SPEAKER: The issue here is Hon'ble Chief Minister wants some time. That may take a long time. One option is we can take it up tomorrow.

మ.2.50

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: తరువాత మీకు క్లారిఫికేషన్స్ ఉంటాయి కాబట్టి, ఒక ఆప్షన్ ఉంది. మనం రేపు తీసుకుందాము.

శ్రీ యనమల రామకృష్ణుడు: ఈ రోజే ముగించమనండి.

మిస్టర్ స్పీకర్: మనం రేపు తీసుకుందాము. ఆల్‌రెడి మూడు గంటలయింది. The mood of the House looks that they want to continue it for tomorrow. ఈ విధంగా కంటిన్యూ అయితే ఇంకా రెండు, మూడు గంటలవుతుంది. రేపు తీసుకుంటే మంచిది.

(INTERRUPTIONS)

I have a suggestion. It is already 3' o clock. So it is better that we take it up tomorrow.

The House is adjourned to meet again at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 2.52 p.m., to meet again at 8.30 a.m., tomorrow i.e., Wednesday the 20th February, 2008)